సూర్య 18వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 3 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 313

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం దశమి రా.12.36 వరకు, మూల రా.7.59 వరకు, వర్జ్యం సా.6.15 నుంచి 7.59 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.50 నుంచి 11.37 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 206 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 45 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- జీఎస్టీ మండలి సమావేశం, ఎక్స్‌పైరీపై ఇన్వెస్టర్ల ఆందోళన
- స్వల్పంగా బలపడి 88.16 వద్ద స్థిరపడిన రూపాయి

## శబరిమలలో మహిళలకు ప్రవేశం



6 లో

- వెనక్కి తగ్గిన ట్రావెన్కోర్ బోర్డు
- సుప్రీంలో కొత్త అఫిడవిట్ సమర్పించాలని బోర్డు యోచన

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో మహిళలను అనుమతించాలనే తన వైఖరి నుంచి ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) వెనక్కి తగ్గుతోంది.

## బిఆర్ఎస్ నుంచి కవిత

# సస్పెన్షన్



2 లో

- కవిత తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందని పార్టీ ప్రకటన
- కన్న బిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని తేల్చి చెప్పిన కేసీఆర్
- తెలంగాణ జాగృతి పేరుతో సొంత పార్టీ పెట్టే ఆస్కారం
- నేడో రేపో మండలి సభ్యత్వానికి రాజీనామా చేసే అవకాశం

భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్ కుమార్, టి. రవీంద్రరావు పేరిట ప్రకటన విడుదల చేసింది.

## జిన్ పింగ్ రైట్ హ్యాండ్‌తో

# మోడీ భేటీ



6 లో

- ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని జిన్ పింగ్ ఆదేశాలు
- భారత్ ప్రధానితో దాదాపు 45 నిమిషాలకుపైగా సాగిన చర్చలు

చైనా కమ్యూనిస్టు పార్టీలో కైక్వీ చాలా కఠినమైన వ్యక్తి. అసలు నవ్వడు అనే పేరుంది. అతడు అధ్యక్షుడు జిన్పింగ్‌కు కుడిభుజం అని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు.

## కాంగ్రెస్ ది

# నీచమనస్తత్వం

- చనిపోయిన నా తల్లిని రాజకీయాల్లోకి లాగారు
- ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- మహిళలపై విద్వేషం చిమ్మే నీచ రాజకీయాలకు అంతం పలకాలి
- ప్రతి తల్లినీ అవమానించేలా కాంగ్రెస్, ఆర్‌జేడీ వ్యవహారం
- బీహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్ ఆరంభించిన ప్రధాని
- స్వయం సహాయ సంఘాల మహిళలతో ప్రధాని మోడీ మాటా మంతి



6 లో

తన తల్లిపై చేసిన రాజకీయ విమర్శలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తన తల్లిని కూడా రాజకీయాల్లోకి లాగారని, తన తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రతి తల్లినీ కాంగ్రెస్, ఆర్‌జేడీ అవమానించిందని ప్రధాని మోడీ దుయ్యబట్టారు.

## డేంజర్ మార్క్ దాటిన యమునా నది

- 205.80 అడుగులకు పెరిగిన ప్రవాహం
- యమునా నది గరిష్ట స్థాయి 205.33 అడుగులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తక్షణమే పరిహారం

# విడుదల

- నష్టాలపై సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు
- తక్షణ ఉపశమనం కింద జిల్లా కలెక్టర్లకు 10 కోట్లు
- మృతుల కుటుంబాలకు, పశువులకు సైతం పరిహారం ఇవ్వాలని సూచన
- వర్షాలు, వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

వర్షాలు, వరదలపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నష్టాలపై సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమగ్ర నివేదికతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బృందం ఢిల్లీకి వెళ్లనున్నారు. మృతుల కుటుంబాలకు, పశువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం విడుదల చేయాలని ఆదేశించారు. వరదల్లో తీవ్రంగా నష్టపోయిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద 10 కోట్లు జారీ చేస్తామన్నారు.



2 లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల

# సన్నాహకాలు ప్రారంభం

- ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితా
- ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల సమాచారం
- సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల




7 లో

ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి.

## ఎమ్మెల్సీ కవితపై సస్పెన్షన్ నిర్ణయాన్ని

# స్వాగతిస్తున్నాం




7 లో

బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ , మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

## మహోన్నత ఆశయంతో ఇందిరమ్మ

# ఇళ్ల నిర్మాణం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని పిలుపు
- మానవీయకోణంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన భారీ సంక్షేమ పథకం

ప్రజా ప్రభుత్వం మహోన్నత ఆశయంతో మానవీయకోణంలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భారీ సంక్షేమ పథకం



2 లో

విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## అంతా ఇంతే!



పార్టీని విమర్శించినందుకు కాదు, కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని తిట్టినందుకట !

## జస్టిస్ ఘోష్ నివేదికతో సీబీఐ

# దర్యాప్తు వద్దు



2 లో

- తెలంగాణ సర్కారుకు హైకోర్టు ఆదేశాలు
- ఇప్పటికే సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ
- కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టులో విచారణ
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా

## రైతులకు ఉచిత విద్యుత్‌పై వైఎస్ఆర్

# చెరగని ముద్ర

- యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో రాజశేఖర రెడ్డి ఎప్పుడూ ముందుండేవారు
- ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని ఆయన ఆశయం
- వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ ప్రధానంలో సిఎం రేవంత్ రెడ్డి

వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి సంకల్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం" కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీ




3 లో

అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి , వైఎస్ షర్మిలలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు.

## మరో 5 వేల మెట్రిక్ టన్నుల

# యూరియా నేడు రాక



2 లో

- మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా
- సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పంపిణీ
- ఐదు రోజుల్లోనే పంట నష్టం సర్వే పూర్తి చేయాలని మంత్రి తుమ్మల

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## తెలంగాణలో

# భారీ వర్షాలు



2 లో

- 10 సెం.మీ.కి పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం
- వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- ఉత్తర తెలంగాణ, హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- కవిత తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందని పార్టీ ప్రకటన
- కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని తేల్చి చెప్పిన కేసీఆర్
- తెలంగాణ జాగృతి పేరుతో సొంత పార్టీ పెట్టే ఆస్కారం
- నేడో రేపో మండలి సభ్యత్వానికి రాజీనామా చేసే అవకాశం



హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్కుమార్, టి. రవీందర్రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదు :**

ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. కన్నబిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు.

**కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్కు అలవాటు :**

పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్కు అలవాటని ఆరోపించారు.

**మండలి సభ్యత్వంపై ప్రకటన :**

బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. మండలి సభ్యత్వంపై కవిత రేపు నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

**కోటిలింగాల గుడి పరిరక్షణలో :**

కవిత ఒకప్పుడు శాతవాహనుల రాజధానిగా వెలుగొందిన కోటిలింగాలతోపాటు అక్కడి ఆలయ పరిరక్షణకు పాటుపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంతో కోటిలింగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం తలెత్తడంతో కోటి లింగాలను రక్షించేందుకు ఉద్యమాన్ని నిర్వహించారు. దీంతో గోదావరి నదికి అడ్డుగా ప్రభుత్వం ప్రొటెక్షన్వాల్ న్ను నిర్మించింది.

**స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ :**

కవిత భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్గా 2015లో తొలిసారి ఎన్నికయ్యారు. దేశంలోనే ఈ హోదా పొందిన అత్యంత పిన్న వయస్కురాలిగా, యావత్ భారత్లోనే రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. ఆ తర్వాత 2021 ఏప్రిల్ 2న రెండోసారి ప్రధాన కమిషనర్గా ఎన్నికయ్యారు.

**మహిళా ఉద్యమ దివిటీ :**

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్యమం మరుగనపడ్డ దశలో కల్వకుంట్ల కవిత మరోసారి ఊపిరిలూదారు. ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. 18 పార్టీలతో ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, దేశంలోని వర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించడం, ఆ తర్వాత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనలపరుల చేత పోస్టుకార్డులు రాయించడం, ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదలిక తెచ్చారు.

**పలు కమిటీలలో సభ్యురాలిగా...**

నిజామాబాద్ నుంచి 2014లో అప్పటి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచి, పార్లమెంటులో ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీల్లో సభ్యురాలిగా పని చేశారు.

2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు.

2020 అక్టోబరులో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో పోటీ చేసి 672 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిచారు.

**హరీశ్రావు, సంతోష్కుమార్లపై కవిత ఆరోపణలు :**

కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్రావు పాత్ర లేదా అంటూ ఆమె ప్రశ్నించారు.

అలాగే మాజీ ఎంపీ సంతోష్ కుమార్, హరీశ్రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్కు చెడ్డపేరు వచ్చిందని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్రావు, సంతోష్ తనపై ఎన్నోసార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. హరీశ్రావు, సంతోష్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉండి అంతా నడిపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్ దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? అని ఆమె ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయం అని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టంగా చెప్పారు.

**తెలంగాణ జాగృతికి అంకురార్పణ :**

తెలంగాణ కళలు, సంస్కృతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం, స్వాభిమానాన్ని చాటడమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి సంస్థను 2006లో కవిత ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమం నుంచి ప్రేరణ పొంది ఈ సంస్థను నెలకొల్పారు. దశాబ్దంపాటు తెలంగాణతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉమ్మడిరాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసేందుకు కృషి చేశారు.

**తెలంగాణ జాగృతి పేరుతో సొంత పార్టీ**

త్వరలోనే తెలంగాణ జాగృతి పేరుతో సొంత పార్టీ కూడా స్థాపించబోతున్నట్టూ వార్తలు కూడా వస్తున్నాయి. ఏదేమైనప్పటికీ దేశ పొలిటికల్ హిస్టరీలోనే తండ్రి చేతిలో పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురుగా కవిత నిలిచిపోనుంది. అయితే పార్టీ నుంచి సస్పెండ్ పై కవిత ఇప్పటి వరకు అధికారికంగా రియాక్ట్ అవ్వలేదు. మరీ ఆమె ఎలా రియాక్షన్ ఎలా ఉంటుందో..? చూడాలని చాలా మంది వెయిట్ చేస్తున్నారు..

**జైలు నుంచి వచ్చాక దూరం పెట్టినపార్టీ**

కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి ఆరు నెలల పాటు జైల్లో ఉన్నారు. అయితే ఉన్నట్టుండి ఏమైందో తెలియదు గానీ.. జైలు నుంచి విడుదల అయ్యాక పార్టీకి, ఆమెకు మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. చివరకు కన్న తండ్రిని కూడా కలవలేని పరిస్థితి ఏర్పడింది. జైలు నుంచి విడుదలైన తర్వాతే పార్టీలో ఆమెకు ప్రయారిటీ తగ్గింది. అప్పటి నుంచే బీఆర్ఎస్ కవితను పక్కన పెట్టుకుంటూ వచ్చింది. నాటి నుంచీ తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పలు సార్లు మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు కూడా చేసిన విషయం తెలిసిందే..

ఒక్కరోజే రాష్ట్రానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా

# మరో 5 వేల మెట్రిక్ టన్నులు నేడు రాక

- మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా
- సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పంపిణీ
- ఐదు రోజుల్లోనే పంట నష్టం సర్వే పూర్తి చేయాలి
- మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

మొన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, నేడు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# తక్షణమే పరిహారం విడుదల

- వర్షాలు, వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..
- నష్టాలపై సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు
- తక్షణ ఉపశమనం కింద జిల్లా కలెక్టర్లకు 10 కోట్లు
- మృతుల కుటుంబాలకు,పశువులకు సైతం పరిహారం ఇవ్వాలని సూచన

హైదరాబాద్ః వర్షాలు, వరదలపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నష్టాలపై సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమగ్ర నివేదికతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బృందం ఢిల్లీకి వెళ్లనున్నారు. మృతుల కుటుంబాలకు, పశువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం విడుదల చేయాలని ఆదేశించారు. వరదల్లో తీవ్రంగా నష్టపోయిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద 10 కోట్లు జారీ చేస్తామన్నారు.

**గతేడాది వరద పరిహారం, ఇతర వివరాలపై ఆరా**

గతేడాది వరద పరిహారం.. ఇతర వివరాలపై కూడా ఆరా తీసారు సీఎం రేవంత్ రెడ్డి. విపత్తుల సమయంలో కలెక్టర్లు, ఎస్పీలు తక్షణమే రంగంలోకి దిగాలన్నారు. నీటి వినియోగదారుల సంఘాల పునరుద్ధరణపై నివేదికను సమర్పించాలన్నారు. భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. దాంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ల పునర్నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**మృతుల కుటుంబాలకు,పశువులకు సైతం పరిహారం**

ఎస్డీఆర్ఎఫ్ నిధులున్నా వాటిని వ్యయం చేయడంలో అలసత్వం చూపడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. కేంద్రం నుంచి సరైన సహాయం అందకపోవడంపై కూడా ఆరా తీసారు. వ్యవసాయ, పశు సంవర్ధక, నీటిపారుదల, ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్.. వైద్యారోగ్య, విద్యుత్ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టంపై సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆదేశించారు.

**రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందన్న అధికారులు**

ఈ నివేదికలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం%ొ% ఎల్లుండి ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి అందజేయనున్నట్లు తెలిపారు. వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందన్నారు అధికారులు. చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని సీఎం ఫైర్ అయ్యారు. వాటికి కూడా మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు.

**దాదాపు 82 మండలాల్లో2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం**

ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలోని 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో



పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల భవనాల పనులు వేగవంతం చేయడంతో పాటు.. వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలన్నారు సీఎం. సహాయక పనులు వేగవంతం చేసి, పరిహారాలు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరేషన్లలో పాల్గొని 217 మందిని.. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# కవిత సస్పెన్షన్‌కు బీజేపీయే కారణం

- ఆ పార్టీకి దగ్గర కావడంవల్లనే బీఆర్ఎస్‌లో చీలికలు
- జనసేన పార్టీకి కూడా ఇదే గతి
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ



హైదరాబాద్, : భారతీయ జనతా పార్టీ ప్రాంతీయ పార్టీలకు అభయహస్తం కాదని, భస్మాసుర హస్తమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ విమర్శించారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. తెలంగాణలో టిఆర్ఎస్ ఉదాహరణగా తీసుకుంటే, బీజేపీ దగ్గర కావడం వల్లే ఆ పార్టీ లో చీలికలు వచ్చాయని నారాయణ వ్యాఖ్యానించారు. కవిత సస్పెన్షన్, పార్టీ విభజనకు బీజేపీనే కారణమని ఆరోపించారు. అన్నాడిఎంకె (తమిళనాడు), శివసేన ఎన్‌సిపి (మహారాష్ట్ర) పార్టీల విషయంలో కూడా బీజేపీ ఇదే తరహా ధోరణి ప్రదర్శించిందని గుర్తు చేశారు. బీజేపీ దగ్గరైన ప్రతీ పార్టీ చివరికి కనుమరుగైపోతుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేనకు కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుందని ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ భస్మాసుర హస్తం చంద్రబాబుతో సహా అందరికీ వర్తిస్తుందని నారాయణ హెచ్చరించారు.

# జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు వద్దు

- తెలంగాణ సర్కారుకు హైకోర్టు ఆదేశాలు
- ఇప్పటికే సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ
- కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టులో విచారణ
- మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదన్న ఏజీ
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.

కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు దాఖలు చేసిన పిటిషన్పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏజీ వివరించారు.

సీబీఐ విచారణకు ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిఫారసు : ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిఫారసు, సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ఆనకట్టలపై విచారణ సీబీఐతో జరిపించాలని లేఖలో పేర్కొంది. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు ఎన్డీఎస్ఏ గుర్తించిందని రాష్ట్ర ప్రభుత్వం లేఖలో పేర్కొంది. ప్రణాళిక డిజైన్ నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని తెలిపింది. జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిటీ కూడా లోపాలను గుర్తించిందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని తెలిపారు.

2022లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా ఇచ్చిన ఆదేశాలను సడలిస్తూ, ఇప్పటి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని వెల్లడించారు. నిర్మాణ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. కాళేశ్వర నష్టంపై సీబీఐ విచారణే సరైనదని అసెంబ్లీ అభిప్రాయ పడిందని అడ్వకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోసం ప్రభుత్వం ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ చేసింది. తెలంగాణలో సీబీఐకి ప్రవేశం నిషేధిస్తూ 2022లో గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు హోంశాఖ జీవో ఇచ్చింది. కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణకు సహకరిస్తామని జీవోలో వెల్లడించింది. ఎన్‌డీఎస్ఏ, పీసీ ఘోష్ నివేదికలను జీవోలో ప్రభుత్వం ప్రస్తావించింది. పీసీ ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని జీవోలో పేర్కొంది. ప్రాజెక్టులో కేంద్ర సంస్థల ప్రమేయం దృష్ట్యా సీబీఐకి ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# నేడు తెలంగాణలో భారీ వర్షాలు

- 10 సెం.మీ.కి పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం
- వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- ఉత్తర తెలంగాణ,- హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్ : వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. అనంతరం 24 గంటల్లో ఒడిశా మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా పయనించనుంది.

10 సెంటీ మీటర్లకు పైగా వర్షపాతం : ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతం వరకు కొనసాగుతున్న రుతుపవన ద్రోణి ప్రభావం కూడా ఉన్నట్లు తెలిపింది. నేడు, రేపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 సెంటీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది.

పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ : భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, హనుమకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, ములుగు, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. జనగామ, ఆదిలాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, మెదక్, సంగారెడ్డి, నల్గొండ, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జార చేసింది.

హైదరాబాద్లో వర్షాలు : హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, బొల్లారం ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, సనత్ నగర్, ఎర్రగడ్డ, బోరబండ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీకాలనీ, వివేకానందనగర్, మూసాపేట ప్రాంతాల్లో వాన పడుతోంది.

# మహోన్నత ఆశయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని పిలుపు
- మానవీయకోణంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన భారీ సంక్షేమ పథకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా ప్రభుత్వం మహోన్నత ఆశయంతో మానవీయకోణంలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భారీ సంక్షేమ పథకం విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి ఇప్పటికే రాష్ట్రంలో వేగంగా ఇళ్ల నిర్మాణం చేస్తుందని తెలిపారు. స్టీలు సిమెంటు పరిశ్రమలను ఈ రాష్ట్రంలో ఎంతగానో ప్రోత్సహించాం మానవీయ కోణంలో ఆలోచించి ఇందిర ఇళ్ల నిర్మాణానికి స్టీలు, సిమెంటు ధరలు తగ్గించి, భారీ బవంతుల నిర్మాణానికి ఏ విధమైన నాణ్యతతో సిమెంటు, స్టీలు సరఫరా చేస్తారో అందుకు ఏమాత్రం నాణ్యతలో రాజీ పడకుండా ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, స్టీలు అందించాలని తెలిపారు. పేద కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అమలు అవుతుంది, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములై చేయూతనివ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. పెద్ద , చిన్న అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమలు హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి భవిష్యత్తులో రాష్ట్రంలో సిమెంటు, స్టీలు ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది, రాష్ట్రంలో సిమెంటు, స్టీలు పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకు, నాణ్యతతో కూడిన సిమెంటు, స్టీలను సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంటు కంపెనీలు అందిస్తున్న ధరను సమావేశంలో మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు, 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుందని అధికారులు పరిశ్రమల యజమానులు, నిర్వాహకులకు వివరించారు. ప్రభుత్వం



మానవీయ కోణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రోత్సహం అందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని సిమెంటు, స్టీలు కంపెనీల యజమానులు, ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా స్టీలు, సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులు సమావేశమై ధరలు ఫైనల్ చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



"జీవితం దేశానికి అంకితం చేయడమే గొప్ప త్యాగం."
- టంగుటూరి ప్రకాశం పంతులు



"కల్పనలు చేస్తూ కూర్చోవడం మానండి. కలలు నెరవేర్చేందుకు పని చేయండి.
- డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం



"గగనాన్ని అందుకోవాలంటే నేల మీద బలంగా నిలవాలి."
- సతీష్ ధావన్

# రైతులకు ఉచిత విద్యుత్‌పై వైఎస్ఆర్ చెరగని ముద్ర

● యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో రాజశేఖర్ రెడ్డి ఎప్పుడూ ముందుండేవారు ● ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని ఆయన ఆశయం ● వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ ప్రధానంలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి సంకల్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని హోటల్ దస్‌పల్లాలో " వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం" కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి , వైఎస్ షర్మిల లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు హర్యాన మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి , వైఎస్ షర్మిల తదితరులు హాజరైనారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని తనతో అంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో తాను చెప్తుంటానని సీఎం రేవంత్ తెలిపారు. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి అన్నీ చేసిపెట్టడం గొప్ప విషయమన్న సీఎం కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఎవరూ అలా ట్రై చేయొద్దని, కొంచెం పక్కకు జరిగితే ఆ సీట్లో కూర్చోవడానికే ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని చమత్కరించారు.

రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తాం

ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్ నే గుర్తుకు తెచ్చుకుంటారని, భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. రూపాయికి కిలో బియ్యం స్థానంలో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతులకు రుణమాఫీని అమలు చేశామని, రుణమాఫీ కింద 26 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామని సీఎం రేవంత్ తెలిపారు. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తోందని, మన సంపద విదేశాలకు వెళ్లొద్దు అంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా తీసుకుని రైతులు సేంద్రీయ ఎరువును అనుసరించాలని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల నిర్మించి రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వాలని వైఎస్ఆర్ సంకల్పించారని, గత ప్రభుత్వం ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రంగారెడ్డి జిల్లాలను నిర్వీర్యం చేసిందని ఆక్షేపించారు.

తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ

ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని వైఎస్ఆర్ భావించారని, తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని, పదేళ్లు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తనకు మిగిలి ఉన్న ఏకైక కోరిక అని వైఎస్ఆర్ అనేవారని, యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో వైఎస్ఆర్ ఎప్పుడూ ముందుండేవారని తెలిపారు. వైఎస్ఆర్ అసంపూర్తిగా వదిలివేసిన స్ఫూర్తిని తాము కొనసాగిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.



ఉచిత కరెంటు పేటెంట్ వైయస్ఆర్‌దే.. ఆయన ఆలోచనలు, కాంగ్రెస్ భావజాలాన్ని అమలు చేస్తున్నాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావజాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వైయస్ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షల కు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించడమే కాకుండా సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తున్నామని వివరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నడివే వేసవిని లెక్క చేయకుండా తన సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలోని తాడిత, పీడితులు, రైతుల సమస్యలను తెలుసుకుని అవగాహన చేసుకున్నారు, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే మొదటి సంతకం ఉచిత విద్యుత్ పై చేశారని వివరించారు. భారతదేశంలో ఎవరైనా ఉచిత విద్యుత్తు అందజేస్తున్నారు అంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి పేటెంట్ అన్నారు. వైఎస్ పిసిసి అధ్యక్షుడిగా, సీఎల్పీ నేతగా, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారితో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 2007లో మొదటిసారి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నుంచి శాసన పరిషత్ కు తాను ఎంపిక అయ్యేందుకు దివంగత నేత వైయస్ ప్రత్యేక చొరవ తీసుకోవడం మూలంగా గెలిచి వచ్చానని వివరించారు. 2009 లో శాసనసభలో ప్రవేశించే నాటికి చట్టసభల్లో ప్రజా అవసరాల గురించి ఏ రకంగా మాట్లాడాలి, ఎట్లా భాగం పంచుకోవాలో వైయస్ నుంచి స్పష్టంగా నేర్చుకున్నాను అని తెలిపారు.



రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అనంతపురంలో సోనియా గాంధీని పిలిచి రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

రైతు ఆత్మహత్యలకు పంట పెట్టుబడి ఒకటే కారణం కాదు, పెరిగిన విద్య, వైద్యం ఖర్చులు కారణమని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తించి రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ఉచిత కరెంటు, సకాలంలో వ్యవసాయ రుణాలు అందిస్తూ రైతు కుటుంబాలపై విద్యాబారం తగ్గించేందుకు ఫీజు రియంబర్స్మెంట్, వైద్యభారం తగ్గించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు తీసుకువచ్చారని రైతు కుటుంబాలను కాపాడారని అన్నారు.

పాలన అంటే ఎలా ఉండాలి, ప్రభుత్వం అంటే ఎలా ఉండాలో చూపించిన మహానేత వైయస్, వారి భావాలు ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత వారి మిత్రులుగా అందరిపై ఉందని తెలిపారు.

మిత్రుడుగా కెవిపి రామచంద్ర రావు ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ స్మార్క్ అవార్డుల పంపిణీ కార్యక్రమం అభినందనీయం, వైయస్, కెవిపి ఒకరికి మరొకరు మంచి మిత్రులుగా దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. కెవిపి మనవళ్లు 25 లక్షల నగదు బహుమతిని వైయస్ స్మారక అవార్డుల పేరిట ఇవ్వడం అభినందనీయం, ఇంత పెద్ద మొత్తంలో నగదు బహుమతి ఇవ్వడం ఇదే ప్రథమం అని తాను భావిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం వైయస్ మిత్రులు చేయాలని కోరారు. కేవలం వైయస్ జయంతి వర్ధంతులే కాకుండా వారు చేసిన పనులకు గుర్తింపుగా వైయస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, స్మారక అవార్డు ఇవ్వాలని 76వ జయంతి సందర్భంగా నిర్ణయం తీసుకొని వైయస్ కు అత్యంత ప్రీతి పాత్రమైన వ్యవసాయ రంగంలో 76వ వర్ధంతి సందర్భంగా అవార్డులు ఇవ్వడం అభినందించదగిన విషయం అని అన్నారు. రైతులు వారి శ్రమ, వారి ఇబ్బందుల పరిష్కారానికి జీరో బడ్జెట్ తో సేంద్రియ వ్యవసాయం ద్వారా దేశానికే కాదు ప్రపంచానికే సందేశం ఇస్తున్న పాలేకర్ సేవలు అభినందనీయం అని భట్టి విక్రమార్క అన్నారు.

## సీఎం ప్రజావాణికి బ్యాటరీ వెహికల్

● వృద్ధులు, వికలాంగులకు ఉచిత రవాణా కోసం ●పూజలు చేసిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ప్రజావాణికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ బ్యాటరీ వాహనానికి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. సీఎం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై ధరఖాస్తులు అందజేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు ప్రధాన రహదారి మేన్ గేటు నుంచి పిటిషన్లు అందజేసే భవనం వరకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించేందుకు ఉద్దేశించి రూ. ఏడు లక్షల విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని వినియోగించనున్నారు.

## సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ విజేతలకు సన్మానం

● తెలంగాణ క్రీడాకారులకు 8 బంగారు, 6 వెండి, 8 కాంస్య పతకాలు ● టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ అభినందనలు




హైదరాబాద్ : బెంగుళూరులో జరిగిన 4వ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్%-%2025 పోటీల్లో విజేతలైన ఆటగాళ్లు, మాస్టర్స్‌కు గాంధీభవన్‌లో తెలంగాణ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి పాల్గొన్న క్రీడాకారులు 8 బంగారు, 6 వెండి, 8 కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టారని మహేష్ గౌడ్ తెలిపారు. ఆటగాళ్ల కృషి, మాస్టర్స్ శ్రమకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ఛాంపియన్‌షిప్ విజేతలకు తెలంగాణ కరాటే అసోసియేషన్ తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఇటీవలే కీయో జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. 2027లో జరగబోయే ఆసియన్ కరాటే ఛాంపియన్‌షిప్‌ను హైదరాబాద్‌లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

● ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరనుంది.. ● గిరిజన ప్రాంతమైన బెండలపాడులో చారిత్రక ఘట్టం.. ● రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 5న 5000 మంది వీఆర్వోలకు నియామక పత్రాలు

● హైటెక్స్‌లో అందజేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



హైదరాబాద్ : నూతనంగా నియమితులైన 5000 మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రిచే నియామక పత్రాలను అందజేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సంస్కృతి శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

● ఆసుపత్రులకు క్యూకడుతున్న పేషెంట్లు ● ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
● జ్వరం తగ్గినా తప్పని తిప్పలు - ఒళ్లు, కాళ్లనొప్పులతో ఇబ్బందులు



సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి ఓపీ విభాగం వద్ద రోగుల బారులు

మెదక్ : వాతావరణ మార్పులతో పాటు, అపరిశుభ్ర పరిస్థితులు వెరసి పల్లె, పట్టణాలు, చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలో పలువురు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. చాలా మందికి జ్వరం తగ్గిన తర్వాత కూడా ఒళ్లు నెప్పులు ఇబ్బంది పెడుతున్నాయి.

మచ్చుకు కొన్ని ఘటనలు : సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ టీచర్స్ కాలనీకి చెందిన గణేశ్ గొంతునొప్పి, జ్వరంతో బాధపడుతూ టాబ్లెట్ వేసుకున్నారు. అయినప్పటికీ ఫలితం కనిపించలేదు. అతడికి విపరీతమైన ఒళ్లు, కాళ్ల నొప్పులతో శరీరమంతా వేడెక్కింది. భరించలేని పరిస్థితిలో హాస్పిటల్కు వెళితే డాక్టర్లు రక్తపరీక్షలు చేసి వైరల్ జ్వరమని తేల్చారు. వారం రోజుల పాటు మందులు వాడగా జ్వరం తగ్గింది. ఒళ్లు నొప్పులు మాత్రం అలాగే ఉండిపోయాయి. నీరసంతో ఇబ్బంది పడుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పలువురు ఇలాంటి ఇబ్బందునే ఎదుర్కొంటున్నారు. వాతావరణ మార్పులతో పాటు ఒంట్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువున్న వారు త్వరగా వ్యాధుల బారిన పడుతున్నారు.

అధికశాతం మందిలో అవే లక్షణాలు : కొంతమందికి జలుబుతో మరికొందరికి జ్వరంతో జబ్బు ప్రారంభమవుతోంది. బాధితుల్లో సగం మందికిపైగా ఫీవర్, గొంతు, ఒళ్లు నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు. మరికొంతమందికి శరీరంపై దురద లాంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. చాలామందికి గన్యా నిర్ధారణ పరీక్షలు చేస్తే నెగెటివ్ వస్తున్నప్పటికీ అలాంటి లక్షణాలే ఉంటున్నాయి. దీంతో డాక్టర్లు లక్షణాలకు అనుగుణంగా యాంటీబయోటిక్స్లు, పారాసిటమాల్ టాబ్లెట్లను ఇస్తున్నారు. తగ్గకపోతే స్టెరాయిడ్స్ అందజేస్తున్నట్లుగా వారు చెబుతున్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యచికిత్స పొందాలని సూచిస్తున్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు తోడు పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత అధ్వానంగా మారింది. బల్దియాల్లో కొన్ని కాలనీలు మురికి కూపాలను తలపిస్తున్నాయి. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా దోమల నివారణకు సంబంధించిన చర్యలను గాలికొదిలేస్తున్నారు. పట్టణాల్లో అరకొర నిధులతో పాటు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంటోంది. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. అందువల్ల అధికారులు పారిశుధ్య నిర్వహణపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

ఆందోళన కలిగిస్తున్న డెంగీ :ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎవరికీ గన్యా వ్యాధి నిర్ధారణ కాలేదు. సంగారెడ్డిలో డెంగీ వ్యాధి విజృంభిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 124 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా సంగారెడ్డి పట్టణంలో అత్యధికశాతం మంది డెంగీతో ఇబ్బంది పడుతున్నారు.

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో విషజ్వరాల బారిన పడి ఇద్దరు విద్యార్థులు మృతిచెందిన ఘటన ఆ జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం విదితమే. సిద్దిపేట జిల్లాకు చెందిన జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు డెంగీ బారిన పడి మృతిచెందారు.

"జ్వరం వచ్చిన సమయంలో యాంటీబయాటిక్స్ మాత్రలు వాడడం వల్ల ఒళ్లు నొప్పులు తగ్గవు. వీటి వినియోగం వల్ల అనర్థాలే అధికం. బీకాంప్లెక్స్ తీసుకుంటే అలసట ఉండదు. నొప్పులు కూడా తగ్గుతాయి. ఇబ్బందులు అధికంగా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించి మందులు వాడాలి"-వైద్యులను సంప్రదించి అవసరమైన ఔషధాలే వాడాలి

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము తాండూరు :: వికారాబాద్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన
నిట్ నెం. E1/Tenders/33/2025 తేదీ: 02-09-2025
పనిపేరు: అభివృద్ధి పనులు వాటర్ సప్లయ్ మెంటేనేన్స్ (1) నెం.లు అంచనా మొత్తం రూ.20.00 లక్షలు బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం 03.09.2025, ఉ॥:11:00 గం॥లకు, బిడ్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం 11.09.2025 సా॥ 4:00 గంటలకు. తదుపరి వివరాల కోసం అధికారి పేరు చిరునామా, తాండూరు పురపాలక సంఘం, శ్రీ. బి.యాదగిరి, కమీషనర్, మొబైల్ నెం. 9849905909, శ్రీ.మణిపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, మొబైల్ నెం.9701362735 మరియు ఇ-ప్రొక్యూర్ మెంట్ అనగా http://tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- కమీషనర్, పురపాలక సంఘం, తాండూరు
DIPR.RO.No.7535-PP/CL/Advt/1/2025-26 , Dt: 02-09-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.30/SE(M)/Sec-bad Zone/GHMC/2025-26, తేదీ: 02-09-2025
క్ర.సంఖ్య: 1. మొత్తం పనుల సంఖ్య: 1. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 54.50 లక్షలు. బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం : 03-09-2025 మ॥ 1.00 గం॥లకు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 09-09-2025 మ॥ 1.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: SE, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్:9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC
DIPR.RO.No.7517-PP/CL/Advt/1/2025-26 , Dt: 02-09-2025

సంపాదకీయం
editpage@suryaa.com

# సెమీకండక్టర్ల విప్లవం దిశగా భారత్!

సెప్టెంబర్ 2న న్యూ ఢిల్లీ లో జరిగిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ వేడుకలో కేంద్ర ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, మొట్టమొదటి “మేడ్ ఇన్ ఇండియా” సెమీకండక్టర్ చిప్ను ప్రధానికి అందజేశారు. ఈ సందర్భంలో మోదీ మాట్లాడుతూ, “ప్రపంచం భారత్పై నమ్మకం ఉంచుతోంది, భారత్ను విశ్వసిస్తోంది. సెమీకండక్టర్ భవిష్యత్తును భారత్లో నిర్మించడానికి ప్రపంచం సిద్ధంగా ఉంది” అని అన్నారు. మోదీ తన ప్రసంగంలో, ఇతర దేశాలు ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న సమయంలో, భారత్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.8% జీడీపీ వృద్ధి సాధించిందని, ఇది అన్ని అంచనాలను మించిందని తెలిపారు. “భారత్ త్వరగా ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. చమురు నల్ల బంగారం అయితే, చిప్స్ డిజిటల్ వజ్రాలు” అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం సెమీకండక్టర్ గ్లోబల్ మార్కెట్ విలువ సుమారు 600 బిలియన్ డాలర్లు ఉందని, వచ్చే కొన్నిఏళ్లలో ఇది ఒక ట్రిలియన్ డాలర్లకు మించి పెరుగుతుందని, ఈ ట్రిలియన్ డాలర్ల మార్కెట్లో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని నమ్మకం వ్యక్తం చేశారు. 2021లో ప్రారంభమైన భారత సెమీకండక్టర్ ప్రోగ్రామ్ ఇప్పటి వరకు 18 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని, 10 ప్రాజెక్టులు ఆమోదం పొందాయని, మొదటి ప్లాంట్ 2023లో ఆమోదించబడిందని తెలిపారు.మోదీ, ఆధునిక టెక్నాలజీ ఉత్పత్తుల తయారీలో ఉపయోగించే కీలక ఖనిజాల ప్రాధాన్యాన్ని వివరించారు. వీటి అవసరాలను దేశీయ ఉత్పత్తి ద్వారా తీర్చేందుకు భారత్ పనిచేస్తోందని తెలిపారు. “క్రిటికల్ మినరల్ మిషన్ మా ప్రధానలక్ష్యం. దేశంలోనే ఈ అరుదైన ఖనిజాలను తవ్వి, ప్రాసెస్ చేసి, అవసరాలను తీర్చుతాము” అని చెప్పారు. సెమీకండక్టర్ మేధో సంపత్తి భారత్లోనే అభివృద్ధి చెందాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సులో, అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, “ ప్రపంచం భారత్ వైపు విశ్వాసంతో చూస్తోంది. నాలుగు సెమీకాన్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోంది. సీజీ పవర్ ఆధ్వర్యంలో తయారైన మొదటి ‘మేడ్ ఇన్ ఇండియా’ చిప్ ఇప్పుడు సిద్ధమైంది” అని తెలిపారు. రెండు ఇతర ప్లాంట్లు వచ్చే రెండు నుండి మూడు నెలల్లో తమ చిప్లను విడుదల చేయనున్నాయని చెప్పారు.

ఇస్రో సెమీకండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్ పూర్తి స్థాయిలో భారత్లో తయారైన మొదటి మైక్రోప్రాసెసర్. ఇది లాంచ్ వాహనాల కఠినమైన పర్యావరణ పరిస్థితుల్లో కూడా పనిచేయగలదు. ఈ విజయాన్ని దేశీయ ప్రతిభకు మరియు సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనంగా వైష్ణవ్ వివరించారు.అశ్విని వైష్ణవ్, టెక్ కంపెనీలను భారత్లో పెట్టుబడులు పెట్టి, ఉత్పత్తి చేయమని ఆహ్వానించారు. దేశానికి పెద్ద ప్రతిభావంతుల సమూహం, స్థిరమైన విధానాలు, మరియు మౌలిక సదుపాయాలు ఉన్నందున, భారత్ సెమీకండక్టర్ రంగానికి సరైన గమ్యం అవుతుందని అన్నారు. 2030 నాటికి 85,000 నిపుణులను శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. భారత్లో ఇప్పటికే పలు ప్రాంతాల్లో సెమీకండక్టర్ తయారీ కేంద్రాలు ఏర్పడుతున్నాయి. గుజరాత్లోని ఢోలేరా, తమిళనాడులో హొసూర్ మరియు చెన్నై, కర్ణాటకలో బెంగళూరు మరియు మైసూరు, తెలంగాణలో హైదరాబాద్ ఫాబ్ సిటీ, మహారాష్ట్రలో పుణే మరియు నాసిక్ ఈ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన కేంద్రాలు. ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు మరియు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి.

భారతదేశం ఇప్పుడు సెమీకండక్టర్ రంగంలో ఒక పెద్ద మార్పు దిశగా నడుస్తోంది. ఈ మార్పుకు ప్రధాన వేదికగా సెమీకాన్ ఇండియా 2025 సదస్సు నిలిచింది. ఈ సదస్సు కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, దేశం తన సాంకేతిక శక్తిని, పరిశ్రమ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే అవకాశం. ఇందులో అమెరికా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, మలేషియా వంటి దేశాలు ప్రత్యేకంగా పాల్గొనడం, భారత్ ఈ రంగంలో అంతర్జాతీయ సహకారానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో చూపించింది. భారత్లో ఇప్పటికే గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు సెమీకండక్టర్ పరిశ్రమకు కేంద్రాలుగా ఎదుగుతున్నాయి. గుజరాత్లో మైక్రాన్ పెద్ద చిప్ అసెంబ్లీ యూనిట్ ప్రారంభించగా, తమిళనాడులో ఫాక్స్కాన్ పెట్టుబడులు పెట్టుతోంది. అలాగే, తెలంగాణలో క్వాల్కమ్, కర్ణాటకలో ఇంటెల్, మహారాష్ట్రలో టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీలు ఈ రంగంలో పని చేస్తున్నాయి. భారత ప్రభుత్వం “ఇండియా సెమీకండక్టర్ మిషన్” (ఐఎస్ఎం) పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించింది. దీని కింద చిప్ డిజైన్ చేసే కంపెనీలకు ఆర్థిక సహాయం, శిక్షణ, పరిశోధన కోసం మద్దతు ఇస్తోంది. డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద ఇప్పటికే 20కి పైగా ప్రాజెక్టులు మద్దతు పొందాయి. దీని వల్ల దేశీయంగా కొత్త ఆవిష్కరణలు ప్రోత్సహించబడుతున్నాయి. సెమీకాన్ ఇండియా 2025లో ఒక ప్రత్యేక అంశం, దేశంలోనే తయారైన మొదటి “విక్రమ్ 32-బిట్స్ ప్రాసెసర్”ను ప్రధాని మోదీకి అందించడం. ఇది పూర్తిగా భారత శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు రూపొందించిన చిప్. ఇది మనం ఇకపై చిప్ దిగుమతులపై ఆధారపడకుండా, స్వదేశీ పరిజ్ఞానం ద్వారా ప్రపంచ మార్కెట్లో పోటీ పడగలమనే సంకేతంఈ సదస్సు ద్వారా, భారత విద్యాసంస్థలు, ఐఐటీలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ కంపెనీలు అన్నీ కలిసికట్టుగా పని చేయడానికి ఒక వేదిక లభించింది. విద్యార్థులు చిప్ డిజైన్, తయారీ, ప్యాకేజింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందుతున్నారు. ఇది భవిష్యత్లో లక్షల ఉద్యోగాలను సృష్టించబోతుంది. మొత్తానికి, సెమీకాన్ ఇండియా 2025 కేవలం ఒక ఈవెంట్ కాదు, అది భారత్ను ఒక సెమీకండక్టర్ శక్తిగా మలిచే మొదటి అడుగు. ఈ మార్పు వల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది, సాంకేతిక రంగంలో స్వావలంబన పెరుగుతుంది, ప్రపంచ మార్కెట్లో భారతదేశం గౌరవ స్థానం పొందుతుంది.

సెమీకండక్టర్ పరిశ్రమ, దేశ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాకుండా, టెక్నాలజీ స్వావలంబనకు కూడా కీలకమైనది. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, అంతరిక్ష పరిశోధన, రక్షణ రంగాలు – ఇవన్నీ సెమీకండక్టర్లపై ఆధారపడతాయి. అందువల్ల, సెమీకాన్ ఇండియా వంటి కార్యక్రమాలు దేశ భవిష్యత్తు రూపకల్పనలో ప్రాధాన్యపూర్వకమైనవి. సెమీకండక్టర్ తయారీ దేశ ఆర్థిక నిర్మాణంలో పెద్ద మార్పు తేగలదు. ఇప్పటి వరకు భారత్ ఎక్కువగా చిప్స్ను దిగుమతి చేసుకునేది. ఇప్పుడు స్వదేశీ ఉత్పత్తి పెరగడం వల్ల బిలియన్ల డాలర్ల దిగుమతి ఖర్చు తగ్గుతుంది. అదే సమయంలో ఎగుమతులు పెరిగి విదేశీ మారకద్రవ్య నిల్వలు బలపడతాయి. 7.8% జిడిపి వృద్ధి రేటుతో ముందుకు సాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థ, సెమీకండక్టర్ రంగం వల్ల మరింత వేగంగా ఎదగనుంది.

సెమీకండక్టర్ విప్లవం భారత్లో కేవలం సాంకేతిక రంగానికే పరిమితం కాదు – ఇది ఆర్థిక వ్యవస్థ, రక్షణ సామర్థ్యం, విద్య, పరిశోధన, అంతరిక్ష సాంకేతికత, వాణిజ్యం అన్నీ కలిపి దేశాన్ని ప్రపంచ శక్తిగా నిలబెట్టే మార్గం. వచ్చే దశాబ్దంలో భారత్ చిప్ తయారీలో గ్లోబల్ లీడర్గా అవతరించడమే కాకుండా, ప్రపంచానికి అవసరమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను అందించే కేంద్రంగా మారుతుంది.



# కొత్త శక్తుల ఆవిర్భవం!

- భవిష్యత్తులో అంతర్జాతీయ శక్తి సమీకరణాలను ప్రభావితం
- అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం మళ్లీ ముదురుతున్న సందర్భం
- ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, ప్రాంతీయ భద్రత, ఆర్థిక సహకారం
- “షాంఘై ఫైవ్”గా ప్రారంభమై పలు అంశాలపై నిర్ణయం
- సరిహద్దు శాంతి, పరస్పర విశ్వాసం, గౌరవం లపై మోడీ-జిన్పింగ్ చర్చలు

తేజస్వి
హైదరాబాద్



చైనా తియాంజిన్ నగరంలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్ సి ఓ ) శిఖరాగ్ర సమావేశం ప్రపంచ రాజకీయ రంగంలో ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే వేదికపై కలుసుకోవడం కేవలం ప్రోటోకాల్ పరమైన విషయమే కాదు, భవిష్యత్తులో అంతర్జాతీయ శక్తి సమీకరణాలను ప్రభావితం చేసే సంఘటనగా మారింది. అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం మళ్లీ ముదురుతున్న సందర్భంలో, రష్యాపై పశ్చిమ దేశాల ఆంక్షలు కొనసాగుతున్న సమయంలో, భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరుగుతున్న దశలో ఈ సమావేశం జరగడం ప్రత్యేకతను సంతరించుకుంది.ఎస్సి ఓ2001లో స్థాపించబడింది. మొదట ఇది “షాంఘై ఫైవ్”గా ప్రారంభమై, చైనా, రష్యా, కజాఖిస్తాన్, కిర్గిజిస్తాన్, తజికిస్తాన్ సభ్యులుగా ఉండగా, తర్వాత ఉజ్బెకిస్తాన్ చేరడంతో ఇది ఎస్ సిఓగా మారింది. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, ప్రాంతీయ భద్రత, ఆర్థిక సహకారం, సాంస్కృతిక మార్పిడి ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. 2017లో భారత్, పాకిస్తాన్ పూర్తి సభ్యులుగా చేరడం ద్వారా ఈ సంస్థ ప్రాధాన్యం మరింత పెరిగింది. ప్రస్తుతం ఇది ప్రపంచ జనాభాలో 40%కు పైగా, గ్లోబల్ జిడిపిలో సుమారు 30% వాటా కలిగిన సమాఖ్యగా ఉంది.

**మోదీ పర్యటనల ప్రాధాన్యం**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ సమ్మిట్కు ముందు జపాన్ పర్యటన పూర్తిచేశారు. ఆగస్టు 29న ఆయన జపాన్ చేరుకొని, రెండు రోజుల పాటు 15వ భారత%-%జపాన్ వార్షిక సమ్మిట్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన చైనా తియాంజిన్కు వెళ్లి ఎస్సిఓ సమావేశంలో పాల్గొనడం, కేవలం సమావేశానికే కాదు, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడానికి కూడా కీలకమైంది. ఏడేళ్ల తర్వాత మోదీ చైనా పర్యటన చేయడం, ఈ సమ్మిట్కి ప్రత్యేక చారిత్రక నేపథ్యం అందించింది.

**మోదీ–జిన్పింగ్ భేటీ**

సమ్మిట్కు ముందు మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్తో ప్రత్యేక ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో సరిహద్దు శాంతి, పరస్పర విశ్వాసం, గౌరవం వంటి అంశాలపై చర్చ జరిగింది. భారత్%-%చైనా సంబంధాలు గత కొన్నేళ్లలో లడాక్ సరిహద్దు వివాదాలు, పాకిస్తాన్పై చైనాకు ఉన్న మద్దతు వలన ప్రతికూలమయ్యాయి. ఈ సమావేశం ద్వారా ఆ సంబంధాలను పునరుద్ధరించే సంకేతాలు వెలువడ్డాయి. 2024లో కజాన్లో జరిగిన బ్రిక్స్ సమ్మిట్లో వీరిద్దరూ కలుసుకున్నప్పటికీ, ఈ సారి చర్చలు మరింత లోతుగా జరిగాయి. మోదీ, జిన్పింగ్ ఇద్దరూ సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడంపై, సైనిక స్థాయిలో చర్చలు కొనసాగించడంపై అంగీకరించారు. అదేవిధంగా, వాణిజ్య లోటు తగ్గించడం, టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సహకారం పెంపుపై దృష్టి పెట్టారు. జిన్పింగ్ ఈ సమావేశంలో, “భారత్–చైనా సంబంధాలు ఆసియా శాంతి, స్థిరత్వానికి పునాదులు” అని వ్యాఖ్యానించారు.మోదీ ఈ సమావేశంలో మాట్లాడుతూ, “భారతదేశం ఎప్పుడూ శాంతి, స్థిరత్వం, పరస్పర గౌరవం కోసం నిలుస్తుంది” అని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఎస్సిఓ దేశాల మద్దతు రావడం ఒక పెద్ద విజయమని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అన్ని దేశాలు కలిసి పనిచేయాలనే ఆవశ్యకతను ఆయన మళ్ళీ గుర్తుచేశారు.అలాగే, “ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు” అనే తన సిద్ధాంతాన్ని ఎస్ సి ఓ వేదికపై కూడా ప్రస్తావించారు. ఇది దేశాల మధ్య అవగాహన, ఆర్థిక సహకారం పెంపొందించే లక్ష్యం. జీ జిన్పింగ్ తన ప్రసంగంలో, ప్రపంచం ఒక కొత్త దశలోకి వెళ్తోందని అన్నారు. పాత శీతలయుద్ధపు మానసికతను వదిలి, దేశాలు పరస్పర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అలాగే ఎస్సిఓ అభివృద్ధి బ్యాంక్ స్థాపన ప్రతిపాదించారు. దీని ద్వారా సభ్య దేశాలు స్థానిక కరెన్సీలలోనే పెట్టుబడులు, రుణాలు పొందే అవకాశం ఉంటుంది. అలాగే, కృత్రిమ మేధస్సు (ఏఐ), సాంకేతికత, వాణిజ్యం, గ్లోబల్ గవర్నెన్స్లో చైనా మరింత సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

**మోదీ–పుతిన్ భేటీ**

తియాంజిన్ సమ్మిట్లో మోదీ–పుతిన్ సమావేశం కూడా అంతే ప్రాముఖ్యత సంతరించుకుంది. రష్యా భారత్కి శీతల యుద్ధ కాలం నుంచే విశ్వసనీయ వ్యూహాత్మక భాగస్వామి. ఈ సమావేశంలో చవకైన ముడి చమురు సరఫరా, రక్షణ ప్రాజెక్టుల పురోగతి, మరియు పుతిన్ భారత్ పర్యటనపై చర్చలు జరిగాయి. రష్యా నుండి భారత్ చమురు దిగుమతులు గత ఐదేళ్లలో దాదాపు ఇరవై రెట్లు పెరిగాయి. ఈ లావాదేవీలు డాలర్కు బదులుగా రూపాయల్లో, యువాన్లో జరుగుతుండటం విదేశీ మారక నిల్వలను స్థిరపరుస్తోంది. రక్షణ రంగంలో సుఖోయ్, మిగ్ విమానాలు, ఎస్–400 క్షిపణి వ్యవస్థల సరఫరా కొనసాగుతున్నది. రష్యా పాశ్చాత్య ఆంక్షల కారణంగా భారత్ వైపు మరింత మక్కువ చూపించడం, భారత్కి దీర్ఘకాలిక ఇంధన భద్రతను, రక్షణ సాంకేతికతలలో ప్రాధాన్యతను అందిస్తోంది.

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమ దేశాల ఆంక్షలు కొనసాగుతుండగా, భారత్ రష్యాతో వాణిజ్యం, ముఖ్యంగా చమురు దిగుమతులు, రక్షణ సహకారం కొనసాగిస్తోంది. మోదీ–పుతిన్ సమావేశం లో ఇంధన భద్రత, చమురు, సహజ వాయువు సరఫరా దీర్ఘకాలిక ఒప్పందాలు, అణు శక్తి సహకారం, మేక్ ఇన్ ఇండియా కింద రష్యన్ పెట్టుబడులు వంటి అంశాలు చర్చించబడ్డాయి. పుతిన్ ఈ సందర్భంగా, “భారత్తో మా సంబంధాలు కాలపరిమితి లేని స్నేహం” అని పేర్కొన్నారు. వ్లాదిమిర్ పుతిన్ ఈ సమావేశంలో పాశ్చాత్య దేశాల విధానాలను విమర్శిం చారు. ఉక్రెయిన్ యుద్ధానికి ప్రధాన కారణం నాటో విస్తరణ అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఎస్సిఓ వంటి వేదికలు పాశ్చాత్య ఒత్తిడికి ప్రత్యామ్నాయ శక్తి కేంద్రాలుగా మారాలని ఆయన అన్నారు. రష్యా%-%చైనా%-%భారత్ వంటి దేశాలు అంతర్జాతీయంగా మరింత బలం చేకూర్చగలవని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు**

సమ్మిట్లో ఎస్సిఓ దేశాలు ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ క్రైమ్లను అణచివేయడంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నాయి. వాణి జ్యం, పెట్టుబడుల సౌలభ్యం, సాంకేతికత మార్పిడి, వాతావరణ మార్పులపై సంయుక్త చర్యలపై ఒప్పందాలు కుదిరాయి. ప్రత్యేకంగా, ఆసియా%-%యూరప్ మధ్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి, రైల్వే, పోర్టు కనెక్టివిటీ మెరుగుపరచడానికి ప్రణా ళికలు రూపొందించబడ్డాయి.సమ్మిట్ ప్రారంభానికి ముందే మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్తో ద్వైపాక్షిక సమావేశం జరిపారు. ఇందులో లడాక్, అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల్లో కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చ జరిగింది. ఇరువురు నాయకులు శాంతి మరియు స్థిరత్వం కాపాడేందుకు సైనిక స్థాయిలో సంభాషణలను వేగవంతం చేయాలని అంగీకరించారు. వాణిజ్య లోటు తగ్గింపుపై కూడా దృష్టి పెట్టబడింది. ప్రస్తుతం భారత్ చైనాతో సుమారు %వి%80 బిలియన్ వాణిజ్య లోటు ఎదుర్కొంటోంది. చైనా మార్కెట్లలో భారత ఉత్పత్తులకు ప్రాప్యత కల్పించడం, మరియు అరుదైన ఖనిజాల సరఫరా పెంచడం వంటి అంశాల్లో చర్చలు జరిగాయి. చరిత్రపరంగా చూస్తే, భారత్ – చైనా సంబంధాలు 1954లో పంచశీల ఒప్పందం నుంచి ప్రారంభమై, 1962 యుద్ధం, తదనంతర సరిహద్దు వివాదాలు, పాకిస్తాన్పై చైనా మద్దతు వంటి అంశాల కారణంగా పలు సార్లు వెనకడుగు వేశాయి. కానీ ఈ భేటీ భవిష్యత్తులో రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నంగా పరిగణించబడింది.

**ఆర్థిక మార్కెట్ల ప్రతిస్పందన**

సమ్మిట్ ముగిసిన తర్వాత భారత ఆర్థిక మార్కెట్లు సానుకూల ప్రతి స్పందన చూపించాయి. సెప్టెంబర్ మొదటి రోజున సెన్సెక్స్ 0.7%, నిఫ్టీ 0.8% పెరిగాయి. పెట్టుబడిదారులు భారత్–చైనా సంబంధాల సాఫల్యం పై ఆశావహంగా ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతి ఎయిర్టెల్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ వంటి ప్రధాన కంపెనీలు లాభాల్లో ముందంజ లో నిలిచాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ పెరుగు ల వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి% మోదీ–జిన్పింగ్ సమావేశం ద్వారా సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గుతాయన్న నమ్మకం మరియు భారత్–రష్యా, భారత్–చైనా వాణిజ్య వర్గాలు విస్తరించే అవకాశాలు.

**భారత్ – చైనా ఆర్థిక సహకార అవకాశాలు**

భారత్ ప్రస్తుతం చైనాతో ఉన్న భారీ వాణిజ్య లోటును తగ్గించుకోవాలని ప్రయత్నిస్తోంది. ఈ సమావేశం ద్వారా చైనా అరుదైన ఖనిజాలు, ఎరువులు, టన్నెల్ బోరింగ్ యంత్రాల సరఫరాను పెంచడానికి సిద్ధపడింది. ఇవి విద్యుత్ వాహనాలు, పునర్వినియోగ శక్తి ప్రాజెక్టులకు కీలకమైన వనరులు. చైనా సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి సామర్థ్యం, మరియు లాజిస్టిక్స్ సామర్థ్యాలు భారత్కు పునరుత్పాదక శక్తి రంగంలో వేగంగా ఎదగడానికి దోహదపడతాయి.

**దీర్ఘకాలిక ఇంధన భద్రత**

రష్యా నుండి చమురు దిగుమతులు రూపాయల్లో, యువాన్లో జరగడం వల్ల భారత్ డాలర్పై ఆధారాన్ని తగ్గించుకోవడమే కాకుండా, ప్రపంచ ఇంధన ధరల మార్పుల ప్రభావాన్ని కూడా తగ్గించుకోగలదు. దీర్ఘకాలికంగా ఇది భారత ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువస్తూ, పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుంది. తియాంజిన్ సమ్మిట్ కేవలం ఒక అంతర్జాతీయ సమావేశం మాత్రమే కాదు, ఇది అంతర్జాతీయ రాజకీయాల్లో శక్తి సమీకరణాల మార్పుకు ప్రతీకగా నిలిచింది. మోదీ, జిన్పింగ్, పుతిన్ భేటీ ద్వారా భారత్ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో తన వ్యూహాత్మక ప్రాధాన్యతను బలోపేతం చేసుకుంది. ఈ సమావేశం తక్షణ ఆర్థిక లాభాలతో పాటు, భవిష్యత్తులో స్థిరమైన భద్రత, విస్తృతమైన భాగస్వామ్యాల దిశగా ముందడుగుగా నిలిచింది. ఇది ఆసియా రాజకీయ భవిష్యత్తు రూపకల్పనలో ఒక కీలక మలుపు అవుతుంది.

ఈ సమావేశం కేవలం మోదీ–జిన్పింగ్–పుతిన్ భేటీ కేవలం ఒక దౌత్య సమావేశం మాత్రమే కాదు, భవిష్యత్తులో అంతర్జాతీయ శక్తి సమీకరణా లను మార్చగల చారిత్రక ఘట్టం. ఈ శిఖరాగ్ర వేదికపై ముగ్గురు నాయకులు ఇచ్చిన సందేశాలు, తీసుకున్న నిర్ణయాలు, కుదుర్చుకున్న ఒప్పందాలు ఒకవైపు భారత్కు వ్యూహాత్మక బలాన్ని ఇవ్వగా, మరోవైపు బహుళ ధ్రువ ప్రపంచ నిర్మాణానికి పునాది వేశాయి.

సరిహద్దు సమస్యలు, వాణిజ్య అవరోధాలు, భద్రతా సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ భేటీ ద్వారా పరస్పర అవగాహన పెరిగింది. ఎస్ సి ఓ వంటి వేదికలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రమే కాకుండా, ప్రపంచానికి సహకారం–సమానత్వం–శాంతి అనే కొత్త మార్గాన్ని చూపగలవని ఈ సమావేశం నిరూపించింది.ఇది కేవలం ప్రస్తుతానికి ప్రయోజన కరమైనది కాదు, రాబోయే దశాబ్దాల్లో భారత్, చైనా, రష్యా మధ్య సహకారాన్ని మరింత బలపరచి, ప్రపంచానికి ఆర్థిక, రాజకీయ, భద్రతా పరంగా కొత్త అవకాశాలను తెరచే దిశగా ఒక కీలక అడుగుగా నిలుస్తుంది.

# ‘అమ్మతనం’ అమ్ముకునేందుకు ఒక వైపు ... కాపాడేందుకు మరో వైపు ఆరాటం

- దేశంలో పెరుగుతున్న వంధ్యత్వ శాతం ఆందోళన కరం
- గర్భధారణను ఆలస్యం చేస్తున్న జంటల సంఖ్య పెరుగుదల
- పెరుగుతున్న అవగాహన కారణంగా ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ సంకేతం
- కొందరు మధ్యవర్తులు మరియు క్లినిక్లు ఇబ్బందికరంగా మారిన వైనం
- నాణేనికి బొమ్మ, బొరుసు ఉన్నట్టే వైద్యరంగంలో కూడా రెండు పార్శ్వాలు

జనక మోహన రావు దుంగ
8247045230

సృష్టిలో ప్రతి ప్రాణికీ జన్మప్రదాత ‘అమ్మ’. ప్రసవ వేదన పడేది అమ్మ. ప్రాణ ప్రతిష్ట పోసేది అమ్మ. ప్రతి స్త్రీ జీవితంలో ‘మాతృత్వం’ అనేది ఒక దివ్య మధురానుభూతి. పెళ్ళైన ప్రతి జంట కాలానుగుణంగా తల్లిదండ్రులు కావాలని కలలు కనడం సర్వసాధారణం. అయితే, మారిన జీవనశైలి, ఉరుకులు పరుగుల పోటీ జీవితంలో మానసిక వత్తిడి, పర్యావరణ కాలుష్యం లాంటి కారణాలతో కొంత మంది జంటల ఈ కల అంత సులభంగా సాకారం కావడం లేదు. ఇటీవలి కాలంలో వంధ్యత్వ శాతంలో పెరుగుదల, గర్భధారణను ఆలస్యం చేస్తున్న జంటల సంఖ్య పెరుగుదల, పెరుగుతున్న అవగాహన కారణంగా ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) మరియు ఇతర సహాయక పునరుత్పత్తి సాంకేతికతలకు (ఏఆర్టి) డిమాండ్ పెరుగుతోంది. కాగా, భారతదేశంలో వంధ్యత్వ సమస్యతో బాధపడుతున్న జంటల కోసం ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అత్యంత ప్రజాదరణ పొందిన మరియు అధునాతన వంధ్యత్వ చికిత్స.

**వంధ్యత్వ చికిత్స లభ్యత:** భారతదేశంలో ప్రధానంగా ప్రైవేట్ రంగం ద్వారా వంధ్యత్వ చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ సామాన్యులకు వాటి లభ్యత గణనీయంగా తగ్గిపోతోంది. అధిక ఖర్చులు, ప్రభుత్వ రంగ సేవల కొరత మరియు పట్టణ మరియు గ్రామీణ మౌలిక సదుపాయాల మధ్య విస్తృత అంతరం దీనికి ప్రధాన కారణం. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వ చొరవతో మారుతున్న నిబంధనలు మరియు ప్రజలలో పెరుగుతున్న అవగాహనతో పరిస్థితిలో కొంత ఆశావహ మార్పు గోచరిస్తున్నప్పటికీ ముఖ్యమైన అడ్డంకులు అలాగే అపరిష్కృతంగా కొనసాగుతున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశంలోని దదాపు 27.5 మిలియన్ల వంధ్య జంటలలో ఒక శాతం ఐవిఎఫ్ సహా సహాయక పునరుత్పత్తి సాంకేతికతను (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ) ఆశ్రయిస్తారు. 2025లో భారతీయ ఐవిఎఫ్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుండగా, దేశవ్యాప్తంగా 2,500 కంటే ఎక్కువ సంతానోత్పత్తి కేంద్రాలు మెట్రో నగారాలలో (ఢిల్లీ–ఎన్సిఆర్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు మరియు పూణే) కేంద్రీకృతమై ఉన్నాయి. ఇన్–విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అనుసరించే చాలా మంది మహిళలలో గర్భధారణ విజయవంతం అయ్యేందుకు సాధారణంగా రెండు నుండి మూడు చక్రాలు (సైకిల్స్) అవసరం అవుతుంది. అయితే, స్త్రీ వయస్సు, రోగ నిర్ధారణ మరియు ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలు చక్రాల సంఖ్యను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. సగటున, ప్రతి ఐవిఎఫ్ చక్రం చికిత్సకు దాదాపు రూ.70,000 నుండి



రూ.1,25,000 వరకు ఖర్చవుతుంది. కాగా ఈ మొత్తం ఆసుపత్రి నుండి ఆసుపత్రికి మారుతూ ఉంటుంది. భారతదేశంలో ప్రపంచ స్థాయి సంరక్షణ మరియు అధిక విజయ రేటును అందించే అనేక అగ్రశ్రేణి ఐవిఎఫ్ కేంద్రాలు గల ఉత్తమ నగరాల్లో ఢిల్లీ ఒకటిగా నిలుస్తుంది.

**భారతదేశంలో సరోగసి:** భారతదేశంలోని 2022 సరోగసీ (నియంత్రణ) చట్టం దోపిడీని నిరోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, సంతానోత్పత్తి లేక నిరాశానిస్పృహలకు గురైన జంటలు మరియు దుర్బల మహిళలను దోపిడీ చేసే అక్రమ శిశువుల అక్రమ రవాణా పథకాలు దేశంలో అప్పుడప్పుడూ బయటపడుతూనే ఉన్నాయి. ఐవిఎఫ్ మరియు సరోగసీ (అద్దె గర్భం) ముసుగులో పనిచేసే నేరపూరిత నెట్వర్క్లు తప్పుడు పత్రాలను సృష్టించి పెద్ద మొత్తంలో డబ్బుకు అక్రమ రవాణా చేయబడిన శిశువులను విక్రయిస్తాయి. భారతదేశంలో పుట్టబోయే బిడ్డకు సరోగెట్ తల్లితో జన్యుపరమైన సంబంధం లేకుండా తల్లిదండ్రుల గుడ్డు మరియు వీర్యకణాలను ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేసి తర్వాత ఆ పిండాన్ని సరోగెట్ తల్లి గర్భంలో ప్రవేశపెట్టే “గెస్టేషనల్ సరోగసీ” మరియు సరోగెట్ తల్లి గుడ్డును తండ్రి వీర్యకణంతో ఫలదీకరణం చేసే “ట్రెడిషనల్ సరోగసీ”పద్ధతుల ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం ఉంది. అయితే, ట్రెడిషనల్ సరోగసీ పద్ధతిలో సరోగెట్ తల్లికి పుట్టే బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండడంతో న్యాయపరమైన చిక్కులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో ముందుగానే న్యాయపరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

**అమ్మకానికి ‘అమ్మతనం’:** సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021 వాణిజ్య సరోగసీని నిషేధించేందుకు, నైతిక ప్రమాణాలను స్థాపించడానికి మరియు మహిళలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడింది. భారతదేశంలో వాణిజ్య సరోగసీ ప్రక్రియను నిషేధించినందున, ఇప్పుడు అది అక్రమ మార్గంలో దుర్వినియోగం అవుతోంది. సంతానం లేని భారతీయ జంటలకు పరోపకార ఏర్పాట్లకు పరిమితం చేయాల్సిన ఈ చట్టం, దోపిడీని తొలగించడానికి బదులుగా దుర్బల మహిళలకు మరింత ప్రమాదకరంగా పరిణమించింది. పారదర్శక నియంత్రణ లేకపోవడం వలన ప్రధానంగా స్వల్పాదాయ నేపథ్యం మరియు నమోదుకాని దాతల ద్వారా మహిళలు ఐవిఎఫ్ దుర్వినియోగానికి గురవుతుంటారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు మహిళలు తమ అండాలను అమ్ముకునేలా మధ్యవర్తులు వారిని ప్రలోభపెట్టి బలవంతం చేస్తారు. పని పూర్తయిన తరువాత కొందరు మధ్యవర్తులు మరియు క్లినిక్లు సదరు మహిళలకు ఎంతో కొంతముట్టచెప్పి ఒప్పందం కుదుర్చుకున్న మొత్తాన్ని చెల్లించకుండాదాట వేస్తారు. గర్భధారణ విజయా వకాశాలను పెంచడానికి, కొన్ని క్లినిక్లు బహుళ పిండ బదిలీలను నిర్వహించడం, హార్మోన్ చికిత్సల యొక్క దుష్ప్రభావాలను పూర్తిగా వివరించకపోవడం వలన పిండదాతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. సరైన పరిహారం లభించని పిండదాతలు తరచుగా ఐవిఎఫ్ ప్రక్రియానంతరం ఉత్పన్నమయ్యే సమస్యలకు అవసరమైన తదుపరి సంరక్షణను భరించలేరు.

సికింద్రాబాద్లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సరోగసీ ప్రక్రియ ద్వారా బిడ్డను పొందిన జంట అనుమానం వచ్చి డిఎన్ఏ పరీక్ష నిర్వహించగా, వారికి అందించబడిన బిడ్డతో వారికి జీవసంబంధమైన సంబంధం లేదని తేలింది. విషయాన్ని వారు జూలై 2025లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసుల విస్తృత దర్యాప్తులో అది బహుళ సంవత్సరాల రాకెట్టును బహిర్గతం చేసింది. పోలీసుల ప్రకారం, క్లినిక్ యజమాని ఐవిఎఫ్ బదులు సరోగసీకి జంటను ఒప్పించి, సరోగసీ నిర్వహించకుండానే రూ.35 లక్షలు వసూలు చేశారు. వాస్తవానికి, సరోగసీ ప్రక్రియలను నిర్వహించకుండానే తరచుగా పేద కుటుంబాల నుండి ఏజెంట్ల ద్వారా నవజాత శిశువులను కొనుగోలు చేసి సంతానం లేని జంటలకు లక్షాల్లో విక్రయించింది.

# ఫోన్‌పే లో మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్మెంట్లపై రుణాల సౌకర్యం

ఫోన్‌పే యాప్ ద్వారా వినియోగదారులు తమ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులపై రుణాలను తక్షణమే, పూర్తిగా డిజిటల్ విధానంలో పొందగలుగుతారు. ఈ సౌకర్యంతో వినియోగదారులు తమ పెట్టుబడులను రిడీమ్ చేయకుండా, 10 నిమిషాల్లో రూ. 2 కోట్ల వరకూ రుణాన్ని పొందవచ్చు.ఫోన్‌పే, డిఎస్పీ ఫైనాన్స్ తో భాగస్వామ్యంగా మ్యూచువల్ ఫండ్లపై రుణాలు (లాంప్) అనే కొత్త డిజిటల్ ఉత్పత్తిని ప్రారంభించింది.

ఈ విధానం ద్వారా వినియోగదారులు తమ మ్యూచువల్ ఫండ్ పోర్ట్ఫోలియోలను గ్యారంటీగా పెట్టి రుణాన్ని వెంటనే పొందవచ్చు. ఈ రుణం వలన వారి పెట్టుబడులు కొనసాగుతాయి మరియు సిప్ లు అంతరాయం లేకుండా జరుగుతాయి.ప్రతిపాదనలో నెలవారీ ప్రధాన రుణ చెల్లింపులు లేదా ఈఎంఐలు ఉండవు. వినియోగదారులు తీసుకున్న మెంత్తం మీదే వడ్డీ చెల్లించాలి. కావలసినప్పుడు ప్రిన్సిపల్‌ను తిరిగి చెల్లించి మళ్లీ రుణాన్ని తీసుకోవచ్చు. పూర్తి రుణ నిర్వహణ ఫోన్‌పే యాప్ లోనే సులభంగా జరుగుతుంది.ఫోన్‌పే లెండింగ్ సిఇఒ హేమంత్ గాలా ప్రకారం, ఈ కొత్త ఉత్పత్తి భారతీయుల ఆర్థిక ప్రగతిని వేగవంతం చేస్తుంది. డిఎస్పీ ఫైనాన్స్ సిఇఒ జయేష్ మెహతా చెప్పినట్లు, ఈ భాగస్వామ్యం వినియోగదారులకు కంట్రోల్, సౌకర్యం మరియు నమ్మకాన్ని అందిస్తుంది, వారి పెట్టుబడుల వృద్ధిని కొనసాగిస్తూ తక్షణ లిక్విడిటీ అందిస్తుంది. ఈ రుణ సేవతో వినియోగదారులు అవసరమైనప్పుడు తమ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అమ్మకుండా, ఆ డబ్బును అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు. ఇది సంప్రదాయక రుణాలతో పోలిస్తే చాలా తక్కువ ఇబ్బందులు కలిగిస్తుంది, ఎందుకంటే నెలవారీ ఈఎంఐలు లేకుండా వడ్డీ మాత్రమే చెల్లిస్తారు. అంతేకాక, అవసరమైతే ఎప్పుడైనా ప్రిన్సిపల్ మొత్తాన్ని తిరిగి చెల్లించి మళ్లీ రుణం తీసుకోవచ్చు. ఫోన్‌పే యాప్ లో ఈ సర్వీస్ సులభంగా, వేగంగా అందుబాటులో ఉండడం వల్ల ప్రతి వినియోగదారు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందగలుగుతారు.

# శాప్సీ గ్రాండ్ మేళా ప్రారంభం

## పండుగ డీల్స్‌తో వినియోగదారులకు ఆనందం




భారతదేశం పండుగ సీజన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో, షాప్సీ తన అతి పెద్ద ఆఫర్ల ఉత్సవాన్ని గ్రాండ్ షాప్సీ మేళా పేరుతో ప్రారంభించింది. ఆగస్టు 29 నుండి సెప్టెంబరు 7 వరకు జరిగే ఈ సెల్‌లో లక్షలాది ఉత్పత్తులు అతి తక్కువ ధరల్లో అందుబాటులో ఉంటాయి.పండుగ సీజన్‌ను పురస్కరించుకొని షాప్సీ గ్రాండ్ మేళా మళ్లీ ప్రారంభమైంది. ఈ సెల్‌లో ఒక్కొక్కటి ₹149 లోపు ధరలో 1 కోటి పైగా ఉత్పత్తులు లభ్యమవుతాయి. గృహోపయోగ వస్తువులు, దుస్తులు, బ్యూటీ ఉత్పత్తులు, లైఫ్స్టైల్ ఐటెమ్స్ లాంటి ఎన్నో విభాగాల్లో అద్భుతమైన డీల్స్ అందుబాటులో ఉన్నాయి. పల్లె ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలందరికీ సరసమైన ధరల్లో పండుగ సరుకులు కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది.శాప్సీ ప్రత్యేకంగా చేపట్టిన 'పెహ్లే షాప్సీ చెక్ కియా క్యా?' ప్రచారం ద్వారా వినియోగదారులను ముందుగా షాప్సీ చూసేలా ప్రోత్సహిస్తోంది. క్లియర్‌ట్రిప్‌తో కలిసి నిర్వహిస్తున్న ప్రత్యేక కాంటెస్ట్ ద్వారా ఉత్తమంగా కార్ట్ రూపొందించిన వారు పర్యటనల ప్యాకేజీలు గెలుచుకునే అవకాశం పొందుతారు. ప్రతి గంటకు నూతన డీల్స్, క్రేజీ ఆఫర్లు, షాకింగ్ డిస్కౌంట్లు వంటి వాటితో ఈ మేళా వినియోగదారులకు కొనుగోలులో నూతన ఆనందాన్ని తీసుకురానుంది.

### భారత కాంప్లెక్స్ వ్యాపారాల్లో భాగస్వామ్యం కోసం నూతన ఫండ్

#### బిజినెస్ కాంగ్లొమెరేట్స్ ఫండ్" ద్వారా భారత దేశపు ప్రసిద్ధి

బరోడా బీఎన్పీ పరిబాస్ కొత్తగా ప్రవేశపెడుతున్న "బిజినెస్ కాంగ్లొమెరేట్స్ ఫండ్" ద్వారా భారత దేశపు ప్రఖ్యాత కుటుంబ వ్యాపార సంస్థలలో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని సాధారణ పెట్టుబడిదారులకు అందించనుంది.భారతదేశంలో తరాలుగా సాగుతున్న పెద్ద పెద్ద వ్యాపార సామ్రాజ్యాలలో భాగస్వామ్యం కావాలని అనుకోవడం ప్రతి పెట్టుబడిదారుడి కల. ఈ కలను నెరవేర్చేందుకు బరోడా బీఎన్పీ పరిబాస్ "బిజినెస్ కాంగ్లొమెరేట్స్ ఫండ్" ను ప్రారంభించింది. ఈ నూతన ఫండ్ ఆఫర్ సెప్టెంబర్ 2, 2025 నుండి సెప్టెంబర్ 15 వరకు అందుబాటులో ఉంటుంది. కనీసం నెలకు ₹500 చెల్లిస్తూ ఎస్ఐపీ ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు.ఈ ఫండ్ భారతదేశంలోని ప్రసిద్ధ వ్యాపార గ్రూపులలో ఉన్న లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుంది. కనీసం నాలుగు వ్యాపార గ్రూపులలో పెట్టుబడి ఉండేలా, ఒక్కో గ్రూపుకు గరిష్ఠంగా 25% మొత్తమే కేటాయించేలా నిధిని నిర్మిస్తున్నారు. కంపెనీల డిమర్జర్లు, తరం మార్పులు వంటి పలు కారకాలు ఈ గ్రూపుల్లో విలువ పెంపుకు దోహదపడతాయని ఫండ్ మేనేజర్లు చెబుతున్నారు. ఇది భారత వ్యవస్థాగత సంపదలో సాధారణ పెట్టుబడిదారులకు మాగ్ని మార్గాన్ని అందిస్తోంది.

### పోషణ మాసం ప్రత్యేకం: రోజువారీ ఆరోగ్యానికి బాదం ఉపయోగాలు



#### సరైన ఆహారపు ఎంపికలు ఆరోగ్యకర జీవనానికి కీలకం.

ఈ పోషణ మాసంలో, బాదం వంటి పోషక విలువలు కలిగిన ఆహారాలను దినచర్యలో చేర్చడం ద్వారా శక్తి, ఆరోగ్యం, మరియు జీవిత నాణ్యతను మెరుగుపరచవచ్చు.ఈ సందర్భంగా "ఆహారం మనల్ని కలిపేది" అనే థీమ్‌తో పోషణ మాసాన్ని నిర్వహిస్తున్నారు. బాదం రోజూ తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన జింక్, మెగ్నీషియం, విటమిన్ ఈ, ఐరన్ వంటి 15 కీలక పోషకాలు అందుతాయి. ఇది తానికి నియంత్రణ, గుండె ఆరోగ్యం, మరియు రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు సహాయపడుతుంది.బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ సహా పలు పోషక నిపుణులు, ఆయుర్వేద వైద్యులు బాదాన్ని రోజూ ఆహారంలో చేర్చాలని సూచిస్తున్నారు. ఇది శక్తిని అందించి, ఆకలిని తగ్గించి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. అలాంటి చిన్న మార్పులే జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించడంలో పెద్ద పాత్ర పోషిస్తాయని నిపుణులు అభిప్రాయం. ప్రతి రోజు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా మన శరీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవచ్చు.

### హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో లైమ్లైట్ డైమండ్స్ అతి పెద్ద షోరూమ్



భారతదేశపు అతిపెద్ద ల్యాబ్‌గ్రోన్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ లైమ్లైట్ డైమండ్స్ హైదరాబాద్‌లో తన మూడో స్టోర్‌ను హిమాయత్‌నగర్‌లో ప్రారంభించింది.లైమ్లైట్ డైమండ్స్ తన సుస్థిర, ఆధునిక డైమండ్ జ్యువెలరీ కలెక్షన్లను హైదరాబాద్‌లో మరింత విస్తరించింది. సోమాజిగూడ, గచ్చిబౌలిలో విజయవంతమైన ఆఫ్‌లైన్ స్టోర్ల అనంతరం, ఇప్పుడు హిమాయత్‌నగర్‌లో మూడో స్టోర్ ప్రారంభమైంది. ఈ కొత్త షోరూమ్ అందుబాటులో ఉన్న అత్యాధునిక సాలిటైర్, బ్రైడల్, ఇయరింగ్స్, మెన్స్ జ్యువెలరీ కలెక్షన్లను ప్రతిబింబిస్తోంది.స్టోర్ ప్రత్యేక ఆఫర్లతో పాటు జీవితకాల బైబ్యాక్, 100% ఎక్స్చేంజ్ గ్యారంటీ మరియు జ్యువెలరీ ఇన్సూరెన్స్ వంటి సేవలు అందిస్తుంది. ఈ విస్తరణ, హైదరాబాద్‌లో సుస్థిరమైన విలాసవంతమైన జ్యువెలరీకి పెరుగుతున్న ఆదరణను ప్రతిబింబిస్తూ, నగరంలోని ఆధునిక, స్టైలిష్ కట్టుబడి ఉన్న కస్టమర్ల కోసం మరింత సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది.

### అపోలో ఫర్టిలిటీతో 7 సంవత్సరాల వెయిట్ ముగింపు



హైదరాబాద్‌లో అపోలో ఫర్టిలిటీ వైద్యులు 7 సంవత్సరాల పాటు సంతానం ఆశించిన దంపతుల కష్టాన్ని తొలగించారు. 33 ఏళ్ల నటిని అనే వ్యక్తి ట్యూబల్ బ్లాకేజ్ కారణంగా గర్భధారణ సాధ్యం కాలేదు. ఆతిలో ఆమెకు సూక్ష్మ శస్త్రచికిత్స ద్వారా బ్లాకేజ్ తొలగించి, ఇన్‌ట్రాయుటెరిన్ ఇన్‌సెమినేషన్ (ఐయుఐ) పద్ధతితో గర్భధారణకు సహాయం చేశారు. ఈ విధానం ద్వారా మొదటి ప్రయత్నంలోనే గర్భం ధారణ సాధించి, వారు అధిక ఖర్చు మరియు కష్టపడే చేసే ఐవిఎఫ్ అవసరం లేకుండా సంతోషకరమైన ఫలితాన్ని పొందారు. ఈ ఘటనా అర్థం ఏ ఒక్కరు ఒక్కే విధంగా కుటుంబం నిర్మించుకోవడం, ప్రతి కేసుకు ప్రత్యేక వైద్య పద్ధతులు అవసరమని స్పష్టంగా చూపిస్తోంది. అపోలో ఫర్టిలిటీ ఆధునిక సాంకేతికతలు మరియు వ్యక్తిగత సేవల ద్వారా సంతానం పొందడం కోసం దంపతులకు సహాయం చేస్తుంది.

### అనంత యూనివర్సిటీలో కొత్త ఫ్యాకల్టీ, గ్రాడ్యుయేట్ హౌసింగ్



అనంత నేషనల్ యూనివర్సిటీ ప్రగతికి మరొక మైలురాయి గా, ఫ్యాకల్టీ మరియు గ్రాడ్యుయేట్ నివాసాల కొత్త భవనం ప్రారంభించబడింది. ప్రముఖ నిర్మాణ స్టూడియో రూపొందించిన ఈ సౌకర్యం 172 అపార్ట్మెంట్లతో కూడి, జిమ్, యోగా గది, కేఫ్, విజిటర్స్ లాంజ్ వంటి సౌకర్యాలను అందిస్తోంది. యూనివర్సిటీ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులతో విద్యార్థుల కలుసుకుని, సృజనాత్మకత ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యం కలిగిన పరిష్కారాలు రూపొందించాలని ప్రోత్సహించారు. ఈ కొత్త భవనం అనంత యూనివర్సిటీ యొక్క అధునాతన వసతుల విస్తరణలో భాగం, ఇది విద్యార్థులకు ప్రపంచస్థాయి అధ్యయన వాతావరణాన్ని అందిస్తూ, అభివృద్ధి చెందిన దేశాలకు తోడ్పడే అవకాశాలను కల్పిస్తోంది.

### హెల్ ఎనర్జీ డ్రింక్ కొత్త బ్లాక్ చెర్రీ వేరియంట్



హెల్ ఎనర్జీ డ్రింక్, ప్రపంచంలోనే వేగంగా పెరుగుతున్న ఎనర్జీ డ్రింక్ బ్రాండ్లలో ఒకటి, భారతదేశంలో తన విస్తరణకు కొత్తదనం తెచ్చింది. బ్లాక్ చెర్రీ రుచితో రూపొందిన ఈ ప్రత్యేక వేరియంట్ బలమైన రుచితో పాటు బి విటమిన్స్ కలిగి, ప్రిజర్వేటివ్స్ లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ప్రత్యేకమైన పర్పుల్–బ్లాక్ ప్యాకేజింగ్‌తో విడుదలైన ఈ డ్రింక్ యువతకు ఒక కొత్తదనం, ఉత్సాహపూరిత అనుభవాన్ని అందించడానికి సిద్ధమైంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో డిజిటల్ మార్కెటింగ్‌తో పాటు సాధారణ మార్కెట్లు, మోడ్రన్ రిటైల్ మరియు క్విక్–కామర్స్.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య నష్టాలతో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్‌లో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, జీఎస్టీ మండలి సమావేశం, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌&ఓ) గడువు ముగింపు వేళ్ళలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో భారీగా లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఆరంభ లాభాలను కోల్పోయి చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 206.61 పాయింట్లు క్షీణించి 80,157.88 వద్ద స్థిరపడింది. ఉదయం 80,520.09 పాయింట్ల వద్ద సానుకూలంగా మొదలైన సెన్సెక్స్, ఒక దశలో 80,761.14 పాయింట్ల ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. అయితే, అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నష్టాల్లోకి జారుకుంది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 45.45 పాయింట్లు నష్టపోయి 24,569.60 వద్ద ముగిసింది."మంది స్థూల ఆర్థిక గణాంకాలతో వచ్చిన ఆరంభ లాభాలను దేశీయ మార్కెట్లు నిలుపుకోలేకపోయాయి. జీఎస్టీ మండలి సమావేశం, ఎఫ్‌&ఓ ఎక్స్పైరీ కారణంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ముఖ్యంగా బ్యాంకింగ్ స్టాక్స్ పతనానికి దారితీశాయి" అని జియోజిత్ ఇన్వెస్ట్మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ బ్యాంక్ సూచీ 341 పాయింట్లు, నిఫ్టీ ఆటో 75 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 170 పాయింట్ల మేర నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ మాత్రం 631 పాయింట్లు లాభపడి మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.ఇక కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా 0.05 పైసలు బలపడి 88.16 వద్ద ట్రేడ్ అయింది. రానున్న రోజుల్లో రూపాయి 87.85 నుండి 88.40 మధ్య కదలాడవచ్చని, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐలు) అమ్మకాల వైపే మొగ్గు చూపుతుండటంతో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది అంచనా వేశారు.

# హోండా ఎలివేట్ కి పండుగ ప్రత్యేక రూపాంతరాలు, కొత్త ఇంటీరియర్‌లు



హోండా కార్స్ ఇండియా పండుగ సీజన్ సందర్భంగా తన పాపులర్ ఎస్‌యూవీ హోండా ఎలివేట్‌కు ఆకర్షణీయమైన నవీకరణలు చేసింది. కొత్త రంగులు, ఇంటీరియర్ ఎంపికలు మరియు స్టైలింగ్ అప్‌డేట్‌తో వినియోగదారులకు మరింత ప్రీమియమ్ అనుభూతిని అందించనుంది. హోండా ఎలివేట్ టాప్ ఎండ్ జెడ్‌ఎక్స్ వేరియంట్ ఇప్పుడు కొత్తగా ఐవరీ %ం% బ్లాక్ ఇంటీరియర్‌తో అందుబాటులో ఉంది. ఐవరీ లెదరెట్ సీట్స్, డోర్ ప్యానెల్స్ పై సాఫ్ట్ టచ్ ఇన్సర్ట్స్ తో కలిపి, కొత్త ఆల్ఫా–బోల్డ్ ప్లస్ గ్రిల్ ను ఆప్షనల్ గా పొందవచ్చు. 360° కెమెరా మరియు 7 రంగుల ఆంబియెంట్ లైటింగ్ కూడా ఎంపికల్లో ఉన్నాయి. కొత్త జెడ్ఎక్స్ ఐవరీ ప్రారంభ ధర రూ. 15,51,000గా ప్రకటించారు.వి మరియు వి ఎక్స్ వేరియంట్లలో ఇకపై బ్లాక్ ఫ్యాబ్రిక్ అపోల్స్టరీ లభిస్తుంది, పాత షాడో బీజ్ అపోల్స్టరీకి బదులుగా. డాష్‌బోర్డ్ మరియు డోర్‌లపై ఐవరీ ఇన్సర్ట్స్ తో ద్వితీయ రంగు టోన్ లుక్ లభిస్తుంది. అలాగే, ఈ వేరియంట్లలో కూడా ఆల్ఫా–బోల్డ్ ప్లస్ గ్రిల్ ఆప్షనల్‌గా లభిస్తుంది. క్రిస్టల్ బ్లాక్ పెర్ల్ రంగు ఈ మూడు ట్రిమ్‌లకు చేరింది.

బ్లాక్ ఎడిషన్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి %- % ఒకటి క్రోమ్, సిల్వర్ హైలైట్లతో మరొకటి సిగ్నేచర్ బ్లాక్ ఎడిషన్, డీలర్ బ్లాక్–అవుట్ స్టైలింగ్, స్టాండర్డ్ ఆల్ఫా–బోల్డ్ ప్లస్ గ్రిల్, 7 రంగుల ఆంబియెంట్ లైటింగ్ లభిస్తాయి. ఇంటీరియర్ పూర్తిగా బ్లాక్ థీమ్ లో ఉండి, లెదరెట్ సీట్స్, డాష్‌బోర్డ్, డోర్ ప్యానెల్స్ లో బ్లాక్ ఫినిషింగ్ లభిస్తుంది.సురక్షిత విషయంలో హోండా ఎలివేట్ జెడ్ఎక్స్ వేరియంట్ హోండా సెన్సింగ్ (అడాస్) టెక్నాలజీతో వస్తుంది. ఇందులో కొలిజన్ మిటిగేషన్ బ్రేకింగ్, లేన్ కీప్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటివి ఉంటాయి. మొత్తం 6 ఎయిర్‌బ్యాగ్‌లు, లేన్‌వాచ్, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ వంటి ఫీచర్లు అందించడమవుతున్నాయి.3 ఏళ్ల అన్‌లిమిటెడ్ కిలోమీటర్ వారంటీతో పాటు, వినియోగదారులు 7 సంవత్సరాల పొడిగిన వారంటీ, 10 సంవత్సరాల ఎనీటైం వారంటీ, రోడ్‌సైడ్ అసిస్టెన్స్ పొందవచ్చు. అప్‌గ్రేడెడ్ డిజైన్, ఇంటీరియర్లు, ఫీచర్లతో హోండా ఎలివేట్ పండుగ సీజన్ లో ఆకర్షణగా నిలుస్తోంది.

# క్యానన్ మెడికల్ సిస్టమ్స్, రాజీవ్ గాంధీ క్యాన్సర్ సంస్థతో అనుబంధం



క్యానన్ మెడికల్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ %ం% రీసర్చ్ సెంటర్‌తో సంయుక్తంగా ఉన్నత స్థాయి క్యాన్సర్ నిర్ధారణల కోసం పరిశోధనా ఒప్పందం చేసింది. ఈ ఒప్పందం ద్వారా రాజీవ్ గాంధీ క్యాన్సర్ సెంటర్ క్యానన్ కొత్త 640–స్లైస్ సిటి యంత్రం, ఆక్విలియన్ వన్ / ఇన్‌సైట్ ఎడిషన్‌ను ఉపయోగించి పరిశోధన జరపనుంది. ఈ సహకారం భారత వైద్యం రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి ఆరోగ్య సంరక్షణ స్థాయిని మెరుగుపరచాలనే క్యానన్ మెడికల్ సంకల్పానికి ప్రతీక. ఆక్విలియన్ వన్ / ఇన్‌సైట్ ఎడిషన్ యంత్రం 16 సెం.మీ. విస్తృత ప్రాంతం కవర్ చేయడం, లోతైన శిక్షణ ఆధారిత కృత్రిమ మేధ (ఏఐ) సహాయం ద్వారా నిర్ధారణ శక్తిని పెంచుతుంది.

క్యానన్ మెడికల్ ఇండియా అధ్యక్షుడు కోహ్ యమడా "మేడ్ ఫర్ లైఫ్" తత్వానికి అనుగుణంగా నూతన సాంకేతికతతో రోగి సంరక్షణ మెరుగుపరచడానికి క్యానన్ కట్టుబడి ఉందని తెలిపారు. రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కూడా ఈ సహకారంతో భారత క్యాన్సర్ వైద్యంలో కొత్త దశకు చేరుతామని భావిస్తున్నారు. రాజీవ్ గాంధీ క్యాన్సర్ సెంటర్ వైద్య డైరెక్టర్ డాక్టర్ సుధీర్ రవాల్ మరియు రేడియాలజీ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ పూరి ఈ సాంకేతికతతో క్యాన్సర్ నిర్ధారణలో విశ్వసనీయత పెరుగుతుందని, ఇది భారతదేశంలో ముందస్తు అధ్యయనాలకు దారితీస్తుందని తెలిపారు. క్యానన్ ఆక్విలియన్ వన్ సిస్టమ్‌లో ఉన్న ఖచ్చితమైన బక్యూ ఇంజిన్, అధునాతన ఇంటెలిజెంట్ క్లియర్–ఐక్యూ ఇంజిన్, సిల్వర్‌బీమ్ మరియు ఇన్విజన్ వంటి ఆధునిక ఏఐ సాంకేతికతలు వైద్యులకు సులభతరం చేస్తాయి.

# కొత్త సీఈఓ శ్రీ సునీల్ కటారియా గోద్రెజ్ అగ్రోవెట్



సునీల్ కటారియా గోద్రెజ్ అగ్రోవెట్ సీఈఓగా నియమితులయ్యారు. ఆయన సంస్థను కొత్త దశకు తీసుకెళ్లడానికి వ్యూహాలు రూపొందిస్తున్నారు.గోద్రెజ్ అగ్రోవెట్ లో సునీల్ కటారియా సెప్టెంబర్ 1, 2025 నుండి సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మార్కెటింగ్, సేల్స్ మరియు లీడర్షిప్ రంగాలలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఇంతకే, గోద్రెజ్ కన్స్యూమర్ ప్రాడక్ట్స్ మరియు ఇతర ప్రముఖ సంస్థల్లో పని చేసిన సునీల్ గోద్రెజ్ అగ్రోవెట్ ను మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు సిద్ధంగా ఉన్నారు.గోద్రెజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ నాదిర్ గోద్రెజ్ మాట్లాడుతూ, సునీల్ కటారియా వారి వ్యాపార నైపుణ్యాలతో సంస్థను లాభదాయకంగా, బలమైన బ్రాండ్ గా నిలబెట్టగలరని విశ్వసిస్తున్నారు. ఆయన నాయకత్వంలో గోద్రెజ్ అగ్రోవెట్ భారత వ్యవసాయ రంగంలో విశ్వసనీయ భాగస్వామిగా మరింత నిలుస్తుందని భావిస్తున్నారు. మునుపటి ఎండీఎం బాలరాం సింగ్ యాదవ్ గోద్రెజ్ అగ్రోవెట్ కు తన సేవలను అందించినందుకు సంతృప్తి వ్యక్తం చేసి, సునీల్ కటారియాకు సంస్థ వృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వ్యవసాయ రంగ అభివృద్ధికి సంబంధించిన ఉత్పత్తులు, సేవల ద్వారా రైతుల జీవితాలను మెరుగుపర్చడంలో గోద్రెజ్ అగ్రోవెట్ చేసిన పనులపై గర్వంగా ఉన్నారు.సునీల్ కటారియా తన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంస్థలోని ప్రతీ ఉద్యోగిలో విలువను సృష్టించి, మార్కెట్ వ్యూహాలను బలపర్చడానికి కృషి చేస్తానని, సంస్థతో పాటు రైతులు, వాటాదారులకు దీర్ఘకాలిక విలువలను అందించడానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఆయన నాయకత్వంలో గోద్రెజ్ అగ్రోవెట్ మరింత శక్తివంతమైన, సుస్థిర సంస్థగా అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.

# హ్యుందాయ్ క్రేటా 10 ఏళ్ల జెండా: కింగ్, కింగ్ లిమిటెడ్




హ్యుందాయ్ మోటార్ ఇండియా క్రేటా 10 సంవత్సరాల విజయాన్ని జరుపుకుంటూ, క్రేటా కింగ్ మరియు కింగ్ లిమిటెడ్ ఎడిషన్ ను పరిచయం చేసింది.

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన క్రేటా ఎస్‌యూవీ కు 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ క్రేటా కింగ్ మరియు కింగ్ లిమిటెడ్ ఎడిషన్ ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్స్ మెరుగైన ఫీచర్లతో, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి.

క్రేటా కింగ్ మోడల్‌లో ప్రత్యేక డైమండ్ కట్ అలాయ్స్, డ్రైవర్ పవర్ సీట్ మెమోరీ, డ్యాష్‌క్యామ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో మరియు యాపిల్ కార్ ప్లే వంటి నూతన ఫీచర్లు ఉన్నాయి.కింగ్ లిమిటెడ్ ఎడిషన్ లో కింగ్ బ్రాండింగ్ తో పాటు సీట్‌బెల్ట్ కవర్, హెడ్రెస్ట్ కుషన్, కార్పెట్ మ్యాట్ మరియు కీ కవర్ వంటి ప్రత్యేక అంశాలు ఉంటాయి. ఇది అబిస్ బ్లాక్, అట్లాస్ వైట్, బ్లాక్ మ్యాట్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది.

అదనంగా, క్రేటా కింగ్ సెలెక్ట్ మోడల్ ప్రత్యేకమైన మ్యాట్ బ్లాక్ అలాయ్స్, ఎలక్ట్రిక్ సీట్ అడ్జస్ట్మెంట్, డ్యాష్‌క్యామ్, డ్యువల్ జోన్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్ వంటి సౌకర్యాలతో మార్కెట్లోకి వచ్చింది. హ్యుందాయ్ క్రేటా ఎ లైన్ వేరియంట్లలో కూడా ఈ కొత్త ఫీచర్లు ప్రవేశపెట్టబడ్డాయి.

హ్యుందాయ్ కంపెనీ కొత్త మోడల్స్ తో వినియోగదారులకు ఉత్తమ అనుభవం అందించడానికి, క్రేటాలో మరింత స్టైల్, టెక్నాలజీ మరియు భద్రత కలిపి క్రేటా ఎస్‌యూవీను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది.

ఈ కొత్త పరిచయాలు హ్యుందాయ్ క్రేటా స్థానాన్ని భారతీయ మార్కెట్లో మరింత బలోపేతం చేస్తాయని కంపెనీ విశ్వసిస్తోంది.

# తెలంగాణ భాగస్వామ్యం రాష్ట్రం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా

పిఏఎఫ్ఐ 12వ వార్షిక సదస్సుకు తెలంగాణను భాగస్వామ్య రాష్ట్రంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 18–19 న ఢిల్లీ లో నిర్వహించబడుతుంది.పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా (పిఏఎఫ్ఐ) తన 12వ వార్షిక సదస్సు "భారతదేశం మరియు ప్రపంచం" అనే అంశంతో సెప్టెంబర్ 18–19, 2025 న న్యూఢిల్లీ లో నిర్వహించనున్నది. ఈసారి తెలంగాణ రాష్ట్రాన్ని అధికారిక భాగస్వామ్య రాష్ట్రంగా ప్రకటించడం ద్వారా, రాష్ట్రం కీలక పాత్రను గుర్తించి, తెలంగాణలో జరుగుతున్న ఆర్థిక, సామాజిక మార్పులను ప్రపంచానికి పరిచయం చేయడానికి అనువైన వేదిక ఏర్పాటైంది.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకారం, "తెలంగాణ 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2035 నాటికి %1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి %3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుంది. పిఏఎఫ్ఐ తో భాగస్వామ్యం ద్వారా ఈ మార్గంలో ముఖ్యమైన ప్రోత్సాహం అందుతుంది."ఈ సదస్సు కేంద్రంగా పెట్టుకున్న "భారతదేశం మరియు ప్రపంచం ః సహకారం, కనెక్టివిటీ, పోటీ దక్షత" అనే అంశం దేశ వ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా వ్యాపార, పారిశ్రామిక, విధాన రంగాలలో కలిసిపోవడం మరియు అభివృద్ధిని వేగవంతం చేయడంలో రాష్ట్రాల పాత్రపై దృష్టి సారిస్తుంది. ఈ సదస్సు మంత్రులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు, సీఈఓలు, శాస్త్రవేత్తలు, ఆలోచనా నేతలు, అకాడెమియా, మీడియా మరియు పౌర సమాజ ప్రతినిధులను ఏకీకృతం చేస్తుంది.పిఏఎఫ్ఐ అధ్యక్షుడు చెతన్ కృష్ణస్వామి మాట్లాడుతూ, "ఈ వేదికలో కొత్త ఆలోచనల పుట్టి, భాగస్వామ్యాలు ఏర్పడతాయి.రూపొందించబడిని ఇది ఉత్తమ వేదిక అని తెలిపారు.అంతర్జాతీయ కీలక అంశాలపై సుదీర్ఘ చర్చలకు దారి తీస్తుందని ఆశిస్తున్నారు.



# అమెజాన్ ఫ్యాషన్: ఫెస్టివ్ ట్రెండ్స్ 2025 ప్రారంభం



ఈ పండుగ సీజన్‌లో కస్టమర్లు ప్రీమియం బ్రాండ్లు మరియు స్మార్ట్ ఫ్యాషన్ ఎంపికలపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అమెజాన్ ఫ్యాషన్ గెస్, లావీ లక్స్, స్వరోవ్స్కీ, క్యారట్ లేన్ వంటి జాతీయ, అంతర్జాతీయ బ్రాండ విస్తృత శ్రేణిని అందిస్తూ వినియోగదారులకు సులభమైన షాపింగ్ అనుభవం కల్పిస్తోంది. స్టేట్మెంట్ జ్యువెలరీ, మినీ బ్యాగ్స్, స్మార్ట్ లగేజి వంటి ట్రెండ్స్ ఈ సీజన్‌లో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా మారాయి. అమెజాన్ పేమెంట్, ప్రైమ్ సభ్యత్వంతో త్వరితమైన డెలివరీ, సులభమైన రిటర్న్స్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ సీజన్‌లో అమెజాన్ ఫ్యాషన్ వినియోగదారుల స్టైల్‌ను ఎగువకి తీసుకెళ్లేందుకు అంకితమైంది.

### క్రిస్టియానో రొనాల్డో సౌదీ టూరిజం కొత్త ప్రచారాన్ని ప్రారంభం



సౌదీ టూరిజం అథారిటీ క్రిస్టియానో రొనాల్డో సహకారంతో "నేను ఫుట్‌బాల్ కోసం వచ్చాను, మరింత కోసం ఉండాను" ప్రచారాన్ని విడుదల చేసింది. ఈ ప్రచారం సౌదీకి ఉన్న విశ్వవ్యాప్తంగా జరిగే క్రీడ, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను హైలైట్ చేస్తుంది. ఫిఫా వరల్డ్ కప్ 2034, ఏషియన్ కప్ 2027 వంటి పెద్ద ఈవెంట్ల ఆతిథ్యాన్ని అందించనున్న సౌదీ, తన వృద్ధిచెందుతున్న క్యాలెండర్ ద్వారా టూరిజం రంగంలో భారీ ప్రగతిని సాధిస్తోంది. క్రీడలు, ఫిల్మ్ ఫెస్టివల్స్, ఫ్యాషన్ వారం, సంగీతం వంటి కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. సౌదీ 2030 విజన్ అనుసరించి 800 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆర్థిక రంగాన్ని విభిన్నీకరించి, టూరిజం రంగాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### హీరో మోటోకార్ప్ ఆగస్టు 5.54 లక్షల పంపిణీ



ప్రపంచంలో అతి పెద్ద మోటార్‌సైకిల్, స్కూటర్ తయారీదారు హీరో మోటోకార్ప్ ఆగస్టు 2025లో 5,53,727 వాహనాలు పంపిణీ చేసి, హీరో మోటోకార్ప్ ఆగస్టులో 8% వృద్ధితో 5.54 లక్షల వాహనాలు పంపిణీ చేసింది. గత సంవత్సరం అదే కాలంతో పోల్చితే 8 శాతం వృద్ధి సాధించింది. దేశీయ మార్కెట్‌లో 3.44 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. వీడా బ్రాండ్ కూడా మంచి వృద్ధిని కనబరిచింది. కొత్తగా విడుదలైన గ్లామర్ ఎక్స్ 125 మోడల్ పాపులారిటీ దృష్ట్యా బలం పెంచింది. మాన్సూన్ సీజన్ కారణంగా రిటైల్ విక్రయాలు కొంత తగ్గినా, పండుగల సీజన్‌లో మార్కెట్ పరిస్థితులు మెరుగయ్యే అంచనా ఉంది. విదేశీ మార్కెట్లలోనూ 40% పైగా వృద్ధి నమోదైంది. నూతన జీఎస్టీ పద్ధతులు, వ్యవసాయ డిమాండ్ పెరుగుదలతో అమ్మకాలు బాగా ఉండనున్నాయని కంపెనీ నమ్మకం వ్యక్తం చేసింది.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కొత్త జీఎస్టీ చెల్లింపు సేవలు

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఇప్పుడు కస్టమర్లతో పాటు అంకితేతర వ్యక్తులకు కూడా యూపీఐ, కార్డులు, నెట్ బ్యాంకింగ్, బ్రాంచ్ ద్వారా జీఎస్టీ చెల్లింపు సౌలభ్యాన్ని అందిస్తోంది.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ దేశవ్యాప్తంగా అన్ని పన్ను చెల్లింపుదారులకు గాను కొత్తగా జీఎస్టీ చెల్లింపు సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. కస్టమర్లతో పాటు నాన్ కస్టమర్లు కూడా యూపీఐ, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ మరియు దేశవ్యాప్తంగా ఉన్న బ్రాంచ్‌లలో డిమాండ్ డ్రాఫ్ట్, చెక్కు లేదా నగదు ద్వారా చెల్లింపులు చేయవచ్చు. జీఎస్టీ పోర్టల్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఎంపిక చేసి చెల్లింపు పూర్తి చేసిన తక్షణం చలాన్ డౌన్‌లోడ్ చేయడం, రసీదు పొందవచ్చు. ఈ వేదిక పన్ను చెల్లింపులను మరింత సులభతరం చేసి, డిజిటల్ బ్యాంకింగ్‌ను అందరికీ మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రూపొందించబడింది.

### బంధన్ మ్యూచువల్ ఫండ్ రంగ నేతల సూచిక ఫండ్ ప్రారంభం

బంధన్ మ్యూచువల్ ఫండ్ భారతదేశంలో తొలిసారి రంగాల వారీగా మార్కెట్ నాయకులపై ఆధారిత సూచిక ఫండ్‌ను ప్రవేశపెడుతోంది. బంధన్ మ్యూచువల్ ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకూ న్యూఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) రూపంలో బంధన్ బిఎస్ఈ ఇండియా సెక్టర్ లీడర్స్ సూచిక ఫండ్‌ను ప్రారంభిస్తోంది. ఇది ప్రతి రంగంలో టాప్ 3 కంపెనీలను ఎంపికచేసే ఒక ప్రత్యేకమైన ఫండ్, మొత్తం 21 రంగాల నుంచి బిఎస్ఈ 500 సూచిక ఆధారంగా ఎంపిక చేస్తుంది. దేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్న రంగ నాయకులను ప్రాతినిధ్యం వహించే ఈ ఫండ్‌లో పెట్టుబడుల ద్వారా, పెట్టుబడిదారులకు విస్తృత శ్రేణిలో స్థిరతతో కూడిన అవకాశాలు లభించవచ్చు. ఇది తక్కువ వోలటిలిటీతో మార్కెట్ సగటున రాబడులను ఇచ్చే అవకాశమున్న విధానమని నిర్వాహకులు తెలిపారు.

### పేటీఎం స్మార్ట్ ఖర్చుల ట్యాగింగ్ సేవ ప్రారంభం



పేటీఎం కొత్తగా ఆటోమేటిక్ ఖర్చుల వర్గీకరణ మరియు నెలవారీ ఖర్చుల సారాంశాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా ఆహారం, ప్రయాణం, షాపింగ్, బిల్లులు తదితర విభాగాల్లో ఖర్చులు ఆటోమేటిగ్గా ట్యాగ్ చేయబడతాయి. ప్రతి లావాదేవీకి ట్యాగ్ కనిపించి, వినియోగదారులు ఒక్క క్లిక్‌తో సంబంధిత ఖర్చులను సమీక్షించవచ్చు. ట్యాగ్లు మార్చడానికి లేదా కొత్త ట్యాగ్లు సృష్టించడానికి కూడా అవకాశం ఉంది. వినియోగదారుల వినియోగ శైలికి అనుగుణంగా ట్యాగ్లు మారుతూ అభివృద్ధి చెందుతాయి. దీని ద్వారా వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థాపనను మరింత బలపరుచుకునే అవకాశం కలుగుతుంది. పేటీఎం వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మరింత సౌకర్యవంతమైన డిజిటల్ ఫైనాన్షియల్ అనుభవాన్ని అందించడమే దృష్టి పెడుతోంది.

### కోకాకోలా 'లోకల్లీ యోర్స్' ద్వారా రిటైల్ గౌరవం



భారతదేశ రిటైల్ పిల్లర్లను గౌరవించేందుకు కోకాకోలా ఇండియా 'లోకల్లీ యోర్స్' క్యాంపెయిన్ ప్రారంభించింది.కోకాకోలా ఇండియా ప్రారంభించిన 'లోకల్లీ యోర్స్' క్యాంపెయిన్ భారతదేశంలోని చిన్న చిన్న వ్యాపారులను, రిటైలర్లను గౌరవించే ప్రత్యేక యత్నం. వీరు స్థానిక సముదాయాలలో ముఖ్యమైన భాగంగా, వినియోగదారుల అవసరాలను నెరవేర్చే నాయకులుగా నిలుస్తున్నారు. ఈ క్యాంపెయిన్ ద్వారా కోకాకోలా వారి సహకార భాగస్వామ్యాన్ని, వ్యాపార అభివృద్ధికి వారు ఇచ్చిన తోడ్పాటును హైలైట్ చేస్తోంది. 'సూపర్‌వన్ రిటైలర్' వంటి కార్యక్రమాల ద్వారా రిటైలర్లకు డిజిటల్ సాధనాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందిస్తోంది. వ్యాపార పునాదులపై నిలబడిన ఈ రిటైలర్లు తమ కస్టమర్లతో ఏర్పరిచిన బంధాన్ని, వారిద్వారా ప్రేరేపితమైన నమ్మకాన్ని ఈ ప్రచారంతో వెలుగులోకి తీసుకువస్తోంది.

### టాటా ఏఐఎ యులిప్ ఫండ్లు మార్కెట్‌కి మించి రాబడి

టాటా ఏఐఎ యులిప్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు మార్కెట్ సూచికల కన్నా మెరుగైన ఫండ్ రాబడులు నమోదు చేశాయి. టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తన యులిప్ ఫండ్లతో మార్కెట్ సూచికలను మించిపోయే రాబడులను సాధించి, జీవిత బీమా వాహనాల లోకంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పింది. మల్టీక్యాప్, టాప్ 200, ఇండియా కన్సంప్షన్ ఫండ్లు 5 ఏళ్లలో వరుసగా 28.27%, 29.07%, 27.79% సీఏజీఆర్ రాబడులను ఇచ్చాయి, ఇవి ఎన్‌%ఎస్ బిఎస్ఇ 200 సూచిక కంటే మెరుగైనవి. మార్నింగ్‌స్టార్ నివేదిక ప్రకారం, సంస్థకు చెందిన 96.06% ఆస్తులు 4 లేదా 5 స్టార్ రేటింగ్ పొందాయి, ఇది ప్రైవేట్ బీమా పరిశ్రమ సగటు 31% కంటే చాలాఎక్కువగుంది. ఇటీవల ప్రారంభించిన ఎన్ఎఫ్ఓలలో 'స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్' 36.10%, 'ఎమర్జింగ్ అపార్చునిటీస్ ఫండ్' 29.14% వంటి విశేష రాబడులు ఇచ్చాయి. దీని వల్ల పాలసీదారులకు బలమైన జీవిత బీమాతో పాటు, గణనీయమైన పెట్టుబడి అవకాశాలు లభిస్తున్నాయి.

### టీసీఎస్ స్కాటిష్ విడోస్‌కు భారీ పాలసీ మార్పిడి పూర్తి

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన యూకే అనుబంధ సంస్థ డివిజాన్ ద్వారా స్కాటిష్ విడోస్‌కు చెందిన 3.8 మిలియన్ లైఫ్ మరియు పెన్షన్ పాలసీలను డిజిటల్ టీసీఎస్ బాంక్స్ ప్లాట్‌ఫామ్‌కు విజయవంతంగా మైగ్రేట్ చేసింది. ఇది యూకేలో అతిపెద్ద పాలసీ డేటా మార్పిడి కార్యక్రమాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. తాజా దశలో 9 లక్షల కస్టమర్ల డేటాను సైతం సురక్షితంగా కొత్త ప్లాట్‌ఫామ్‌కు తరలించారు. పాత లెగసీ సిస్టమ్‌లను తొలగించి, ఆధునిక డిజిటల్ సేవల కోసం మార్గం సుగమం చేశారు. లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్‌కు చెందిన స్కాటిష్ విడోస్ సంస్థతో 15 ఏళ్ల భాగస్వామ్యంలో భాగంగా ఈ ప్రాజెక్టును టీసీఎస్ చేపట్టింది. ఈ విజయంతో కస్టమర్లకు వేగవంతమైన, తెలివిగా సేవల అందుబాటు పెరగనుంది.ఇది ఇంటిగ్రేటెడ్ బిజినెస్ రూల్స్ ఇంజిన్‌తో కూడిన పూర్తి, ఓపెన్ ఆర్కిటెక్చర్ సొల్యూషన్, ఇందులో పాలసీ అడ్మినిస్ట్రేషన్, డేటా మేనేజ్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఇమేజింగ్ మరియు వర్క్‌ఫ్లో అడ్మినిస్ట్రేషన్ ఉన్నాయి.



"స్వేచ్ఛ కోసం జీవితం త్యాగం చేస్తే, అస్తిత్వమే అర్థవంతం అవుతుంది."
అల్లూరి సీతారామ రాజు



"విద్యే మన స్వాతంత్ర్యానికి ప్రధాన ఆయుధం."
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



కష్టపడే మనిషికి అసాధ్యం అనేది ఉండదు.
నారాయణ మూర్తి

# కాంగ్రెస్ ది నీచమనస్తత్వం



- చనిపోయిన తల్లిని రాజకీయాల్లోకి లాగారు
- ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- మహిళలపై విద్వేషం చిమ్మే నీచ రాజకీయాలకు అంతం పలకాలి
- ప్రతి తల్లినీ అవమానించేలా కాంగ్రెస్, ఆర్‌జేడీ వ్యవహారం
- బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్ ఆరంభించిన ప్రధాని
- స్వయం సహాయ సంఘాల మహిళలతో ప్రధాని మోడీ మాటా మంతి

న్యూఢిల్లీ : తన తల్లిపై చేసిన రాజకీయ విమర్శలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తన తల్లిని కూడా రాజకీయాల్లోకి లాగారని, తన తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రతి తల్లినీ కాంగ్రెస్, ఆర్జేడీ అవమానించిందని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఆర్జేడీ పాలనలో మహిళలు ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నీచమనస్తత్వం మరోసారి బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్ను వర్చువల్గా ప్రారంభించిన అనంతరం, బిహార్ స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు."అమ్మే మన ప్రపంచం, ఆత్మగౌరవం. అలాంటి సంప్రదాయం కలిగిన బిహార్లో కొన్ని రోజులక్రితం ఘటనను నేను కానీ బిహార్ ప్రజలు కానీ దేశ ప్రజలు కానీ ఊహించలేదు. బిహార్లోని ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి చెందినవారు నా తల్లిని దూషించారు. ఆ దూషణలతో కేవలం నా తల్లిని మాత్రమే కాదు దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలను అవమానించారు. ఆ మాటలు విని మీ అందరికీ చాలా బాధ కలిగిందని నాకు తెలుసు. నా మనసులో ఎంత బాధ ఉందో, బిహార్ ప్రజలకు కూడా అంతే బాధ ఉంది. అందువల్ల మీ అందరి ముందు నా బాధ చెప్పుకుంటున్నాను. మీ ఆశీర్వాదంతో ఆ బాధ నుంచి బయటపడగలను."అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారన్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు.. పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్లను ఉద్దేశిస్తూ విమర్శించారు. వారంతా గోల్డెన్స్పూన్తో పుట్టారని, బిహార్లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని విమర్శించారు. ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారన్నారు. దీన్ని నామ్దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

**'వాళ్లంతాగోల్డెన్‌స్పూన్తో పుట్టారు'** : రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ను ఉద్దేశిస్తూ మోదీ విమర్శించారు. వారంతా గోల్డెన్ స్పూన్తో పుట్టారని, బిహార్లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని ఆరోపించారు. కానీ, ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారని గుర్తు చేశారు. దీన్ని నామ్దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మోదీ దుయ్యబట్టారు."పేద, గిరిజన కుటుంబం నుంచి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కూడా కాంగ్రెస్ అగౌరవపరిచింది. మహిళలపై విద్వేషం చిమ్మే ఈ రాజకీయాలనకు అంతం పలకాలి. అసలు మనం ఎలాంటి బాష మాట్లాడుతున్నాం? అమ్మలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిని భారత్ ఎప్పుడూ క్షమించదు. ఆర్జేడీ, కాంగ్రెస్ ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి. దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.కాగా, ఇటీవల బిహార్లో కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది.

# జిన్‌పింగ్ రైట్ హ్యాండ్‌తో మోడీ భేటీ

- ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని జిన్ పింగ్ ఆదేశాలు
- భారత్ ప్రధానితో దాదాపు 45 నిమిషాలకు పైగా సాగిన చర్చలు



బీజింగ్ : చైనా కమ్యూనిస్టు పార్టీలో కైక్వీ చాలా కఠినమైన వ్యక్తి. అసలు నవ్వడు అనే పేరుంది. అతడు అధ్యక్షుడు జిన్పింగ్ కు కుడిభుజం అని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ప్రధాని మోదీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ-కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈసందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు.ఎస్సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ -జిన్పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు.

**ఎవరీ కైక్వీ..?**

కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్లో ఫస్ట్ర్యాంకింగ్ హోదా, పొలిట్బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్పింగ్కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు.ఫుజియాన్ ప్రావిన్స్కు చెందిన కై, షీ జిన్పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది.పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పోలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్పింగ్ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే.

# ప్రపంచమంతా ఆర్థిక మందగమనం ఉన్నా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు

- యశోభూమిలో సెమీకాన్ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోడీ
- 'సదస్సులో పాల్గొన్న 40 దేశాల ప్రతినిధులు
- భారత్ ఆవిష్కరణలు, యువ శక్తికి నిదర్శనంగా సదస్సు
- సెమీ కండక్టర్ల రంగంలో భారత్‌తో కలిసి వస్తున్న ప్రపంచ దేశాలు

న్యూఢిల్లీః భారత్లో తయారయ్యే చిన్న చిప్లను ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పును తీసుకొచ్చే రోజులు అతి త్వరలోనే రానున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగాన్ని ఆలస్యంగా ప్రారభించిన భారత్ను, ఏ దేశం ఆపలేకపోతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. అందుకు అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. దిల్లీలో సెమికాన్-ఇండియా సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.'సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడం సంతోషకరం. భారత్ ఆవిష్కరణలు, యువ శక్తి కూడా సదస్సులో ఉంది. ప్రపంచ దేశాలకు భారత్పై నమ్మకం పెరిగింది. పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్కు ఆదరణ తగ్గలేదు. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు భారత్తో కలిసి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ యాత్రలో దేశానికి కీలక భాగస్వాములున్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ గణనీయ వృద్ధి సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్నా, భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఆర్థిక మందగమనంలోనూ భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది. అన్ని రంగాల్లోనూ భారత్ గణనీయ పురోభివృద్ధి సాధిస్తోంది. భారత్ త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. మేం పెట్టుబడుదారులను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నాం. డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, ట్రస్టెడ్ బై ది వరల్డ్ అనే పేరు త్వరలో ప్రపంచానికి వినిపిస్తుంది' అని ప్రధాని మోదీ అన్నారు.

**'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'** : ఇక భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించేదిశగా వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగంలో ఒకమాట చెబుతారు. చమురు నల్ల బంగారమైతే చిప్ డిజిటల్ డైమండ్. గడిచిన శతాబ్దానికి చమురు రూపమిచ్చింది. చమురు నుంచి వచ్చే పెట్రోల్ ఆధారంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థ హెచ్చుతగ్గులకు గురయ్యేది. కానీ 21వ శతాబ్దం శక్తి చిన్నపాటి చిప్లో ఇమిడిపోయింది. చిప్ చిన్నదే అయినా అందులో ప్రపంచ ప్రగతికి భారీ వేగాన్ని అందించే శక్తి ఉంది. నేడు సెమి కండక్టర్ ప్రపంచ మార్కెట్ విలువ 600బిలియన్ డాలర్లకు చేరింది. రాబోయే కొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్లను అధిగమించనుంది. భారత్ వేగంగా సెమికండక్టర్ రంగంలో ముందుకు సాగుతున్నతీరు చూస్తే ట్రిలియన్ డాలర్ల మార్కెట్ షేర్లో భారత్ వాటా ఎక్కువగా ఉండనుందనే నమ్మకం ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



**ప్రధానికి తొలి మేకిన్‌ఇండియా మైక్రో ప్రాసెసర్ చిప్**

ఇక దిల్లీలో సెమీకాన్ ఇండియా సదస్సు-2025లో కేంద్ర మంత్రి అశ్వీనీ వైష్ణవ్ తొలి 'మేకిన్ ఇండియా మైక్రో ప్రాసెసర్ చిప్'లను ప్రధాని మోదీకి అందించారు. విక్రమ్ 32 బిట్ ప్రాసెసర్, టెస్ట్ చిప్స్ను ఇస్రో సెమీకండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వాహకనౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా చిప్ రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి దీనిని ప్రారంభించారని అశ్వీనీ వైష్ణవ్ తెలిపారు. దీంతో కేవలం మూడున్నర సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అశ్వీనీ వైష్ణవ్, జితిన్ ప్రసాద, దిల్లీ సీఎం రేఖా గుప్తా పాల్గొన్నారు.

# అమెరికా సుంకాలతో ఇరు దేశాలకూ నష్టమే

**యూఎస్ఐఎస్పీఎఫ్ సీఈవో**



వాసింగ్టన్ : భారత్పై అమెరికా సుంకాల వ్యవహారంలో 'అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరం ' అధ్యక్షుడు, సీఈవో ముకేశ్ ఆఘి కీలక వ్యాఖ్యలు చేశారు.అమెరికా విధించిన అసమంజసమైన సుంకాల వల్ల నష్టపోతున్నాయన్నారు. భారత్పై సెకండరీ టారిఫ్లను అనవసరమైనవిగా పేర్కొన్నారు. అయితే.. భారత్ విషయంలో అగ్రరాజ్యంలోని సీఈవోల స్పందన సానుకూలంగానే ఉందని, వారి విశ్వాసం ఎప్పటిలాగే కొనసాగుతోందన్నారు. వారు తమ పెట్టుబడులను తగ్గించడం లేదని చెప్పారు.అమెరికా వస్తువులపై దిగుమతి సుంకాలను సున్నాకు తగ్గించేందుకు భారత్ ముందుకొచ్చిందని ట్రంప్ చేసిన వాదనలపై ముకేశ్ మాట్లాడుతూ.. ట్రంప్ సోషల్ మీడియా పోస్టుల్లో కొన్నింటిలో అసలు విషయమే ఉండకపోవచ్చన్నారు. "ట్రంప్ పోస్టులపై భారత్ ఎప్పుడూ ప్రతికూలంగా స్పందించలేదు. ఆయన పోస్టులకు అనేక కారణాలు ఉన్నాయి. ఒకటి.. ట్రంప్ నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు. మరొకటి.. ఆయనకు తప్పుడు సలహాలు అందుతున్నాయి. భారత్-అమెరికాల మధ్య గత 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన సంబంధాలు.. 25 గంటల్లోనే దెబ్బతింటున్నాయి. ఏదేమైనా ఇరుదేశాలు ఒకదానికొకటి అవసరం కాబట్టి.. నిబద్ధతతో ఉండటం ముఖ్యం" అని వ్యాఖ్యానించారు."చైనా ఎప్పుడూ భారత్ను సమాన భాగస్వామిగా పరిగణించదు. భారత్-చైనా సంబంధాలు దీర్ఘకాలంలో భారత్-అమెరికా సంబంధాల స్థాయిని అందుకుంటాయని అనుకోవడం లేదు. పుతిన్తో ప్రధాని మోదీ భేటీ అన్ని కోణాల నుంచి సముచితమైనదే. మరోవైపు వైట్హౌస్ ప్రతినిధులు.. ముఖ్యంగా ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. భారత్ విషయంలో అజ్ఞానమే దీనికి కారణం. ఇటువంటి వ్యాఖ్యలను విస్మరించాలి. భారతీయులు పరిణతి చెందినవారు. దేశహితం కోసం ఏది అవసరమో అది చేయాలి" అని పేర్కొన్నారు

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

- వెనక్కి తగ్గిన ట్రావెన్కోర్ బోర్డు
- సుప్రీంలో కొత్త అఫిడవిట్ సమర్పించాలని బోర్డు యోచన



తిరువనంత పురం: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో మహిళలను అనుమతించాలనే తన వైఖరి నుంచి ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) వెనక్కి తగ్గుతోంది. శబరిమల ఆచారాలను పరిరక్షిస్తామని, ఈ విషయంపై సుప్రీంకోర్టును ఒప్పించడానికి ప్రయత్నిస్తామని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ వెల్లడించారు. మహిళల ప్రవేశానికి సంబంధించిన పిటిషన్లో న్యాయ నిపుణులతో సంప్రదించిన తర్వాత కొత్త అఫిడవిట్ను అత్యున్నత న్యాయస్థానంలో సమర్పించాలని బోర్డు యోచిస్తోంది. సెప్టెంబరు 20న పంబా నది ఒడ్డున 'గ్లోబల్ అయ్యప్ప సమావేశం' భారీ ఎత్తున నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి వి.ఎన్.వాసవన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ మీడియాతో మాట్లాడారు."మహిళల ప్రవేశ పిటిషన్లో న్యాయ నిపుణులతో సంప్రదించి కొత్త అఫిడవిట్ సమర్పించాలని బోర్డు పరిశీలిస్తోంది. ఈ విషయం ఇప్పుడు సుప్రీం కోర్టు ముందు ఉంది. అందువల్ల ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి ఒక పరిమితి ఉంది. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాతే ఆచారాల వివరాలను ధర్మాసనం ముందు సమర్పిస్తాం" అని ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు పీఎస్. ప్రశాంత్, చెప్పారు అయ్యప్ప ఆచారాలను పరిరక్షిస్తామని దేవస్థానం హామీ ఇస్తే, దానికి సహకరిస్తామని ప్రముఖ సమాజ సంస్థలు ఎన్ఎస్-ఎస్, ఎస్ఎన్డీపీలు ప్రకటించాయి. మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్నందున వీటి మద్దతు పొందడం వీలైనంత వరకు సన్నిహితంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్పైనా విమర్శలు గుప్పించారు బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్. రెండోసారి మోదీ ప్రభుత్వం అధికారం వస్తే శబరిమల ఆచారాలను పరిరక్షించడానికి పార్లమెంట్లో ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారని, ఆ విషయంలో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.సెప్టెంబరు 20న పంబా నది ఒడ్డున 'గ్లోబల్ అయ్యప్ప సమావేశం' భారీఎత్తున నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి వి.ఎన్.వాసవన్ ప్రకటించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులకు మాత్రమే ఇందులో ప్రవేశం ఉంటుంది. కేరళ నుంచి 800మంది, తమిళనాడు నుంచి 500, కర్ణాటక నుంచి 250, తెలుగు రాష్ట్రాల నుంచి 250, అలాగే ఇతర రాష్ట్రాల నుంచి 200, విదేశాల నుంచి 500 మంది రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తుల ఆలోచనలను స్వీకరించడం, ప్రభుత్వం ఆమోదించిన మాస్టర్ ప్లాన్ను వారికి అందించడం, వారి సూచనలు స్వీకరించడం ఈ సమావేశ ప్రాథమిక లక్ష్యాలు. రాబోయే మండలం-మకర విలక్కు సీజన్కు దీనిని ఒక ప్రకటనగా మార్చడం కూడా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం.

**అసలేం జరిగింది?**

శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి, అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు 2018లో తీర్పునిచ్చింది. మహిళలను ఆలయంలోకి ప్రవేశం కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ చాలా చోట్ల నిరసనలు చెలరేగాయి.

# డేంజర్ మార్క్ దాటిన యమునా నది

- 205.80 అడుగులకు పెరిగిన ప్రవాహం
- యమునానది గరిష్ట స్థాయి 205.33 అడుగులు
- 10కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నది ఉగ్రరూపం దాల్చుతోంది. నది ప్రవాహం గంటగంటకు పెరుగుతోంది. ఇప్పటికే డేంజర్ మార్కును దాటి ప్రవహిస్తున్నందున రాజధానికి ముంపు బెడద పొంచి ఉందని అధికారులు తెలిపారు. యమునా నది గరిష్టస్థాయి 205.33 అడుగులు కాగా, ప్రస్తుతం దిల్లీ పాత రైల్వే వంతెన వద్ద 205.80 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది. దీంతో పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

**దిల్లీ- జైపూర్ హైవేపై 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

అధిక వర్షాల కారణంగా హరియాణాలోని గురుగ్రామ్లో రోడ్లపై నీరు భారీగా ప్రవహిస్తోంది. దాదాపు 4 అడుగుల మేర ఎత్తులో నీరు ప్రవహించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సోమవారం కురిసిన వర్షానికి దిల్లీ- జైపూర్ హైవే పై 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వందలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. ట్రాఫిక్ క్లియర్ అయ్యేందుకు సుమారు 3 నుంచి 4 గంటల సమయం పట్టిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. దీంతో ఉద్యోగులు తమ ఇంటి నుంచే విధులు నిర్వర్తించాలని, పాఠశాలలు ఆన్లైన్ తరగతులు నిర్వహించాలని తెలిపారు.

కొండప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు, ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వరదతో దిల్లీలోని యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు జలదిగ్బంధంలో మునిగిపోయాయి. నది ఒడ్డున నివసించే ప్రజలను ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు పడవల ద్వారా ప్రకటనలు చేస్తున్నారు. హరియాణాలోని యమునానగర్లోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి లక్షా 76వేల క్యూసెక్కులు, వజీరాబాద్ బ్యారేజి నుంచి 69వేల 210 క్యూసెక్కులు, ఓఖ్లా బ్యారేజీ నుంచి 73వేల 619 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో యమునా నదిలో ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సాయంత్రానికల్లా యమునా ప్రవాహం 206అడుగులకు చేరుతుందని అంచనా వేశారు. ఇళ్లలోకి నీరు చేరుతుండడంతో నది తీర ప్రాంత ప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోపక్క చాలా చోట్ల రోడ్లు తెగిపోయి రవాణాకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని యమునా నది పై వంతెన నుంచి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం: రేఖా గుప్తా, దిల్లీ సీఎం

మరోవైపు ప్రస్తుత పరిస్థితులపై దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మీడియాతో మాట్లాడారు. పరిస్థితులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించడానికి దిల్లీ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిందని పేర్కొన్నారు. హత్నికుండ్ నుంచి విడుదలయ్యే నీటి వల్ల నగరం మొత్తం వరదల్లో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మరోపక్క మంగళవారం సాయంత్రంలోగా యమునా నది 206 మీటర్ల ఎత్తుకు చేరుకోవచ్చునని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

**వరదలతో రైతన్నల ఆవేదన** : మరో పక్క హరియాణాలోని హథ్నీకుండ్ బ్యారేజీ నుంచి లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో యమునా నది నీటి మట్టం పెరగడంతో నది ఒడ్డున నివాసముంటున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు పంటపొలాల్లోకి చేరడంతో వేల ఎకరాల్లో పంట పొలాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరద బాధిత రాష్ట్రాలకు కేంద్రం మరిన్ని నిధులు కేటాయించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాజకీయాలు చేయవద్దని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నొక్కి చెప్పారు. హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్, హరియాణాల డిమాండ్ల మేరకు ప్రత్యేక ప్యాకేజీని వెంటనే అందించాలని కాంగ్రెస్ చీఫ్ అన్నారు. పంజాబ్లో భారీ వరదలతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్నిరకాల సహాయసహకారాలను అందిస్తుందని పేర్కొన్నారు.



**ఉత్తర భారతదేశంలో వరదల పరిస్థితి బీ** హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మరణించారు. పంజాబ్లో సోమవారం కురిసిన కుండపోత వర్షం సాధారణ జనజీవనాన్ని దెబ్బతీసింది. దీంతో పంజాబ్ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. జమ్ము కశ్మీర్లోని కాత్రా పట్టణంలో భారీ వర్షాల మధ్య, గత మంగళవారం యాత్ర మార్గంలో కొండచరియలు విరిగిపడి 34 మంది మరణించినప్పటి నుంచి మాతా వైష్ణో దేవి మందిరానికి యాత్ర వరుసగా ఏడో రోజు కూడా నిలిపివేశారు.

# భూమికి మరో ముప్పు

- ముంచుకొస్తున్న సౌర తుఫాన్
- పవర్ గ్రిడ్స్, శాటిలైట్స్ పనితీరుపై ప్రభావం పడే అవకాశం



న్యూఢిల్లీ : భూమికి మరో ముప్పు పొంచి ఉంది. నేడు భూమిని తాకనుంది సోలార్ స్ట్రోమ్. ఈ సోలార్ స్ట్రోమ్ కారణంగా పవర్గ్రిడ్స్, శాటిలైట్స్ పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సూర్యుడిపై కరోనాల్ మాస్ ఏజెక్షన్ జరిగినట్టు సైంటిస్టులు గుర్తించారు. ఆగస్టు 30న ఇది జరిగిందని.. ఇప్పుడీ స్ట్రోమ్ స్పేస్లో ప్రయాణిస్తూ వస్తుందన్నారు. ఈ స్ట్రోమ్ నిన్న అర్ధరాత్రి సమయంలో భూమిని తాకే అవకాశం ఉంది. అయితే ఈ ప్రభావం రెండు రోజుల పాటు ఉండే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాస్త సమయం తేడాలోనే సూర్యుడిపై పలు పిఎం ఆర్ లు జరిగినట్టు గుర్తించారు. అందుకే ఈ ప్రభావం ఒకరోజు కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందంటున్నారు.భూమి అయస్కాంత శక్తిపై ప్రభావం పడే అవకాశంఈ సోలార్ స్ట్రోమ్స్ భూమి అయస్కాంత శక్తిపై ప్రభావం చూపుతాయి. సూర్యుడి కరోనా నుంచి వెలువడే కణాలు భూమిపై ఉండే అయస్కాంతావరణంలోని పరమాణువులు, అణువులపై ప్రభావం చూపుతాయి. దీంతో ఆ శక్తితో పనిచేసే వ్యవస్థలు చెల్లాచెదరయ్యే అవకాశం ఉంటుంది. టెలి కమ్యూనికేషన్ వ్యవస్థలు, విద్యుత్ వ్యవస్థ కూడా ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. , రేడియో, శాటిలైట్ కమ్యూనికేషన్స్ దెబ్బతినే అవకాశం కూడా ఉంటుంది.

**ఆకాశంలో అరోరాలు కనిపించే అవకాశం** : సోలార్ స్ట్రోమ్ అనగానే అందరికి 1859లోజరిగిన ఉపద్రవమే గుర్తొస్తుంది. ఆ ఏడాది వచ్చిన సోలార్ స్ట్రోమ్ కారణంగా అన్ని టెలిగ్రాఫ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. ఆకాశంలో అరోరాలు ఏర్పడ్డాయి. దీన్ని బట్టి చెప్పవచ్చు.. భూమి అయస్కాంత వ్యవస్థను సోలార్ స్ట్రోమ్ ఏ రేంజ్లో ప్రభావితం చేస్తుందనేది.హైఅలర్ట్లో పవర్ గ్రిడ్లు, శాటిలైట్ మానిటరింగ్ సెంటర్లు జి2, జి3 క్లాస్ జియో మాగ్నటిక్ స్ట్రోమ్ ఏర్పడే అవకాశం ఉందన్న నాసా .. భూకంపాలను రిక్టర్ స్కేల్పై ఎలాగైతే కొలుస్తారో.. సోలార్ స్ట్రోమ్స్ను కూడా జీ1, జీ2, జీ3, జీ4, జీ5లల్లో కొలుస్తారు. జీ1 అంటే దాని ప్రభావం నామమాత్రమే.. జీ5 అంటే భూమిపై ఉన్న సాంకేతిక వ్యవస్థలకు పెద్ద ఉపద్రవం పొంచి ఉన్నట్టే. అయితే ప్రస్తుతం ఏర్పడే సోలార్ స్ట్రోమ్ జీ2, జీ3లో ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు. ఇప్పటికే హైఅలర్ట్లో పవర్ గ్రిడ్లు, శాటిలైట్ మానిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసిన నిపుణులు.. అంటే ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం లేదంటున్నారు. రాబోయే నెలల్లో మరిన్ని స్ట్రోమ్స్ వస్తాయంటున్న నిపుణులు.. సోలార్ స్ట్రోమ్ కారణంగా ఏర్పడే అరోరాలు అమెరికాలోని పలు రాష్ట్రాల్లో కనిపించనున్నాయి. ఇక ఆసియా దేశాల్లో ఆకాశం క్లియర్గా ఉంటే కనిపించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక స్పేస్ సైంటిస్టులకు వీటిని స్టడీ చేయడానికి అద్భుత అవకాశం అంటున్నారు నిపుణులు.

# అధికారిక నివాసం ఖాళీ చేసిన ధన్‌ఖడ్

## ప్రైవేట్ ఫామ్ హౌస్‌కు మాజీ ఉపరాష్ట్ర పతి



న్యూఢిల్లీ : భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ సోమవారం తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే సౌత్ దిల్లీలో ఛతర్పుర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫామ్హౌస్కు షిఫ్ట్ అయ్యారు. ధన?డ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ఆరు వారాల తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఆయన ఈ నివాసంలో దాదాప 15 నెలలు ఉన్నారు. అయితే మాజీ ఉపరాష్ట్రపతికి టైప్-8 అధికారిక నివాసం కేటాయిస్తారు.సాధారణంగా టైప్-8 బంగ్లాను సీనియర్ కేంద్ర మంత్రులు లేదా జాతీయ పార్టీల అధ్యక్షులకు కేటాయిస్తారు. ఈ నివాసం కేటాయించే వరకు ఆయన తాత్కాలికంగా అక్కడే ఉంటారని అధికారులు ఓ వార్తా సంస్థకు తెలిపారు. కాగా, ప్రస్తుతం ధన?డ్ షిఫ్ట్ అయిన ఫామ్హౌస్ ఐఎన్ఎల్డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా సమాచారం.

**మధ్యలోనే రిటైర్మెంట్** : ఆరోగ్య కారణాలు వల్ల ధన?డ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జులై 21న ప్రకటించారు. అదే రోజు ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటి నుంచి ధన?డ్ ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ దగ్గర్లోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు.ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. ఆయన టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన?డ్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇటీవల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు.

**మాజీ ఉపరాష్ట్రపతికి కల్పించే సౌకర్యాలు** : భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారికి రిటైర్మెంట్ తరువాత పెన్షన్తో పాటు ఉండడానికి బంగ్లా ఇస్తారు. ఇంకా పలు ఇతర **సౌకర్యాలు కూడా కల్పిస్తారు. అవేంటంటే?**

నిబంధనల ప్రకారం, ఉపరాష్ట్రపతిగా 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పనిచేసిన వారికి, రిటైర్మెంట్ అయినా లేదా రాజీనామా చేసినా కూడా పెన్షన్ పొందడానికి అర్హత ఉంటుంది2018 బడ్జెట్లో నిర్ణయించిన విధంగా, భారత ఉపరాష్ట్రపతి జీతం సంవత్సరానికి రూ.48 లక్షలు. దీని ఆధారంగానే మాజీ ఉపరాష్ట్రపతి ధన?డ్కు నెలవారీ పెన్షన్ లభిస్తుందిసాధారణంగా ఉపరాష్ట్రపతి జీతంలో 50-60 శాతాన్ని పెన్షన్గా ఇస్తారు. ఈ లెక్కన ధన?డ్కు రూ.2 లక్షల కంటే ఎక్కువ పెన్షన్ వస్తుంది అలాగే మాజీ ఉపరాష్ట్రపతి ఉండడానికి టైప్-8 ప్రభుత్వ బంగ్లా కేటాయిస్తారు.



"ఆకాంక్ష ఎంత గొప్పదైతే, ఆశయాల ఆకాశం అంత దూరంగా కనిపిస్తుంది."
- కల్పనా చావ్లా



"ఎన్ని సార్లు వెనక్కి వెళ్లినప్పటికీ, చివరికి ముందుకు రావడమే గెలుపు."
- రతన్ టాటా



"మానవుడి కంట కన్నీటి విలువ తెలిసినప్పుడే, మనిషి అయి ఉంటుంది."
- శ్రీ శ్రీ

# ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవల విస్తరణ

- త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి
- ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్‌లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ..
ఐటీ కారిడార్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.
ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.
ప్రైవేట్ వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.
ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు.
ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోచామ్ సౌతర్న్ సెక్టార్ కో చైర్మన్, వర్చుసా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఎదుల, టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మదాల, హెచ్ఆర్ హెడ్, టెక్ మహీంద్రా వినయ్ అగర్వాల్, ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, రాజశేఖర్, సిటీఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కవిత మాట్లాడిన తీరు కార్యకర్తలను బాధించింది

- పార్టీ కార్యకర్తల కంటే పేగుబంధం పెద్దదేమీ కాదు
- కవిత వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్నే కాదు.. ప్రజల్ని కూడా బాధించాయి
- కవిత వెనుక ఎవరో ఉండి నడిపిస్తున్నారు. - సత్యవతి రాథోడ్
- కేసీఆర్ తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తున్నాం



హైదరాబాద్ : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కంటే ఎవరూ పెద్ద వారు కాదనే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ మరోసారి చాటారని వారు పేర్కొన్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, గత మూడు నెలలుగా కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల్లో అసహనానికి దారితీశాయని అన్నారు. "ఈరోజు కేసీఆర్ తీసుకున్న నిర్ణయం స్వాగతించదగ్గది. ముఖ్యంగా మహిళలు కూడా ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తల్లో మనోధైర్యం కోసం కవితను సస్పెండ్ చేశారు. 'పేగుబంధం కంటే పార్టీ ముఖ్యమని కేసీఆర్ చూపించారు' అని పేర్కొన్నారు. అలాగే కవితపై మరింతగా స్పందిస్తూ, "ఆమె వెనుక ఎవరో ఉండి మాట్లాడిస్తున్నట్లు అనిపిస్తుంది. అంతా అవకాశాలు రాకపోవచ్చు కానీ కేసీఆర్ కవితకు ఎన్నో అవకాశాలు ఇచ్చారు. కానీ ఆమె ఆ గుర్తింపును నిలబెట్టుకోలేకపోయింది. పార్టీ కంటే నేను ముఖ్యమనే విధంగా మాట్లాడడం వల్ల కార్యకర్తలు కూడా వినిపించుకోలేరు" అని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కూడా ఇదే తరహాలో వ్యాఖ్యానించారు. "కవిత 'పార్టీ ఉంటే ఎంత, పోతే ఎంత' అని అన్న మాట గుర్తు పెట్టుకోవాలి. పార్టీ ఉంటేనే కవితకు ఎంపీ, ఎమ్మెల్సీ అవకాశాలు వచ్చాయి. నువ్వు కేసీఆర్ను నాన్న అని పిలుస్తావేమో కానీ తెలంగాణ ప్రజలు ఆయనను బాపూగా భావిస్తున్నారు. పార్టీకి ద్రోహం చేసినవారిలో కవిత కూడా ఒకరిగా మిగిలిపోయారు" అని అన్నారు. అలాగే, "కవిత నిన్న మాట్లాడిన మాటలు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చేలా ఉన్నాయి. పార్టీకి వ్యతిరేకంగా ఆజ్యం పోసినట్లే కవిత ప్రవర్తించింది" అని సునీత మండిపడ్డారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని
# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో "మంత్రుల నివాసాల ముట్టడి"

- పోలీసులు విద్యార్థులకు మధ్య తీవ్ర తోపులాట
- విద్యార్థి నాయకుల అరెస్టు, పలువురికి గాయాలు.
- అక్రమంగా అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలింపు
- నిరసనగా రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ జిల్లా కలెక్టరేట్స్ , జిల్లా కేంద్రాల్లో భారీ ప్రదర్శనలకు పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా హైదరాబాద్ లోని "మంత్రుల నివాసాల ముట్టడి" కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ చేసింది. ఈ సందర్భంగా తమ సమస్యలు మంత్రులకు చెప్పేందుకు వెళ్తున్న విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తీవ్ర తోపులాట విద్యార్థులకు, పోలీసులకు మధ్య జరిగింది. ఈ తోపులాటలో విద్యార్థి నాయకులు తీవ్రంగా గాయపడ్డారు, పలువురు దొక్కలను చించి పోలీసులు విద్యార్థి నాయకులపై దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజనీకాంత్ , ఉపాధ్యక్షులు డి.కిరణ్, కె.అశోక్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి సుమారు 8,158 కోట్లు పెండింగ్ ఫీజులు బకాయిలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ఫీజులను విడుదల చేయకపోవడం వల్లన విద్యార్థులు సర్టిఫికేట్స్ యాజమాన్యాలు ఇవ్వడం లేదని ,దీనివల్ల పై చదువులకు వెళ్లలేక పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత 9 నెలలుగా గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయి. వాటిని విడుదల చేయడం లేదన్నారు. కెజిబివిలు, ఎస్సీ గురుకులాలలో యూనిఫామ్, టెక్స్ బుక్స్ పూర్తిస్థాయిలో అందించలేదని పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి గత 20నెలలుగా లేదని, విద్యార్థులు చనిపోయిన, సమస్యలు వచ్చిన కనీసం విద్యారంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, యూనివర్సిటీల నిధుల బకాయిలు, పాఠశాల అభివృద్ధి కోసం మన ఊరు మనబడి బకాయిలు ఇలా సమస్త బకాయిలు విద్యలో ఉన్నాయని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకుని ప్రభుత్వం యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులను వసూళ్లు చేయకుండా నిర్ణయం తీసుకోవాలని, ప్రత్యేక జీ.వో. తీసుకుని రావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులపై పోలీసులు కర్కశంగా వ్యవహరించి దొక్కలను చించివేశారు. అనంతరం బోయినపల్లి, తిరుమల గిరి, బొల్లారం, కార్ఖానా పోలీసు స్టేషన్లకు అరెస్ట్ చేసి తరలించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్తీక్, కె.వై. ప్రణయ్, లెనిన్ గువేరా,అవినాష్, జె.రమేష్,మరియు హైదరాబాద్ జిల్లా నాయకులు శ్రీమాన్, స్టాలిన్, నాగేందర్, ప్రశాంత్, ప్రవీణ్, భరత్, అంజనేయులు, భారత్ నాయకత్వం వహించారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి, దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని తెలిపారు. హైదరాబాద్ మంత్రులు నివాసాల ముట్టడి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, అశోక్, రాష్ట్ర నాయకులు కార్తీక్ ,ప్రణయ్, లెనిన్,అవినాష్, శ్రీకాంత్ తదితరులు అరెస్ట్ చేశారు. అశోక్ రెడ్డి దొక్కాలను చించేశారు. శ్రీకాంత్ కాలికి రక్తం వచ్చేలాగా గాయాలు చేశారు. విద్యార్థులను రోడ్డులాగా ఈడ్చుకుంటూ వెళ్లి పోలీసు వ్యాన్లలో వేశారు. ఈ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని, విద్యార్థులు గోస వినేవారు లేరని దుయ్యబట్టారు. ఫీజులను విడుదల చేసే వరకు, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే భవిష్యత్ పోరాటాలను ఉదృతం చేస్తామని అశోక్ రెడ్డి హెచ్చరించారు.

## మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అవకతవకలపై ఈడీ చర్యలు




హైదరాబాద్: మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అవకతవకలపై ఈడీ చర్యలకు ఉపక్రమించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలోని రూ.1.1 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేసింది. బ్యాంకు మాజీ ఎండీ, సీఈవో ఉమేష్ చంద్ అసావా కుమారుడు రోహిత్ అసావా పేరిట ఈ ఆస్తులు ఉన్నాయి. రుణాల కోసం 2, 4శాతం కమిషన్ వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ గుర్తించింది. మాజీ ఛైర్మన్ రమేష్ కుమార్ బంగ్, ఉమేష్ చంద్ అసావా, పురుషోత్తం దాస్ మందానపై ఇప్పటికే ఎఫ్ఐఆర్లు కూడా నమోదయ్యాయి. అక్రమాసుల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ జరిగినట్టు ఈడీ భావిస్తోంది. ఈ మేరకు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

# ప్రజా పోరాట యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి

### సురవరం సంస్మరణ సభలో పలువురు వ్యక్తలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిత్య అధ్యాయన శీలుడు, మార్క్సిస్ట్ ఉపాధ్యాయులు, ప్రజా పోరాట యోధ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని పలువురు వ్యక్తలు కొనియాడారు. సుధాకర్‌రెడ్డి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని నివాళ్లు అర్పించారు. దేశంలో నెలకొన్న ఫాసిస్టు ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టులంతా ఐక్యం కావాలని కోరుకుంటున్న తరుణంలో దానిని ముందుండి నడిపించాల్సిన నాయకుడైన సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికంగా దూరం కావడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్, బంజారా హిల్స్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో మంగళవారం కమ్యూనిస్టు దిగ్గజం, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సభ్యులు, కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సిపిఐ ఆధ్వర్యం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాపరెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి బి.వి.విజయలక్ష్మి, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఎన్.వి.సత్యనారాయణ, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య, రిటైర్ట్ జడ్జి కాంతయ్య, వ్యవసాయ శాస్త్రవేత్త అప్పారావు, తెలంగాణ రచయిత సంఘం కార్యదర్శి నాళేశ్వరం శంకరం, ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసఫ్, శ్రామిక మహిళా ఫోరం అధ్యక్షురాలు ప్రేమ పావని, రావి ప్రతిభా, శ్రీనివాస్ నాయుడు, టి.సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో సురవరం సుధాకర్‌రెడ్డి అగ్రగణ్యుడని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రజలతో మమేకమై అవిశ్రాంత ఉద్యమాలను నిర్మించారని తెలిపారు. ఆయనలేని లోటు కమ్యూనిస్టు పార్టీకి తీర్చలేదని పేర్కొన్నారు. కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫాసిస్టు ధోరణులను ముందే పసిగట్టిన మొట్ట మొదటి వ్యక్తి సురవరం సుధాకర్‌రెడ్డి అని అన్నారు. ఫాసిస్టు విధానాలపై కమ్యూనిస్టు నాయకులు, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంలో పాటు వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నిర్వహించారని తెలిపారు. విద్యార్థి యువజన నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు ఉద్యమ గొప్ప నేత అని కొనియాడారు. సుధాకర్‌రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రావి నారాయణరెడ్డి ఆడిటోరియం ప్రాంగణంలో సుధాకర్‌రెడ్డి పేరుతో స్మారక హాల్‌ను ఏర్పాటు చేయాలని, ఇందుకు ట్రస్ట్ సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి జీవితాంతం ప్రజల పక్షమే తన ఊపిరిగా జీవించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులుగా నల్లగొండజిల్లాకు కృష్ణా జలాల తరలింపు ద్వారా ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ సురవరంసుధాకర్‌రెడ్డిలోని సద్గుణాలలో కొన్నైనా అలవరించుకొని ఆచరించడం ఆయనకు మన ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. 1975రాజకీయ శిక్షణ తరగతుల్లో సుధాకర్‌రెడ్డి ఇచ్చిన క్లాస్ తన జీవితంలో చెరగని ముద్ర వేసిందన్నారు. ఆయన వ్యక్తిత్వం, జీవితం, ఉద్యమం క్రియాశీల మార్గదర్శకత్వం తనకు ఆదర్శమని పేర్కొన్నారు. మృదువైన స్వభావం ఉన్న కమ్యూనిస్టు యోధుడు.. ఆత్మీయత ప్రతిరూపం ఓ అమృత హృదయుడు.. నిండు జీవితం గడిపిన ఎర్రసేనా నాయకుడా %%.ఎర్రదనం వందనాలు అందుకో లాల్ సలామ్%% అంటూ స్మృతి గీతంతో నివాళ్లు అర్పించారు. శంకరం మాట్లాడుతూ ఈ కల్లోల సమాజంలో మన కలలను చరిత్రగా చేసిన కల్లోల మేఘం సురవరం సుధాకర్‌రెడ్డి అని అన్నారు. మహాసముద్రమైన సురవరం సుధాకర్‌రెడ్డి ఈ సమయంలో ఆవిరై పోయ్యారని, కాని సముద్రంలోని ఉన్న నీరు మాత్రం మనందరిలో ఉంటూ మన కన్నుపాపాల మధ్య వెచ్చని నీరుగా జీవిస్తారని భావిస్తున్నామన్నారు.

## అల్లు అరవింద్‌కు రాంచందర్ రావు పరామర్శ

### ఆయన తల్లి మృతిపై ప్రగాఢ సానుభూతి



హైదరాబాద్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మంగళవారం సినీ నిర్మాత అల్లు అరవింద్ ను ఆయన నివాసంలో పరామర్శించారు. అల్లు అరవింద్ గారి తల్లి, దివంగత అల్లు కనకరత్నమ్మ మరణంపై రాంచందర్ రావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి , మెగాస్టార్ చిరంజీవి కూడా పాల్గొన్నారు.

## నారాయణి గో సేవా సదన్‌కు స్టీల్ ప్లేట్లు అందజేసిన అరుణ ఫోటో స్టూడియో యజమాని నిమ్మల సతీష్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని బర్కత్ పుర అరుణ ఫోటో స్టూడియో యజమాని నిమ్మల సతీష్ విజ్ఞప్తి చేశారు. మూసారాంబాగ్ శాలివాహన నగర్ లోని నారాయణి గో సేవా సదన్‌కు సతీష్ తనవంతుగా 100 స్టీల్ ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లే పరిస్థితుల్లో ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం చేయరాదని సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం చేయడం ద్వారా క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడతారన్నారు. అన్నదానాలను అందరూ స్టీల్ ప్లేట్లను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణి గో సేవా సదన్ నిర్వాహకులు అమన్ సోని, డిపి తివారి, మోహన్ బాబు, సజ్జన్ దాగా, పవన్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై నేడు తెలంగాణ మీడియా అకాడమి వర్క్‌షాప్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వర్క్‌షాప్ %-% టూల్స్ అండ్ టెక్నిక్స్" శిక్షణ కార్యక్రమం నేడు బుధవారం ఉదయం 10 గంటలకు నాంపల్లి, మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాప్ లో జర్నలిజం రంగానికి సంబంధించిన ఆధునిక టూల్స్, టెక్నిక్స్, వృత్తిపరమైన నైపుణ్యాలపై నిపుణులు సవివరంగా మార్గదర్శనం చేయనున్నారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. ఇంకా ఈ వర్క్ షాప్ మొదటగా హైదరాబాద్‌కు చెందిన జర్నలిస్టులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగల జర్నలిస్టులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులు మాత్రమే హాజరు కావాలని, నమోదు చేయని వారు ఈ కార్యక్రమంలో పాల్గొనరాదని వివరించారు. మీడియా అకాడమీ తరపున జర్నలిస్టులకు అందజేస్తున్న ఈ శిక్షణ వర్క్‌షాప్ లో పాల్గొని, జర్నలిజం రంగంలోని నూతన పరిజ్ఞానం పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల
# సన్నాహకాలు ప్రారంభం

- ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితా
- ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల సమాచారం
- సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లోకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవనధార కేసీఆర్‌ని బద్నామ్ చేసేందుకు
# పిసి ఘోష్ కమిషన్ నివేదిక

- ఘోష్ కమిషన్ పైన అగ్నిజ్వాలలై భగ్గుమన్న గులాబీ దండు
- బీఆర్ఎస్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవన ధార అని అయితే కేసీఆర్ ని బద్నామ్ చేసేందుకు పిసి ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చినట్లు కనిపిస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఆరోపించారు. తన మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో పి. సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలతో, నల్ల జెండాలతో ధర్నా, నిరసన తెలియజేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని గులాబీ దండు ఆ సందర్భంగా అగ్గి జ్వాలలై భగ్గుమంటున్నారని తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు.. వాడెవడు వీడెవడు కెసిఆర్ కు అడ్డెవడు ,ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు, కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలి నశించాలి అంటూ నిరసన నినాదాలు తో బాలాపూర్ చౌరస్తా గులాబీ శ్రేణుల ఆగ్రహ జ్వాలల నిరసనలతో దద్దరిల్లిపోయిందని ఆమె తెలియ జేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు. నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని సబిత ఇంద్రారెడ్డి విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పేపర్ ఘోష్ కమిషన్ కాదు, పీ సీసీ కమిషన్ అని సబిత ఇంద్రా రెడ్డి ఎద్దేవా చేశారు. జూరాలలో కౌరవులు గెలిచారు, కానీ యుద్ధంలో పాండవులు గెలిచారు,...కేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివి లేని తనానికి నిదర్శనమని తెలియజేస్తూ వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే,..కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్ లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం. అని, వీటన్నింటి సమాహారం కాళేశ్వరం అని కాంగ్రెస్ పార్టీ నేతలు తెలుసుకోవాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అని కొనియాడారు. ఇలాంటి ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టును నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి అని అన్నారు.

## కారు పార్టీలో

# కార్చిచ్చు

### హరీష్, సంతోష్ లపై కవిత హాట్ కామెంట్లు
### కాళేశ్వరం అవినీతి అనకొండలంటూ వ్యాఖ్యలు
### సిబిఐకి కేసు వెళ్లటం పై ఆందోళనలు
### పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటంటూ నిర్వేదం



**గులాబీదళమంతా బతుకమ్మలా నెత్తిన పెట్టుకున్న కవితమ్మ పొలిటికల్ సిరీస్ కంటిన్యూ అవుతోంది...! ఓవైపు లెటర్ లీక్... మరోవైపు చిట్చాట్ టాక్తో థ్రిల్లర్తో కూడా పొలిటికల్ డ్రామా నడుస్తోంది..! కవిత ఎపిసోడ్లో కుటుంబ విభేదాలు, నాయకత్వ అంశాలను పక్కనపెడితే.. . కారుపార్టీలో కవిత కల్లోలం ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు..! పార్టీలో పరిస్థితులు బాలేవంటూ అధినేత కేసీఆర్కు లేఖ రాసి సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ కవిత.. చిట్చాట్ల పేరుతో పొలిటికల్ సెన్సేషన్గా మారిపోయారు. రోజురోజుకు డోస్ పెంచుతూ తెలంగాణ ప్రజలకు పక్కా పొలిటికల్ థ్రిల్లర్ చూపిస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి కుట్ర అంటూ నెక్స్ట్ లెవల్ కామెంట్స్ చేయడం ఓ ఎత్తయితే ఇప్పుడు హరీష్ రావు పరివారం టార్గెట్గా ఇప్పుడు రాజకీయ రచ్చ లేపుతుండటం తెలంగాణ రాజకీయాలలో సంచలనం అవుతోంది.**

బీఆర్ఎస్లో నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు ముదిరి పాకాన పడ్డాయా? ఆ పార్టీ నుంచి ఇప్పటికే ఎమ్మెల్యేలు క్రమంగా జారుకుంటున్నారు మరోవైపు అంతర్గత కలహాలతో నేతలు వీధిన పడుతుం డటంతో ఇదేదో ఆగని మండలు రగిలినట్టే కనిపిస్తున్నాయ న్నది ఆ పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు? మరి నేతల మధ్య చిచ్చుపెట్టిందెవరు? బీఆర్ఎస్ కీలక నేతలా? లేక అంతర్గత కలహాలా ఇవే ప్రశ్నలు తెలంగాణ ప్రజలను వెంటాడుతున్నాయి. అయితే కవిత తాజా స్టేట్మెంట్లు చూస్తే కారు పార్టీలో అంతర్గత కలహాలు తారా స్థాయికి చేరాయన్నది వాస్తవంగా కనిపిస్తోంది. ద్వితీయ శ్రేణి నేతల్లో కొంతమంది ఇప్పటికే అసంతృప్తితో రగిలిపోతున్నారు. కొంతమంది పార్టీలో ప్రాధాన్యం దక్కకపోగా, అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోందని బాహాటంగానే వెల్లడిస్తున్నారు. పార్టీకోసం పనిచేసిన వాళ్లను, ఉద్యమకారులను విస్మరిస్తున్నారంటూ కవిత ఆగ్రహావే శాలను వెల్లగక్కుతునే అసలు పార్టీలో జరుగుతున్న తతంగం, పాలించినన్నాళ్లు జరిగిన అవినీతి కేసీఆర్ దృష్టికి రానివ్వకుండా కొందరు పరదాలు కప్పేసారంటూ ఆగ్రహావేసాలు వ్యక్తం చేయటం కొసమెరుపైంది.

## కమలంలో కారు విలీనం రగడ

అంతెందుకు ఆ మధ్య ఓ టివి చానల్ కు ఇచ్చిన చిట్చాట్ బిఆర్ ఎస్ రాజకీయాలలో రచ్చలేపిందన్నదీ వాస్తవమని ఆ పార్టీ శ్రేణులే అంగీకరిస్తున్నాయి.. బీజేపీ తో పొత్తు పెట్టుకుని బాగుపడిన పార్టీలు చరిత్రలో లేవం టునే . బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునే ప్రసక్తే లేదంటుంటూ రంకెలేసారు. . తన కంటూ ప్రత్యేకంగా జెండా-అజెండా లాంటివి ఏంలేవన్న ఆమె.. పార్టీని కాపాడుకోవడమే తన ఎజెండా అంటూనే బీజేపీ కూడా తమకు శత్రువేనని, పరోక్షంగా లిక్కర్ కేసులో తన అరెస్టుకు కారణమైన కమలం పార్టీ వైపు బీఆర్ఎస్ అసలు చూడొద్దంటున్నారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్, బీజేపీ కలిసి పనిచేశాయని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ గులాబీ-కమలం రెండూ ఒకటేనని.. ఆ రెండుపార్టీలు ఢిల్లీలో ఫ్రెండ్స్ అన్న విషయం కవిత కామెంట్స్తో మరోసారి క్లారిటీ వచ్చినట్టయ్యిందని టిఆర్ ఎస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించి, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరి మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం ఆడించే వారు వారే.. ఆడే వారు వారే అంటూ చేసిన కామెంట్లు సర్వత్రా చర్చకు దారి తీసిన విషయం విదితమే.

## కష్టాల పాలు చేస్తున్న కాళేశ్వరం

కేసీఆర్ మానస పుత్రి కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎష్ పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టిందన్నది చేదు నిజం. కాళే శ్వరం కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్ రావు హై కోర్టును ఆశ్రయించారు. విచారణకు స్వీకరించిన న్యాయస్థానంకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత నివేదికను కోర్టుకు సమర్పిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక కోసమే అన్నట్టు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేత కేసీఆర్ గైర్హాజర వ్వటం అధికార పక్షానికి మరింత ఊతం ఇచ్చినట్టయ్యిందన్నదీ అంగీక రించాల్సిన నిజం . దీనిపై చర్చించాల్సిన బాధ్యతను ప్రధానంగా ఇరిగేష న్ మాజీ మినిస్టర్ హరీశ్ రావుకు అప్పగించినా, ఆయన వాదనలు సభలో తేలిపోయినట్టు కనిపించాయన్నది గులాబీ దండే చెపుతున్న మాట. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం కమిషన్ నివే దికను వినిపించడంతో పాటు లోపాలను, డిజైనింగ్, ఇంజినీరింగ్ వైఫల్యాలను ఎండగ ట్టడం తో పాటు హరీష్ని సైతం డిఫెన్స్ లో నెట్టేసినట్టే కనిపించింది. మరి సభకు కేసీఆర్ హాజరైన పక్షంలో ప్రభుత్వం రేవంత్ రెడ్డి మరింత దూకుడుగా వ్యవహరించేవారన్నది సత్యం.



## అంది వచ్చిన అవకాశం తన్నేసుకున్న కేసీఆర్

నిజానికి కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ 600 పేజీల నివేదికను సమర్పించింది. ఇందులో 60 పేజీలకు బ్రీఫ్ చేసి మరో నివేదికను కూడా అధికారులతో కూడిన కమిటీ సిద్ధం చేసింది, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డిజైనింగ్, ఇంజినీరింగ్, నిర్మాణ లోపాలున్నాయని నివేదికలో పే ర్కొనటంతో పాటు . ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు ఈ ప్రోజెక్టుకు తానే డిజైన్ చేసి నట్టు పదే పదే చెప్పిన కేసీఆర్.. కమిషన్ ముందు మాత్రం తప్పును ఇంజినీర్ల మీదకు నెట్టేయటంతో కథ మొత్తం మారిపోయినట్టే ఓ దశలో కనిపించింది. . అటు ఇంజినీర్లు మాత్రం అంతా కేసీఆర్ చెప్పినట్టే చేశామని అఫిడవిట్లు ఇవ్వడంతో పాటు కమిషన్ కు వాంగ్మూలాలు కూడా ఇచ్చారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు, నిర్మాణ సంస్థలు, ఇంజినీర్లను విచారించి కమిషన్ అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపించేలా నివేదిక ప్రభుత్వానికి ఇచ్చింది. కనీసం వీటిపై సమాధానం చెప్పుకొనేం దుకైనా కమిషన్ రిపోర్టును విభేదించి, డిజైనింగ్ను. ఇంజినీరింగ్ను, నిర్మాణ నాణ్యతను సమ ర్థించుకునేందుకూ కేసీఆర్ సభకు హాజరై కాళేశ్వరం కమిషన్ నివేదిక లోచిపాలను ఎత్తి చూపాల్సి ఉన్నా... కాళేశ్వరం ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ అయిన కేసీఆర్ అసెంబ్లీకి హాజరవ్వకంఉడా అంది వచ్చిన అవకాశాన్ని పోగొటటంటు కోవటం రేవంత్ సర్కారు కు అం దెవ చ్చి బిఆర్ఎస్ ప్రాకరులో జరిగిన అవి తి అంటూ లు అంశాలపై చర్చించి చివరికి దీనిపై మరింత లోతైన విచారణ కోసం బంతి సిబిఐ కోర్టులోకి నెట్టేసిందనిపిస్తోంది.

## తాజాగా కవిత జోరు ఆరోపణలు

ఇక కవిత తాజా ప్రహసనాన్ని మరిత లోతుగా చూస్తే... నిన్నమొన్నటి వరకు కాళేశ్వరంపైనే అందరిలోనూ ఉత్కంఠ వాతావరణం కనిపించగా, తాజాగా కవిత చేసిన కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీశాయని చెప్పక తప్పదు. ఏకంగా ఆమె ఈసారి, తన మేనమామ మాజీ మంత్రి హరీశ్రావును టార్గెట్ చేసి మాట్లాడడంతో ఒక్కసారిగా పార్టీలో అలజడి చెలరేగింది. హరీశ్రావు, సంతోష్రావులు అవినీతి అనకొండలంటూ, కేసీఆర్ వెంటే ఉంటూ వారు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ చేసిన తీవ్ర విమర్శలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశాలయ్యాయి. . వీరి కారణంగానే ఇప్పుడు కేసీఆర్ సీబీఐ విచారణ ఎదుర్కోవలసి వస్తున్నదంటూ ఘాటు వ్యాఖ్యలు పార్టీలో మరో ముసలానికి కారణమయ్యేలా కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటన ముగించుకొని నేరుగా హైదరాబాద్ చేరుకున్న కవిత వెనువెంటనే మీడియా సమావేశం పెట్టమరీ. కాళేశ్వరం అవినీతిలో హరీశ్రావు పాత్ర లేదా? అని ప్రశ్నించడంతో శాసనసభ వేదికపై హరీష్ రావు చేసిన వాదనలన్నీ అబద్ధమా..? కవిత చెప్పిన మాటలు నిజమా..? అనే అనుమానాలు అందరిలో మొదలయ్యాయి. మరోవైపు అసలైన అవినీతిపరులు మాజీమంత్రి హరీశ్రావు, మాజీ ఎంపీ సంతోష్రావు అని.. వీరి మీద ఎందుకు విచారణ చేపట్టరంటూ ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించడం.. ఆమె ఆరోపణలకు బలాన్ని చేకూర్చినట్లయ్యింది. దీంతో ఈ విషయంలో బీఆర్ఎస్ ఇరుకున పడిందని చెప్పక తప్పదు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై కవిత మాట్లాడడంతో బీఆర్ఎస్ నేతలు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు ఆదేశించి, 24 గంటలైనా గడవక ముందే కవిత ఈ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపుతున్నాయనిబబపార్టీ వర్గాల మాట.

## హరీశ్, సంతోష్ లే దెయ్యాలా?

పార్టీలో కొన్ని రోజులుగా తనపై కుట్ర జరుగుతున్నదని, దీనంతటికి హరీశ్రావు, సంతోష్రావు కారణమంటూ కవిత ఒక్కసారిగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటనకు వెళ్లిన సందర్భంలో కవిత తన తండ్రికి రాసిన లేఖ లీక్ అయింది. ఆ అంశంపైన కవిత సీరియస్ అయ్యారు. అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే ఎయిర్పోర్టులోనే మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాల ం ఉన్నాయంటూ కామెంట్ చేశారు. వారి కారణంగానే పార్టీ ఓడిపోవాల్సి వచ్చిందంటూ చెప్పారు. అయితే ఆమె ఎప్పుడూ కూడా వారి పేర్లు బయటపెట్టలేదు. అయితే ఇప్పుడు ఆమె ఆ దెయ్యాల పేర్లను వెల్లడించారు. హరీశ్రావు, సంతోష్రావును టార్గెట్ చేస్తూ మాట్లాడారు. కేసీఆర్ పై అవినీతి మరక రావడానికి వీరిద్దరే కారణమంటూ మాట్లాడారు.

## మౌనం దేనికి సంకేతం

ఒక ఈ మధ్య డైలాగ్ వార్ నెక్స్ట్ లెవల్కి వెళ్లింది. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైలెంట్గా ఉండటాన్ని పలువురు నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మౌనం వెనుక కారణమేంటి? వీరికి తెలిసే ఈ రచ్చ జరుగుతుందా? లేక తెర వెనుక నుంచి చేయిస్తున్నారా? అన్న ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.నార్మల్గా అయితే ఆ తరహా రచ్చ ప్రాంతీయ పార్టీల్లో పెద్దగా ఉండదన్నది కొందరి నేతల మాట. ఈ విధంగా ఏ పార్టీలోనూ చూడలేదని అంటున్నారు. బహుశా.. గులాబీ కీలక నేతల వ్యవహారశైలే దీనికి కారణమన్న వాదనలూ లేకపోలేదు. ఇన్నాళ్లు గుట్టుగా వ్యవహరించిన కారు పార్టీ.. పరువు పోతున్నా, ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? బీఆర్ఎస్లో ఇలాంటి కలహాలు వీరితో ఆగుతాయా? ఇంకా కంటిన్యూ అవుతుందా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.మరి కవిత ఇంకెలాంటి కామెంట్స్ చేస్తారో.. ఆమెపై బిఆర్ ఎస్ అధిఇష్టానం చర్యలు తీసుకుంటారా? ఆమెను కారు పార్టీ అంత ఈజీగా వదులుకుంటుందా..? లేదంటే పొమ్మన లేకుండానే పొగ బెడుతోందా..? అన్న విషయం మరికొద్దిరోజులు ఆగితే గాని తెలియదు.

**ఎం.రామ్ గోపాల్**
**హైదరాబాద్**



## పార్టీ ఉన్నా ఒకటే.. లేకున్నా ఒకటే..

తన తండ్రిపై సీబీఐ విచారణ చేపట్టే వరకూ వచ్చిందంటే పార్టీ ఉన్నా ఒకటే.. లేకున్నా ఒకటేనంటూ కవిత వ్యాఖ్యానించారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగానూ క్యాడర్లో చర్చకు దారితీశాయి. అటు హరీశ్రావు, సంతోష్రావుపై సంచలన వ్యాఖ్యలు చేసిన కవిత.. పార్టీ విషయంలోనూ ఈ తరహా వ్యాఖ్యలు చేయడాన్ని క్యాడర్ జీర్ణించుకోలేకపోతోంది. అధినేత కుమార్తె అయి ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని పార్టీ నేతలు తప్పుపడుతున్నారు. సోమవారం ఉదయం నుంచి కాళేశ్వరంపై సీబీఐ విచారణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగగా.. సాయంత్రం కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారి, క్యాడర్ను అయోమయానికి గురిచేశాయి.

# టీమిండియా ఓపెనర్ ఎంపికపై ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు



ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో టీమిండియా ఓపెనర్ ఎవరన్నది? ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. ఒక ఓపెనర్గా అభిషేక్ శర్మ ఖాయం కాగా.. మరో స్థానం కోసం శుబ్మన్ గిల్, సంజూ శాంసన్ మధ్య పోటీ నెలకొంది.గత 12 నెలలుగా సంజూ భారత జట్టుకు ఓపెనర్ గా ఉన్నాడు. అయితే టీ20ల్లో గిల్కు విశ్రాంతి ఇవ్వడంతోనే ఓపెనర్గా శాంసన్కు అవకాశం లభించింది. ఇప్పుడు గిల్ టీ20 జట్టులోకి తిరిగి రావడంతో శాంసన్ పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు. శాంసన్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్లో ఉన్నప్పటికి తుది జట్టు కూర్పులో పక్కన పెట్టే అవకాశముంది. ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ కేరళ వికెట్ కీపర్ బ్యాటర్కు మిడిలార్డర్లో మంచి రికార్డు లేదు. దీంతో అతడి స్థానంలో జితేష్ శర్మకు చోటు దక్కే సూచనలు కన్పిస్తున్నాయి.జితేష్ ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శలను చేశాడు. అతడు ఫినిషర్గా, వికెట్ కీపర్గా సేవలను అందించగలడు. అతడి వైపే టీమ్ మెనెజ్మెంట్ మొగ్గు చూపే ఛాన్స్ ఉంది. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియాకప్కు భారత తుది జట్టులో సంజూకు చోటు దక్కడం కష్టమేనని పఠాన్ అభిప్రాయపడ్డాడు."సంజూ శాంసన్ ఓపెనర్గా బాగా రాణించాడు. కానీ అతడి స్థిరత్వంపై అందరికి సందేహం ఉంది. ఎందుకంటే అతడు చేస్తే సెంచరీలు చేస్తాడు లేదా చీప్గా ఔట్ అవుతాడు. బంగ్లాదేశ్ సిరీస్లో అద్భుతంగా రాణించిన సంజూ.. ఇంగ్లండ్పై పూర్తిగా తేలిపోయాడు. ఒక ఓపెనర్గా అభిషేక్ శర్మ ఖాయం కాగా.. మరో స్థానం కోసం శుబ్మన్ గిల్, సంజూ శాంసన్ మధ్య పోటీ నెలకొంది.గత 12 నెలలుగా సంజూ భారత జట్టుకు ఓపెనర్ గా ఉన్నాడు. అయితే టీ20ల్లో గిల్కు విశ్రాంతి ఇవ్వడంతోనే ఓపెనర్గా శాంసన్కు అవకాశం లభించింది. ఇప్పుడు గిల్ టీ20 జట్టులోకి తిరిగి రావడంతో శాంసన్ పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు. శాంసన్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్లో ఉన్నప్పటికి తుది జట్టు కూర్పులో పక్కన పెట్టే అవకాశముంది.అయితే ప్లేయింగ్ ఎలెవన్లో అభిషేక్ శర్మ స్థానానికి ఎటువంటి ఢోకా లేదు. ఈ కేరళ వికెట్ కీపర్ బ్యాటర్కు మిడిలార్డర్లో మంచి రికార్డు లేదు. దీంతో అతడి స్థానంలో జితేష్ శర్మకు చోటు అభిషేక్ అద్భుతమైన స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. బౌలింగ్ కూడా చేయగలడు. అభిషేక్తో కలిసి శుబ్మన్ గిల్ ఇన్నింగ్స్ను ప్రారంభించే అవకాశముంది. ప్రస్తుతం బీసీసీఐ ఆల్ఫార్మాట్ కెప్టెన్ కోసం వెతుకుతోంది.అందుకే గిల్ ఏడాది తర్వాత అనూహ్యంగా టీ20 సెటాప్లోకి వచ్చాడు. కాబట్టి తుది జట్టులో గిల్కు అవకాశమిచ్చేందుకు సంజూను పక్కన పెట్టచ్చు. అప్పటికి శాంసన్ను ఆడించాలంటే ఐదో స్థానంలో బ్యాటింగ్కు పంపాలి.ఒకవేళ అదే జరిగితే జితేష్ శర్మ బెంచ్కు పరిమితవ్వాల్సిందే. అయితే సంజూను మిడిలార్డర్లో ఆడించి టీమ్ మెనెజ్మెంట్ రిస్క్ తీసుకుంటుందో లేదో వేచి చూడాలి" అని సోనీ స్పోర్ట్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పేర్కొన్నాడు.

# బ్యాడ్మింటన్ కేవలం ఆట కాదు, జీవిత పాఠం

- సవాళ్లను ఎదుర్కొనేలా స్ఫూర్తిని నింపే ఉత్తమ గురువు
- గ్లోబల్ స్పోర్ట్స్ హబ్గా తెలంగాణ
- యోనెక్స్-సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2025 ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

బ్యాడ్మింటన్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని, జీవితానికి ఎన్నో పాఠాలను నేర్పే ఉత్తమ గురువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలోని హార్ట్ఫుల్నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. అలాంటి గొప్ప క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని కేవలం పాయింట్ల కోసం మాత్రమే కాకుండా, దేశం కోసం ఆడాలని యువ క్రీడాకారులకు సూచించారు. మీ క్రమశిక్షణే అసలైన కోచ్ అని, నిరంతర పరిశ్రమే అసలైన స్పాన్సర్ అని, ఆత్మ విశ్వాసం, గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి గెలవాలనే పట్టుదలే మీ అసలైన బలం అని వారికి మార్గ నిర్దేశం చేశారు. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు మా




ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అత్యుత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల ప్రపంచ స్థాయి సౌకర్యాలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, బీఏటీ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



### కజకిస్తాన్పై గోల్స్ వర్షం
# సూపర్లో భారత్ దూసుకెళ్లింది

- భారత హాకీ జట్టు కజకిస్తాన్పై15-0 భారీ గెలుపు
- లీగ్ దశలో అజేయంగా నిలిచి 'సూపర్-4'కు అర్హత
- గోల్స్ వర్షం కురిపించిన భారత ఆటగాళ్లు

రాజ్గిర్ (బిహార్): తొలి రెండు లీగ్ మ్యాచ్లో ఒక్కో గోల్ తేడాతో నెగ్గిన భారత హాకీ జట్టు... చివరి లీగ్ మ్యాచ్లో మాత్రం చెలరేగిపోయింది. ఆసియా కప్ పురుషుల హాకీ టోర్నీలో భాగంగా... కజకిస్తాన్ జట్టుతో సోమవారం జరిగిన పూల్ 'ఎ' ఆఖరి మ్యాచ్లో హర్మన్ప్రీత్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు 15-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్లో భారత్ తరఫున ఎనిమిది మంది ఆటగాళ్లు గోల్స్ చేశారు. టీమిండియా సగటున నాలుగు నిమిషాలకు ఒక్కో గోల్ సాధించడం విశేషం. లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్లోనూ గెలిచి టీమిండియా అజేయంగా నిలిచింది. తొమ్మిది పాయింట్లతో పూల్ 'ఎ'లో అగ్రస్థానం పొందిన భారత బృందం 'సూపర్%-%4' సెమీఫైనల్ దశకు అర్హత సాధించింది. అంతర్జాతీయస్థాయిలో తొలిసారి కజకిస్తాన్తో పోటీపడ్డ భారత్ ప్రత్యర్థి జట్టుపై ఎడతెరిపిలేని దాడులు నిర్వహించి హడలెత్తించింది. ఐదో నిమిషంలో భారత్ నుంచి తొలి గోల్ నమోదుకాగా... మ్యాచ్ ముగియడానికి మరో నిమిషం వరకు ఈ గోల్స్ వేట కొనసాగింది. భారత్ తరఫున అభిషేక్ (5వ, 8వ, 20వ, 59వ నిమిషాల్లో) అత్యధికంగా నాలుగు గోల్స్ చేశాడు. సుఖ్జీత్ సింగ్ (15వ, 32వ, 38వ నిమిషాల్లో), జుగ్రాజ్ సింగ్ (24వ, 31వ, 47వ నిమిషాల్లో) మూడు గోల్స్ చొప్పున సాధించారు. కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ (26వ నిమిషంలో), అమిత్ రోహిదాస్ (29వ నిమిషంలో), రాజిందర్ సింగ్ (32వ నిమిషంలో), సంజయ్ (54వ నిమిషంలో), దిల్ప్రీత్ సింగ్ (55వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. భారత జట్టుకు 13 పెనాల్టీ కార్నర్లు, 2 పెనాల్టీ స్ట్రోక్లు లభించాయి. 13 పెనాల్టీ కార్నర్లలో కేవలం నాలుగింటిని మాత్రమే భారత ఆటగాళ్లు గోల్స్గా మలిచారు. లేదంటే భారత్ ఖాతాలో మరిన్ని గోల్స్ చేరేవి. కజకిస్తాన్ జట్టు తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్లను వృథా చేసుకుంది.

**చైనా ముందుక :** పూల్ 'ఎ'లో భాగంగా చైనా, జపాన్ జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ 2-2తో 'డ్రా'గా ముగిసింది. చైనా, జపాన్ జట్లు నాలుగు పాయింట్లతో సమంగా నిలిచినా... గోల్స్ అంతరంలో జపాన్ను (6 గోల్స్) వెనక్కి నెట్టిన చైనా (11 గోల్స్) జట్టుకు 'సూపర్4' బెర్త్ దక్కింది. పూల్ 'బి' నుంచి డిఫెండింగ్ చాంపియన్ దక్షిణ కొరియా, మలేసియా జట్లు కూడా 'సూపర్-4' దశకు అర్హత పొందాయి. నేడు విశ్రాంతి దినం. బుధవారం నుంచి భారత్, కొరియా, చైనా, మలేసియా జట్ల మధ్య 'సూపర్%-4' దశ మ్యాచ్లు మొదలవుతాయి. బుధవారం జరిగే మ్యాచ్లో దక్షిణ కొరియాతో భారత్ (రాత్రి గం. 7:30 నుంచి), మలేసియాతో చైనా (సాయంత్రం గం. 5 నుంచి) తలపడతాయి.

# ప్రీమియర్ లీగ్ రికార్డు : లివర్పూల్ ముందంజ

ఇంగ్లీష్ సాకర్ - మరియు ముఖ్యంగా లివర్పూల్ - వేసవి బదిలీ విండోలో అపూర్వమైన రీతిలో దాని ఆర్థిక కండరాలను వంచింది, ఇది యూరోపియన్ ఆటలో పెరుగుతున్న అసమతుల్యతను అలాగే ఆటగాడి శక్తి తరలింపును పొందడంలో కలిగి ఉన్న ప్రభావాన్ని హైలైట్ చేసింది. బదిలీ మార్కెట్లో గత రెండు నెలల నుండి మనం నేర్చుకున్నది ఇక్కడ ఉంది: పోటీ యొక్క భారీ దేశీయ మరియు అంతర్జాతీయ ప్రసార ఒప్పందాల కారణంగా సాటిలేని ఖర్చు శక్తితో ఆజ్యం పోసిన ప్రీమియర్ లీగ్లోని 20 క్లబ్లు వేసవి విండోలో ఆటగాళ్లపై రికార్డు స్థాయిలో వి4 బిలియన్లను వెచ్చించాయి. ఆ వ్యయం యూరప్లోని ఇతర నాలుగు అగ్ర లీగ్లైన స్పెయిన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ - కలిపి కంటే ఎక్కువ. మునుపటి సింగిల్-విండో రికార్డు ఖర్చు 2023లో 2.36 బిలియన్ పౌండ్లు (ఇప్పుడు 3.2 బిలియన్లు).మరిన్ని సందర్భోచితంగా, ట్రాన్స్ఫర్మార్క్ట్ గణాంకాల ప్రకారం, ప్రీమియర్ లీగ్ యొక్క నికర ఖర్చు 1.75 బిలియన్లు, ఇటలీ (100 మిలియన్లు) మరియు స్పెయిన్ (60 మిలియన్లు) తో పోలిస్తే. ఫ్రాన్స్ మరియు జర్మనీ కూడా లాభాలను తిరిగి ఇచ్చాయి.2021లో సూపర్ లీగ్ను ప్రారంభించడానికి యూరప్లోని అగ్రశ్రేణి క్లబ్లు చేసిన ప్రయత్నం 48 గంటల్లోనే కుప్పకూలింది. బహుశా ఇప్పటికే ఒకటి ఉండవచ్చు - దీనిని ప్రీమియర్ లీగ్ అంటారు.ప్రీమియర్ లీగ్లో అపూర్వమైన ఖర్చులో ముందున్నది లివర్పూల్, దీని 570 మిలియన్ వ్యయం సింగిల్ విండోలో ఒక క్లబ్ ఇప్పటివరకు చేసిన అతిపెద్ద వ్యయం.ఇంగ్లీష్ ఛాంపియన్లు బ్రిటిష్ బదిలీ రికార్డును రెండుసార్లు బద్దలు కొట్టారు - మొదట జర్మన్ ప్లేమేకర్ ఫ్లోరియన్ విర్ట్జ్ కోసం మరియు తరువాత గడువు రోజున స్వీడన్ స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్ న్యూకాజిల్ నుండి 170 మిలియన్లకు చేరినప్పుడు, అతను సాకర్ చరిత్రలో నాల్గవ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు.లివర్పూల్ ఇంత దారుణమైన ఖర్చును భరించగలిగింది ఎందుకంటే క్లబ్ గత వేసవిలో ఒకే ఒక ఆటగాడిని - ఫెడెరికో చిసాను 10 మిలియన్ పౌండ్లకు (13.2 మిలియన్లు) కొనుగోలు చేసింది - ఆర్నే స్లాట్ తన మొదటి సీజన్లో ప్రీమియర్ లీగ్ను గెలుచుకోవడానికి జుర్గెన్ క్లోప్ ఇచ్చిన జట్టుపై ఆధారపడటంతో %వి%50 మిలియన్లకు పైగా నికర లాభం ఆర్జించింది.ఈ వేసవిలో, రెడ్స్ అమ్మకాల నుండి కూడా దాదాపు %వి%250 మిలియన్లను అందుకుంది. కాగితంపై వారి సంతకాలు బలంగా కనిపిస్తున్నప్పటికీ, ఆటగాళ్లకు డబ్బు తిరిగి పొందే వారి సామర్థ్యం కూడా అంతే ఆకట్టుకుంటుంది. అందుకే, వారు తరచుగా బెయిల్-అవుట్ కోసం సౌదీ అరేబియా వైపు చూశారు, డార్విన్ నూనెజ్ అక్కడికి వెళ్లిన తాజా వ్యక్తి.కొంతమంది ఆటగాళ్ళు పాతకాలపు బదిలీ అభ్యర్థన చేయడానికి బదులుగా - ఇన్స్టాగ్రామ్ స్టోరీలను ఉపయోగించి - తమ క్లబ్ల పట్ల తమ అసంతృప్తిని ప్రదర్శించడానికి ముందంజ వేసిన వేసవి అది.లివర్పూల్కు వెళ్లాలని ఆందోళన చేస్తున్నప్పుడు న్యూకాజిల్లో సమర్థవంతంగా సమ్మె చేసిన ఇసాక్ యొక్క వ్యూహం అదే. న్యూకాజిల్ తన స్టార్ ఆటగాళ్లలో ఒకరిని సవాలు చేస్తూ ధైర్యంగా మరియు అరుదైన ప్రకటనతో బహిరంగంగా వెళ్ళిన ఇసాక్ను ఎదుర్కొంది, కానీ చివరికి లొంగిపోయింది.విస్సా అదే విధానాన్ని ఉపయోగించింది, వారాల తరబడి జట్టులో శిక్షణ పొందకపోవడంతో బదిలీ విండో మూసివేయడానికి ఒక రోజు ముందు బ్రెంట్ఫోర్డ్తో తన అసంతృప్తి గురించి పోస్ట్ చేసింది. న్యూకాజిల్లో ఇసాక్ స్థానంలో అతను గడువు రోజున ఆలస్యంగా తన తరలింపును పొందాడు.ఉదాహరణకు, క్రిస్టల్ ప్యాలెస్ కెప్టెన్ మార్క్ గుయెహి వైఖరితో పోల్చితే, అతను లివర్పూల్కు వెళ్లాలని తన హృదయాన్ని దృఢంగా ఉంచుకుని, రెడ్స్ నుండి బిడ్ విషయంగా ఉండగా తన జట్టు కోసం ఆడుతూనే ఉన్నాడు. ప్యాలెస్కు ప్రత్యామ్నాయం దొరకకపోవడంతో గుయెహి అక్కడే ఉన్నాడు - ఈ ప్రక్రియలో అభిమానుల నుండి గౌరవం పొందే అవకాశం ఉంది.ఇంగ్లీష్ సాకర్ యొక్క రన్అవే ఆదాయం యూరోపియన్ క్లబ్ పోటీలలో వేగవంతం కానున్న ఒక ధోరణి.ప్రీమియర్ లీగ్ ఛాంపియన్స్ లీగ్ యొక్క 36-జట్ల లైనప్లో రికార్డు స్థాయిలో ఆరు జట్లను కలిగి ఉంది, గత సీజన్లో 17వ స్థానంలో ఉన్న టోటెన్హామ్ యూరోపా లీగ్ను గెలుచుకోవడం ద్వారా ఇది సహాయపడింది.ఆ ఆరు జట్లు వాస్తవికంగా దాదాపు 600



మిలియన్ యూరోల (698 మిలియన్లు) సమిష్టిగా ప్రైజ్ మనీని సంపాదించాలని ఆశించవచ్చు - ఇది 23 వేర్వేరు దేశాల నుండి 36 క్లబ్లలో పంచుకోబడే రెండవ-స్థాయి యూరోపా లీగ్ యొక్క మొత్తం బహుమతి నిధి కంటే ఎక్కువ. వాటిలో ఆస్టన్ విల్లా మరియు నాటింగ్హామ్ ఫారెస్ట్ ఇంగ్లాండ్కు ఎక్కువ నగదును తిరిగి తీసుకువెళతాయి. ఛాంపియన్స్ లీగ్లో సంపద అంతరం ఇప్పటికే భారీగా ఉంది.ఈ ఆఫ్ సీజన్లో లివర్పూల్ చెల్లించిన ఆరవ అత్యధిక బదిలీ రుసుము - ఇటాలియన్ టీనేజర్ జియోవన్నీ లియోని బ్యాక్ డిఫెండర్ 31 మిలియన్ యూరోలు (36 మిలియన్లు) - దాని ఛాంపియన్స్ లీగ్ ప్రత్యర్థులలో ఒకరైన అజర్బైజాన్కు చెందిన ఖరాబాగ్ గత సంవత్సరం నివేదించబడిన మొత్తం ఆదాయం కంటే ఎక్కువ. యూనియన్ సెయింట్-గిల్లోయిస్ మరియు స్లావియా ప్రేగ్ తమ దేశీయ లీగ్ టైటిళ్లను గెలుచుకోవడం ద్వారా ఛాంపియన్స్ లీగ్కు నేరుగా అర్హత సాధించాయి మరియు తదనుగుణంగా వారి ఆఫ్ సీజన్ వ్యాపారాన్ని ప్లాన్ చేసుకోవచ్చు.

అయినప్పటికీ, యూనియన్ ఆటగాళ్ల వ్యాపారంపై 50 మిలియన్ యూరోలు (58 మిలియన్లు) లాభాన్ని ఆర్జించింది మరియు దాని అతిపెద్ద కొనుగోలు ఒలింపిజా ల్జుబ్లాజానాకు చెందిన ఆస్ట్రియా వింగర్ రౌల్ ఫ్లోరుజ్ కోసం కేవలం 5 మిలియన్ యూరోలు (5.8 మిలియన్లు).స్లావియా ప్రేగ్ 25 మిలియన్ యూరోలు (%వి%29 మిలియన్లు) లాభాన్ని ఆర్జించింది, డచ్ క్లబ్ ట్వెంటే నుండి చెక్ మిడ్ఫీల్డర్ మిచల్ సాడిలెక్కు అత్యధిక రుసుము 3.5 మిలియన్ యూరోలు (4 మిలియన్లు) చెల్లించబడింది.అదే పోటీ, భిన్నమైన ఆర్థిక ప్రపంచం.ప్రీమియర్ లీగ్కి రెక్స్హామ్ జట్టు ప్రయాణం మందగించే సూచనలు కనిపించడం లేదు - బదిలీ విండోలో దాని లావాదేవీలు దానికి రుజువు.వెల్ష్ క్లబ్ ఈ వేసవిలో కొత్త ఆటగాళ్ల కోసం %వి%40 మిలియన్లు ఖర్చు చేసింది, క్రూరమైన హడావిడిలో దాని బదిలీ రికార్డును పదేపదే బద్దలు కొట్టింది

### డ్రీమ్11 ఔట్
# టీమిండియా జెర్సీ స్పాన్సర్ కోసం బీసీసీఐ కొత్త టెండర్లు




టీమిండియా జెర్సీ స్పాన్సర్షిప్ నుంచి ఫ్యాంటసీ గేమ్ ఫ్లాట్ ఫామ్ డ్రీమ్ 11 తప్పుకొన్న సంగతి తెలిసిందే. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్లైన్ గేమింగ్ బిల్లు-2025కు పార్లమెంట్ ఆమోదం తెలపడంతో డ్రీమ్ 11 ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆసియాకప్ టోర్నీలో ప్రధాన స్పాన్సర్షిప్ లేకుండానే భారత జట్టు ఆడనుంది. అయితే ఈ ఏడాది అక్టోబర్లో వెస్టిండీస్తో జరిగే టెస్టు సిరీస్ సమయానికి మాత్రం టీమిండియాకు కొత్త స్పాన్సర్ను బీసీసీఐ తీసుకురానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం టీమిండియా స్పాన్సర్ షిప్ కోసం భారత క్రికెట్ బోర్డు టెండర్లను అహ్వానించింది.

ఇందుకోసం ఆసక్తి ఉన్న కంపెనీలు సెప్టెంబర్ 16 లోపు తమ ధరఖాస్తు చేసుకోవాలని బీసీసీఐ డెడ్లైన్ విధించింది. బిడ్డింగ్లో పాల్గొనే కంపెనీలు ఐఈఓఐ కింద రూ. 5,90,000(నాన్ రిఫండబుల్) ధరఖాస్తు రుసుము చెల్లించాలి.

అంతేకాకుండా ధరఖాస్తు చేసే కంపెనీల వార్షిక టర్నోవర్ కనిష్టంగా రూ.300 కోట్లు అయినా ఉండాలని నిబంధనను బీసీసీఐ విధించింది. వీటితో పాటు స్పాన్సర్షిప్ కోసం దరఖాస్తు చేసుకునే కంపెనీలకు పలు మార్గదర్శకాలను బోర్డు జారీ చేసింది.

**స్పాన్సర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునే కంపెనీలకు మార్గదర్శకాలు ఇవే..**

1.అథ్లెటిజర్, స్పోర్ట్స్వేర్ తయారీదారులు ధరఖాస్తు చేయకూడదు.
2.బ్యాంకులు, ఆర్థిక సేవలను అందించే సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలకు అవకాశం లేదు.
3.శీతల పానీయాలు తాయారు చేసే కంపెనీలకూ ఛాన్స్ లేదు.
4.కంపెనీలు ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్, గాంబ్లింగ్తో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎలాంటి సంబంధం కలిగి ఉండకూడదు. ఆన్లైన్ గేమింగ్ బిల్లు 2025కు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లఘించకూడదు
5.క్రిప్టో ట్రేడింగ్, క్రిప్టో ఎక్చేంజ్, క్రిప్టో టోకెన్స్కు సంబంధించిన వ్యాపార కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉండకూడదు.

### జొకోవిచ్ దూసుకెళ్తున్నాడు
# యూఎస్ ఓపెన్ క్వార్టర్లో దుమ్ము దులిపిన సెర్బియా లెజెండ్



టెన్నిస్ చరిత్రలోనే అత్యధిక గ్రాండ్స్లామ్ సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్గా అవతరించేందుకు ప్రయత్నిస్తున్న సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ మరో అడుగు ముందుకు వేశాడు. టెన్నిస్ సీజన్ చివరి గ్రాండ్స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్లో ఈ మాజీ చాంపియన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గత ఏడాది మూడో రౌండ్లోనే ఇంటిముఖం పట్టిన ఏడో సీడ్ ఈసారి మాత్రం సాధికారిక ఆటతో టైటిల్పై గురి పెట్టాడు. గ్రాండ్స్లామ్ టోర్నీల్లో ఓవరాల్గా 64వ సారి క్వార్టర్ ఫైనల్ దశకు అర్హత సాధించిన జొకోవిచ్... యూఎస్ ఓపెన్లో 14వ సారి ఈ ఘనత సాధించాడు. ఈ క్రమంలో 38 ఏళ్ల జొకోవిచ్ ఒకే ఏడాది అన్ని గ్రాండ్స్లామ్ టోర్నీల్లోనూ (ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) కనీసం క్వార్టర్ ఫైనల్ చేరిన అతి పెద్ద వయస్కుడిగా కొత్త రికార్డు నెలకొల్పాడు. న్యూయార్క్: కెరీర్లో 19వ సారి యూఎస్ ఓపెన్ గ్రాండ్స్లామ్ టోర్నీలో ఆడుతున్న సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఒక్కో అడ్డంకిని అధిగమిస్తూ దూసుకెళ్తున్నాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఏడో సీడ్ జొకోవిచ్ 6-3, 6-3, 6-2తో జాన్ లెనార్డ్ స్ట్రఫ్ (జర్మనీ)పై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. 1 గంట 49 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్లో జొకోవిచ్కు ఏ దశలోనూ ఇబ్బంది ఎదురుకాలేదు. 12 ఏస్లతో అదరగొట్టిన జొకోవిచ్ ఒక్క డబుల్ ఫాల్ట్ కూడా చేయకపోవడం విశేషం.నెట్ వద్దకు 18 సార్లు దూసుకొచ్చిన అతను 15 సార్లు పాయింట్లు గెలిచాడు. తన సర్వీస్ను ఒకసారి చేజార్చుకున్న మాజీ చాంపియన్ ప్రత్యర్థి సర్వీస్ను ఆరుసార్లు బ్రేక్ చేశాడు. 33 విన్నర్స్ కొట్టిన జొకోవిచ్ కేవలం 20 అనవసర తప్పిదాలు చేశాడు. మరోవైపు జాన్ లెనార్డ్ ఆరు డబుల్ ఫాల్ట్లు, 32 అనవసర తప్పిదాలతో డీలా పడ్డాడు. 'ఈ టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్లో ఇదే నా అత్యుత్తమ ప్రదర్శన. ఇదే జోరును మున్ముందు కొనసాగిస్తానని నమ్మకంతో ఉన్నా' అని నాలుగుసార్లు యూఎస్ ఓపెన్ టైటిల్ సాధించి, ఆరుసార్లు రన్నరప్గా నిలిచిన జొకోవిచ్ వ్యాఖ్యానించాడు.ఇక క్వార్టర్ ఫైనల్లో నాలుగో సీడ్, గత ఏడాది రన్నరప్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)తో జొకోవిచ్ తలపడతాడు. ప్రిక్వార్టర్ ఫైనల్స్లో టేలర్ ఫ్రిట్జ్ 6-4, 6-3, 6-3తో టొమాస్ మఖచ్ (చెక్ రిపబ్లిక్)పై నెగ్గాడు. ప్రపంచ రెండో ర్యాంకర్ అల్కరాజ్ (స్పెయిన్), ఎనిమిదో సీడ్ అలెక్స్ డిమినార్ (ఆస్ట్రేలియా) కూడా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్లో అల్కరాజ్ 7-6 (7/3), 6-3, 6-4తో ఆర్థర్ రిండర్నీచ్ (ఫ్రాన్స్)పై, డిమినార్ 6%-3, 6-2, 6-1తో లియాండ్రో రీడి (స్విట్జర్లాండ్)పై నెగ్గారు. రిబాకినాకు షాక్ మహిళల సింగిల్స్ విభాగంలో తొమ్మిదో సీడ్ రిబాకినా (కజకిస్తాన్) ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగింది. ప్రపంచ 60వ ర్యాంకర్, 2023 వింబుల్డన్ చాంపియన్ మర్కెటా వొంద్రుసోవా (చెక్ రిపబ్లిక్) 6-4, 5-7, 6-2తో 2022 వింబుల్డన్ విజేత, ప్రపంచ 10వ ర్యాంకర్ రిబాకినాను ఓడించి ఈ టోర్నీలో రెండోసారి క్వార్టర్ ఫైనల్ చేరుకుంది. 1 గంట 51 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో వొంద్రుసోవా 13 ఏస్లు సంధించడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్ను ఐదుసార్లు బ్రేక్ చేసింది.మరోవైపు ప్రపంచ నంబర్వన్, డిఫెండింగ్ చాంపియన్ సబలెంకా (బెలారస్), బార్బరా క్రెజికోవా (చెక్ రిపబ్లిక్) కూడా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్లో సబలెంకా 6-1, 6-4తో క్రిస్టినా బుక్సా (స్పెయిన్)పై, క్రెజికోవా 1-6, 7-6 (15/13), 6-3తో టేలర్ టౌన్సెండ్ (అమెరికా)పై గెలుపొందారు. టౌన్సెండ్తో జరిగిన మ్యాచ్లో క్రెజికోవా రెండో సెట్లో ఏకంగా 8 మ్యాచ్ పాయింట్లను కాచుకొని గట్టెక్కడం విశేషం. క్వార్టర్ ఫైనల్స్లో వొంద్రుసోవాతో సబలెంకా క్రెజికోవాతో జెస్సికా పెగూలా (అమెరికా) తలపడతారు.

### పట్నాను కంగుతినిపించిన యూపీ
# గుజరాత్ను చిత్తు చేసిన పుణేరి



విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో యూపీ యోధాస్ జోరు పెంచుతోంది. ఈ సీజన్లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం జరిగిన మ్యాచ్లో యూపీ 34-31తో మూడుసార్లు చాంపియన్ అయిన పట్నా పైరేట్స్ను కంగుతినిపించింది. ఆట ఆరంభంలో పైరేట్స్ పైచేయి కనబరిచింది. మొదటి పది నిమిషాలైతే చకచకా పాయింట్లు రాబట్టిన పట్నా 7-6తో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత యూపీ యోధాస్ ఆటగాళ్లు సమష్టిగా రాణించడంతో పట్నా వెనుకబడింది. రెయిడర్లలో గగన్ గౌడ 7 పాయింట్లు తెచ్చిపెట్టాడు. మిగతా వారిలో భవాని రాజ్పుత్, శివమ్ చెరో 5 పాయింట్లు చేశారు. డిఫెండర్లలో కెప్టెన్ సుమిత్, అశు సింగ్ తలా 5 పాయింట్లు సాధించారు. పట్నా పైరేట్స్ జట్టులో రెయిడర్లు అయాన్ (9) మణిందర్ సింగ్ (7) రాణించారు. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో మాజీ చాంపియన్ పుణేరి పల్టన్ 41-19తో గుజరాత్ జెయంట్స్పై అలవోక విజయం సాధించింది.

# 'ఘాటి' అనుష్క గారి కెరీర్ లో మరో ఐకానిక్ అవుతుంది- డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి



క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. %ఖఎ% క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఘాటి లాంటి అడ్వెంచర్స్ స్క్రిప్ట్ రాయడానికి మోటివేషన్ ఏమిటి?**

నా ప్రతి సినిమా ఒక అడ్వెంచర్ లాంటిదే. ఘాటి విషయానికొస్తే డాక్టర్ చింతకింద శ్రీని వాసరావు గొప్ప రచయిత. ఆయన రచనలు అద్భుతంగా ఉంటాయి. మా కంపెనీలో 'అరేబి యన్ కడలి' వెబ్ సిరీస్ కి కథ మాటలు రాశారు. వేరే కథల గురించి చర్చించుకున్నప్పుడు ఘాటి ఆలోచన చెప్పారు. ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లో శిలావతి గాంజా రకం పెరుగుతుంది. దానికోసం ఒక వ్యవస్థ పని చేస్తుం టుంది. వాటిని మోయడానికి కొంతమంది కూలీలు ఉంటారు. వారిని ఘాటీలని పిలుస్తారు. వాళ్ళ నేపథ్యం గురించి చెప్పినప్పుడు చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. 30 పేజీల కథగా రాశారు. చాలా నచ్చింది. దాన్ని డెవలప్ చేయడం మొదలు పెట్టాను. లొకేషన్ కోసం తూర్పు కనుమలకు వెళ్లాను. అదంతా ఒక కొత్త ప్రపంచం. జీవన శైలి అంతా కొత్తగా ఉంది. ఒక కొత్త ప్రపంచం, కల్చర్ ని చూపించే ఆస్కారం వుండటంతో ఘాటీ మొదలుపెట్టాం.

**ఈ కథ నాయికి ప్రధానంగానే పుట్టిందా?**

నాయికి ప్రధానంగానే గానే పుట్టింది. వేదం తర్వాత స్వీటీతో మరో సినిమా చేయాలని ఆలోచన ఎప్పటి నుంచో ఉండేది. సరోజ చాలా గొప్ప పాత్ర. ఆ పాత్రని కొనసాగించాలని ఆలోచన కూడా జరిగింది. అయితే ఆర్గానిక్ గా ఉండే ఒక కథ కోసం ఎదురుచూస్తున్నప్పుడు ఘాటి వచ్చింది. ఇందులో శీలావతి క్యారెక్టర్ అనుష్క గారి గ్రేస్, యాటిట్యూడ్, సూపర్ స్టార్ డమ్ కి పర్ఫెక్ట్ యాప్ట్.

**శీలావతి క్యారెక్టర్ ఫిక్షనలా?**

అవును. ఘాటి కథ పూర్తిగా ఫిక్షనల్. గంజాయి అనేది ఒక సోషల్ ఇష్యూ. ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే అవన్నీ దాటి గంజాయి అనేది సమాజంలోకి వస్తుంది. సర్వైవల్ కోసం చేసినా పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఐడెంటిటీ, సర్వైవల్ థీమ్స్ తో వస్తున్న సినిమా ఇది. సామాజిక సమస్యల మీద ప్రభుత్వాలే కాకుండా పౌరులందరూ పోరాడాలి. ఈ సినిమా కమర్షియల్ యాక్షన్‌తో స్వీటీ కోసం చేసిన ఒక బిగ్ స్కేల్ మూవీ. మనందరం ఎదుర్కొంటున్న ఒక సమస్య నిర్మూలనకి ఊతమిస్తుంది కానీ గ్లోరీఫై చేసేలా ఉండదు. ఇది చాలా కాంప్లెక్స్ స్టోరీ. చాలా తీవ్రమైన భావోద్వేగాలు ఉంటాయి. ఈ కథని చాలా అందంగా, సినిమాటిక్ గా అన్ని జాగ్రత్తలు తీసుకుని చెప్పడం జరిగింది.

**ఈ కథని యాక్షన్ జానర్ లో చెప్పడానికి కారణం?**

ఘాటి కథని యాక్షన్ తో చెబితేనే ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితులు అలాంటివి. చాలా తీవ్రమైన పాత్రలు, చాలా తీవ్రమైన భావోద్వేగాలతో ఉంటాయి. యాక్షన్ సీక్వెన్స్ లో ఆ ఎమోషన్ కనిపిస్తుంది. ఎమోషన్స్, పెర్ఫార్మెన్స్, లొకేషన్స్ పరంగా లార్జెస్ట్ కాన్వాస్ ఉన్న సినిమా ఇది.

**విక్రమ్ ప్రభుని తీసుకోవడానికి కారణం?**

దేశిరాజు క్యారెక్టర్‌ని రాస్తున్నప్పుడే విక్రమ్ ప్రభుని ఊహించుకున్నాను. ఆయన ఫిల్మోగ్రఫీ అంతా చూశాను. ఈ క్యారెక్టర్‌కి ఆయన పర్ఫెక్ట్. దేశి రాజు చాలా స్వచ్ఛమైన క్యారెక్టర్. ఒక సమూహానికి నాయకుడు లాంటి పాత్ర. అద్భుతంగా నటించారు.

# స్ట్రీమింగ్‌కి రెడీ అయిన 'కన్నప్ప'



డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద డివైన్ బ్లాక్ బస్టర్‌గా 'కన్నప్ప' నిలిచింది. థియేటర్లలో దూసుకుపోయిన ఈ 'కన్నప్ప' చిత్రం ప్రస్తుతం ఓటీటీలోకి రాబోతోంది. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చారిత్రక చిత్రం ఇక సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 'కన్నప్ప' చిత్రం విష్ణు మంచు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. తిన్నడు పాత్రలో ఓ గిరిజన యోధుడిగా ఆయన పోషించిన పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మించగా.. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ అద్భుతంగా తెరకెక్కించారు. న్యూజిలాండ్ లోని అందమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలిచింది. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, మోహన్‌లాల్, అర్పిత్ రాంకా, ప్రీతి ముకుందన్ వంటి తారాగణం కీలక పాత్రల్లో నటించారు. ఇక ప్రభాస్, అక్షయ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించడం వల్ల ఈ చిత్రం మరింత ఆకర్షణీయంగా మారింది. వీరి స్పెషల్ అప్పియరెన్స్ సినిమాను అందరి దగ్గరకు తీసుకు వెళ్లింది. కాజల్ అగర్వాల్, మధుబాలా ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. విష్ణు మంచు కుమారుడు అవ్రామ్ మంచు నటుడిగా అరంగేట్రం చేయడం, అతని కుమార్తెలు అరియానా, వివియానా ఓ పాటలో నటించడంతో మరింత స్పెషల్‌గా మారింది. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందరి హృదయాల్ని తాకింది. 'శివా శివా శంకరా' అనే పాట దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచింది.

# సిసు: రోడ్ టు రివెంజ్ ట్రైలర్ రిలీజ్

సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా తమ రాబోయే యాక్షన్ థ్రిల్లర్ 'సిసు: రోడ్ టు రివెంజ్' తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది. సిసు సిరీస్‌లో ఈ చిత్రం మరో ఘట్టం, మొదటి భాగం SISU' బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన తర్వాత వస్తోంది. ఈ చిత్రం 2025 నవంబర్ 21న భారతదేశ వ్యాప్తంగా ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది. తన కుటుంబాన్ని యుద్ధంలో క్రూరంగా హతమార్చిన ఇంటికి తిరిగి వచ్చిన "చావని తిరస్కరించే మనిషి" (జోర్మా టొమ్మిలా) ఆ ఇంటిని కూల్చి, ట్రక్‌లో లోడ్ చేసి, సురక్షితమైన చోట తిరిగి నిర్మించాలనే సంకల్పంతో బయలుదేరుతాడు. అయితే అతని కుటుంబాన్ని చంపిన




రెడ్ ఆర్మీ కమాండర్ (డోంట్ బ్రీత్ ఫేమ్ స్టీఫెన్ లాంగ్) తిరిగి వచ్చి పని పూర్తి చేయా లని చూస్తాడు. ఆ తర్వాత జరిగేది ఉత్కంఠభరితమైన, కన్ను పండించే యాక్షన్ సన్నివేశాలతో నిండిన క్రాస్-కంట్రీ చేజ్ ఇది ప్రాణాంతక మైన పోరాటంగా మారుతుంది. జాల్మారి హెలాండర్ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైక్ గూడ్రిడ్జ్, పెట్రి జోకిరాంటా నిర్మిం చారు. జోర్మా టొమ్మిలా, రిచర్డ్ బ్రేక్, స్టీఫెన్ లాంగ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు.

# 'ఓజీ' పోస్టర్, గ్లింప్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, 'ఓజీ' చిత్ర బృందం అభిమానులకు డబుల్ బొనాంజా ఇచ్చింది. అద్భుతమైన కొత్త పోస్టర్ తో పాటు, "HBD OG - LOVE OMI" పేరుతో ఓ సంచలనాత్మక గ్లింప్స్ ను విడుదల చేసింది. వింటేజ్ లుక్ లో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్ గా కనిపిస్తున్న పోస్టర్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఈ పోస్టర్ రాకతో సామాజిక మాధ్యమాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌ను ఈ తరహా లుక్‌లో చూసి చాలా కాలం అయిందని అభిమానులు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను ఇంత శక్తివంతమైన, ఆకర్షణీయమైన శైలిలో చూపించినందుకు అభిమానులు, సినీ ప్రేమికులు.. దర్శకుడు సుజీత్ మరియు డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఓజీ' అనే టైటిల్ కి తగ్గట్టుగానే పోస్టర్ కూడా ఎంతో శక్తివంతంగా ఉంది. పవన్ కళ్యాణ్ అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్ర బృందం "HBD OG - LOVE OMI" అనే గ్లింప్స్‌ను విడదల చేసింది. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మొదటి నుండి 'ఓజీ'పై అంచనాలు భారీగానే ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌ను గంభీరమైన అవతారంలో చూపించిన హంగ్రీ చీతా గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు "HBD OG - LOVE OMI" గ్లింప్స్ సినిమా యొక్క మరో విస్ఫోటన కోణాన్ని వెల్లడిస్తుంది. తాజా గ్లింప్స్ లో ఇమ్రాన్ హష్మీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పవన్ కళ్యాణ్‌ని ఢీ కొట్టే బలమైన పాత్రలో ఆయన కనువిందు చేయనున్నారు. 'ఓజీ' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటి దాకా విడుదలైన ప్రతి పోస్టర్, గ్లింప్స్, పాటలు కట్టిపడేశాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా 'ఓజీ' కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ లుక్, అద్భుతమైన విజువల్స్, సంగీతం, సంభాషణలు ఇలా ప్రతి అంశం సినిమాపై అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేస్తున్నాయి. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు.

# త్వరలో 'పెద్ది' ఫస్ట్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ పెద్ది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్ చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ ఇప్పుడు ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న పెద్ది ఫస్ట్ సింగిల్



త్వరలో రాబోతున్నట్లు అనౌన్స్ చేశారు. రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన, ఏఆర్ రహ్మాన్ స్టూడియోలో వున్న ఫోటోని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పెద్ది కోసం ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఆడియన్స్, ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే సాంగ్స్ ని రెడీ చేశారు. ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న పాన్ ఇండియా గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

# "లిటిల్ హార్ట్స్"ను ప్రేక్షకులంతా రిలేట్ చేసుకుంటారు- హీరోయిన్ శివానీ నాగరం

"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మా తలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు హీరోయిన్ శివానీ నాగరం.

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి నా చిన్నప్పటి స్నేహితుడు. ఆయన ద్వారా "లిటిల్ హార్ట్స్" ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. మంచి స్టోరీ ఉంది, విను అని సింజిత్ చెప్పాడు. డైరెక్టర్ సాయి మార్తాండ్ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్ గా అనిపించింది. ప్రతి క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు బాగా నచ్చింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత కొన్ని ఆఫర్స్ వచ్చాయి. కానీ సెలెక్టివ్ గా వెళ్లాలని వెయిట్ చేశాను. సినిమాను థియేటర్ దాకా వెళ్లి చూడాలంటే అందులో మంచి కంటెంట్ ఉండటం లేదు. అలా కంటెంట్ ఉన్న మూవీ చేయాలనే టైమ్ తీసుకున్నా.

అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో లవ్ స్టోరీతో పాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. "లిటిల్ హార్ట్స్" లో అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజ్ డేస్ లో ఉండే ఫన్‌తో సాగుతుంది. లవ్ స్టోరీ ఉన్నా, అందులో ఎమోషనల్ ఎలిమెంట్స్ ఉండవు.

"లిటిల్ హార్ట్స్"లో కాత్యాయని అనే క్యారెక్టర్ లో నటించాను. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమవలేదు. కాత్యాయని క్యారెక్టర్ ప్రేక్షకులు తమతో తాము పోల్చుకునేలా ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ చూస్తుంటే మీకు మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి. మేమూ ఇలాగే ఉండేవాళ్లం అనిపిస్తుంది.

కాత్యాయని క్యారెక్టర్ నా లైఫ్ లో కూడా రిలేటబుల్ గా ఉంది. నేనూ కాలేజ్ లో యావరేజ్ స్టూడెంట్ నే. స్టూడెంట్ లైఫ్ లో మనం చేసిన పనులన్నీ "లిటిల్ హార్ట్స్" చూస్తుంటే గుర్తొస్తాయి. ఫస్ట్ నుంచి ఈ మూవీ థియేటర్ కోసం చేసిందే. వంశీ నందిపాటి, బన్నీవాస్ గారు ఎంటర్ అయ్యాక, బిగ్గర్ స్కేల్ రిలీజ్ కు తీసుకెళ్తున్నారు. ఓవర్సీస్ లో కూడా మా మూవీ బాగా రిలీజ్ అవుతోంది.

# మంచు మనోజ్‌ను అభినందించిన సూపర్ స్టార్ రజనీకాంత్

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కీలక పాత్రలో నటించిన సినిమా 'మిరాయ్'. ఈ సినిమా ట్రైలర్ ఇటీవలే రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ ట్రైలర్ ను సూపర్ స్టార్ రజనీకాంత్ చూసి చాలా బాగుందంటూ అప్రిషియేట్ చేశారు. గ్రాండ్ స్కేల్ లో మూవీ మేకింగ్ తో పాటు మనోజ్ క్యారెక్టర్ పవర్ ఫుల్‌గా ఉందంటూ రజనీకాంత్ అభినందించారు. 'మిరాయ్' మూవీతో సూపర్ స్టార్ రజనీకాంత్ బ్లెస్సింగ్స్ తనకు దక్కడం పట్ల రాకింగ్ స్టార్ మంచు మనోజ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 'మిరాయ్' సినిమాతో మనోజ్ తన కెరీర్ లో మరో కొత్త ప్రయత్నం చేస్తున్నారు. తేజ సజ్జా హీరోగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చి ( త ా ని ౖ రూపొందిస్తున్నారు. రితికా నాయక్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. భారీ పాన్ ఇండియా చిత్రంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన మిరాయ్ మూవీ ఈ నెల 12న గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044